


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 227 • పేజీలు : 12 • శుక్రవారం 10 మే 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## పవన్ కళ్యాణ్ రోడ్ షో కు పోటెత్తిన

# ప్రభం'జనం'





- రానున్నది ఎన్డీఏ ప్రభుత్వమే
- ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటాం
- యువత కేరింతల మధ్య బైక్ ర్యాలీ
- విజయవాడ పంజా సెంటర్ సభలో జనసేనాని పవన్ కళ్యాణ్

**విజయవాడ పశ్చిమ, మే 9, (ఆంధ్రపత్రిక):** ఐదు కోట్ల మంది ప్రజల సంక్షేమం కోసమే తాము సీట్లను తగ్గించుకున్నామని, రానున్నది ఎన్డీఏ ప్రభుత్వమేనని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం సాయంత్రం పంజా సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. విజయవాడ ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని చిన్ని, మిగతా 7లో





## గెలిపించండి

# తోడుగా ఉంటా..

- చంద్రబాబు బాగా ముదిరిపోయిన తొండ
- ఓట్ల కోసం బాబు దొంగ ప్రేమ కురిపిస్తున్నాడు
- గతంలో ఒక్క మంచి పనిచేయని బాబును నమ్మొద్దు
- ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేస్తామన్న బిజెపితో కుమ్మక్కు
- రూ.14,165 కోట్ల చెల్లింపులకు ఈసీ బ్రేక్ వేయించేలా చేశారు
- జగన్ వస్తేనే మళ్లీ సంక్షేమం కొనసాగుతుంది
- రాయలసీమ జిల్లాల్లో సీఎం జగన్ సుడిగాలి ప్రచారం

**అనంతపురం, మే 9 (ఆంధ్రపత్రిక):** చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు బాగా ముదిరిపోయిన తొండ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీతో ఎలా జతకడతారని ప్రశ్నించారు. మరోవైపు మైనార్టీల ఓట్ల కోసం బాబు దొంగ ప్రేమ కురిపిస్తున్నాడని మండిపడ్డా రు. ఆరునూరైనా ముస్లింలకు 4శాతం రిజర్వేష న్లు కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు. సిఎం జగన్ గురువారం రాయలసీమ జిల్లాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. కర్నూలు, కళ్యాణదుర్గం, రాజంపేటల్లో ప్రచారంలో టిడిపి, కూటమిలపై విరుచుకుపడ్డారు. జగన్ మిగతా 7లో

## జీవితాలు మార్చేందుకే

# సూపర్ సిక్స్



- ఉత్తరాంధ్ర ఆత్మగౌరవం తాకట్టు పెట్టిన బొత్స
- కరెంటు ఛార్జీలు, మద్య నిషేధంపై జగన్ జవాబు చెప్పాలి
- రేపటి కురుక్షేత్ర యుద్ధంలో ధర్మం గెలవాలి
- సంపద సృష్టించి పేదలకు పంచడం నా పని
- పరిశ్రమలు ఏర్పాటు చేసే బాధ్యత నాది.
- చీపురుపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు

**చీపురుపల్లి, మే 9 (ఆంధ్రపత్రిక):** కరెంటు ఛార్జీలు, మద్య నిషేధంపై జవాబు చెప్పిన తర్వాతే జగన్ ఓట్లు అడగాలని తెదేపా అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స సత్యనారాయణ తాకట్టు పెట్టారని, పదవులన్నీ ఆయన కుటుంబానికేనని విమర్శించారు. మోదీ గురించి బొత్స కాదు.. దమ్ముంటే జగన్ మాట్లాడాలన్నారు. ప్రజల జీవితాలు మార్చేందుకే మిగతా 7లో



### బీజేపీతోనే అభివృద్ధి

- కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది
- రాహుల్ పిల్ల చేష్టలు.. మోదీ గ్యారెంటీల మధ్య పోటీ
- భువనగిరి సభలో అమిత్ షా..

7లో



### భాజపా అసత్య ప్రచారాలు చేస్తోంది

- గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసింది శూన్యం
- కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంకా గాంధీ

7లో



### చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం

- రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం
- అట్టహాసంగా పద్మ పురస్కారాలు
- చిరుకు పలువురు ప్రశంసలు

7లో



### కూటమి చేప్పేది దుష్ప్రచారం

- అభివృద్ధిపై విపక్షాలకు అవగాహన లేదు
- మీడియా సమావేశంలో సజ్జల

7లో



## సీఎం జగన్ విదేశీ పర్యటన

# వాయిదా?

- సీఎం జగన్ విదేశీ పర్యటనపై విచారణ
- జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ అభ్యంతరం
- అనుమతి ఇవ్వొద్దని కోర్టును కోరిన సీబీఐ
- తీర్పును ఈ నెల 14కు వాయిదా వేసిన కోర్టు

**హైదరాబాద్, మే 9 (ఆంధ్రపత్రిక):** ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనపై మిగతా 7లో

## రాజ్యాంగం రద్దుకు

# బీజేపీ కుట్ర



- రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రంగం సిద్ధం
- అందుకే ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు
- భాజపా కుట్రలపై ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోంది
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు.
- నర్సాపూర్ సభలో రాహుల్ గాంధీ

**మెదక్, మే 9 (ఆంధ్రపత్రిక):** ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. దాంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు మిగతా 7లో

## పథకాలకు

# బ్రేక్

- ఎన్నికలు ముగిసాకే నగదు విడుదల చేయాలన్న ఈసీ
- ఈసీ నిర్ణయంపై హైకోర్టులో పిటిషన్
- పోలింగ్‌కు 2 రోజుల ముందు నగదు జమ చేస్తే అది ఎన్నికల కోడ్ ఉల్లంఘనే..
- 10 లోపు వివరణ నమోదు చేయాలని కోరిన ఈసీ

7లో





## అడ్మిషన్లు ప్రారంభం - 2024

### ఆఫరు చేయబడుతున్న ప్రోగ్రాంలు

**బి.టెక్ ప్రోగ్రాంలు – మేజర్స్**

- కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (CSE)
- CSE (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్)
- CSE (బ్లాక్‌చైన్)
- CSE (సైబర్ సెక్యూరిటీ)
- CSE (డాటా అనలిటిక్స్)
- CSE (సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్)
- CSE అండ్ బిజినెస్ సిస్టమ్స్ (TCS సహకారంతో)
- ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ECE)
- ECE (ఎంబెడెడ్ సిస్టమ్స్)
- ECE (వియల్ఎస్ఐ)
- మెకానికల్ ఇంజనీరింగ్
- మెకానికల్ ఇంజనీరింగ్ (ఆటోమోటివ్ డిజైన్)
- మెకానికల్ ఇంజనీరింగ్ (రొబోటిక్స్)

**బి.టెక్ మైనర్స్ /స్పెషలైజేషన్స్ / డబుల్ మేజర్ 4 సంవత్సరాలలో**

**అర్హతా ప్రమాణం:** VITEEE ర్యాంక్ ఆధారంగా ప్రవేశం ఉంటుంది. అర్హతా పరీక్షలో (+2/ ఇంటర్మీడియెట్) ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు మ్యాథమాటిక్స్‌లో కనీస మొత్తంగా 60% పొంది ఉండాలి.

**5–సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాంలు**

- M.Tech.సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్
- M.Tech. CSE (VIRTUSA సహకారంతో)

**అర్హతా ప్రమాణం:** ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు మ్యాథమాటిక్స్ (PCM) లో హైయర్ సెకండరీ పరీక్ష లేదా 65% మొత్తంతో తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత.

**VITEEE ఆన్‌లైన్ కౌన్సిలింగ్ తేదీలు**

ఫేజ్–1: 07.05.2024 నుండి 08.05.2024 (ర్యాంక్: 1–20000)
ఫేజ్–2: 18.05.2024 నుండి 19.05.2024 (ర్యాంక్: 20001–45000)
ఫేజ్–3: 29.05.2024 నుండి 30.05.2024 (ర్యాంక్: 45001–70000)
ఫేజ్–4: 09.06.2024 నుండి 10.06.2024 (ర్యాంక్: 70001–100000)
ఫేజ్–5: 20.06.2024 నుండి 21.06.2024 (ర్యాంక్: 1 లక్షకు పైగా)

**హైలైట్స్**

14000 పైగా విద్యార్థులు 27 రాష్ట్రాలు, 5Ut's 10 దేశాల నుండి
2+2 3+1 విదేశీ విశ్వవిద్యాలయాలలో స్టడీ ఆప్షన్
406 సూపర్ డ్రీమ్ * & డ్రీమ్ ** ఆఫర్లు గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ 2024 డాటా
* CTC 10 లక్షలు పైన ** CTC 8 లక్షలు పైన
500 లకు పైగా పేటెంట్లు ప్రచురించబడినవి
100 పైగా పారిశ్రామిక భాగస్వాములతో MoU's

**నాన్ ఇంజనీరింగ్ ప్రోగ్రాంలు**

- B.B.A
- B.Com (ఫైనాన్స్)
- B.B.A., LL.B (Hons.)
- B.A., LL.B (Hons.)
- B.Sc.- M.Sc. డాటా సైన్స్
- B.A. - M.A పబ్లిక్ సర్వీసెస్

**నాన్ ఇంజనీరింగ్ ప్రోగ్రాంలకు అర్హతా ప్రమాణం:** పర్సనల్ ఇంటర్వ్యూ మరియు +2/ ఇంటర్మీడియేట్‌లో 55% ఆధారంగా ప్రవేశం ఉంటుంది.

**లా ప్రోగ్రామ్ కొరకు:** పర్సనల్ ఇంటర్వ్యూ మరియు +2/ ఇంటర్మీడియేట్‌లో 45% ఆధారంగా ప్రవేశం ఉంటుంది.

నాన్ ఇంజనీరింగ్ ప్రోగ్రాంల గురించి మరిన్ని వివరాలకు దర్శించండి:
htpps://vitap.ac.in/ug-pg-admissions-2024/
పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నవి.

నాన్ ఇంజనీరింగ్ ప్రోగ్రాంల ఇన్ఫో కొరకు స్కాన్ చేయండి

నాన్ ఇంజనీరింగ్ ప్రోగ్రాంలలో ప్రవేశాలకు పొడిగించబడిన తేది 31 మే 2024

**పిజి ప్రోగ్రాంలు**

- M.Tech. వియల్ఎస్ఐ డిజైన్
- M.Sc డాటా సైన్స్
- M.Sc కెమిస్ట్రీ
- M.Sc ఫిజిక్స్

**అర్హతా ప్రమాణం:** VITMEE ర్యాంక్ ఆధారంగా ప్రవేశం ఉంటుంది మరియు అండర్ గ్రాడ్యుయేట్స్ పిజి ప్రోగాంకు దరఖాస్తుచేయుటకు కనీస మొత్తంగా 60% పొంది ఉండాలి.

**Ph.D ప్రోగ్రాంలు**

ఇంజనీరింగ్ / సైన్సెస్ / మేనేజ్‌మెంట్ కామర్స్ / లా / హ్యూమనిటీస్ / లాంగ్వేజెస్

VIT-AP University, Beside AP Secretariat, Near Vijayawada, Andhra Pradesh-522241
admission@vitap.ac.in 08632370444 7901091283 / 7901311658
Scan for more info
www.vitap.ac.in vitap.university vitap.university vit-ap VITAPuniversity VITAP


## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు

# సీఈసీ ఏర్పాట్లు

- నాలుగో విడత ఎన్నికలకు సమీపిస్తున్న గడువు
- 13న దేశవ్యాప్తంగా నాలుగో విడత ఎన్నికలు
- 11న సాయంత్రం ముగియనున్న ప్రచారం
- ఏపీలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు
- హింసకు తావు లేకుండా భద్రతలు
- ఏపీలో సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక ఫోకస్
- కేంద్ర ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ, మే 9:** దేశవ్యాప్తంగా నాలుగో దశ సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడింది. మే13న నాలుగో విడత ఎన్నికలు జరుగగనున్నాయి. ఇందులో ఉబయ తెలుగు రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఎపిలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇందుకోసం పార్టీలు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. శనివారం మిగతా 7లో



## న్యాయం కోసమే

# నిలబడ్డా..

- స్టీల్ ప్లాంట్ కోసం అవినాష్ పోరాడారా?
- హత్యల కోసమే అధికారం వాడుకున్నారు
- సీబీఐ ఆరోపణల ప్రకారమే మాట్లాడుతున్నాం
- కడప ప్రజలు న్యాయాన్ని గెలిపించాలి
- పులివెందుల ప్రచారంలో వైఎస్ షర్మిల
- నా తండ్రిని దారుణంగా హతమార్చారు : వివేకా కుమార్తె సునీత

**పులివెందుల, మే 9 (ఆంధ్రపత్రిక):** ఎంపీగా అవినాష్‌రెడ్డి కడప స్టీల్ ప్లాంట్ కోసం ఒక్క ఉద్యమం కూడా చేయలేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలఅన్నారు. పులివెందులలో మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ఓటుకు నోటు?

ఎన్నికలు మొదలయ్యాయి. ఎప్పటి వలె ఈసారి కూడా పోరు హోరాహోరీగానే వుంది ఎన్డీఏ-ఇండియా కూటమి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో కోట్లాది రూపాయల డబ్బు ఖర్చు దాగి వుందన్నది దాచలేని సత్యం. అంగబలంతో పాటు అర్థబలం కీలకమన్నది ప్రతి ఎన్నికలు చెప్పే పాఠం.డబ్బులున్న వాళ్ళు తప్ప, సామాన్యులు రాజకీయాలకు పనికిరారనే మాట స్థిరపడిపోయిన సమాజంలోనే మనం వున్నాం. కేవలం కొన్ని పార్టీలు,కొందరు వ్యక్తులు మాత్రమే డబ్బుకు చోటులేని రాజకీయాలు చేస్తామంటున్నారు. వారిలో గెలిచినవారు అతి తక్కువమంది మాత్రమే.ఐనప్పటికీ, కొందరు ఆశాభావంతోనే ముందుకు సాగుతున్నారు. ఇది స్వాగతించాల్సిన పరిణామం. ఈ ఎన్నికల వేళలో, ఎన్నికల ఖర్చు అంశంపై మాట్లాడుకుందాం. న్యాయంగా (అధికారికంగా) ఖర్చులు ఎలా ఉండాలో చూద్దాం. లోక్ సభ,శాసనసభల ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థుల ఖర్చు ఏ మేరకు ఉండాలి,పరిమితిని ఎలా విధించాలి,అనే అంశంపై ఎన్నో ఏళ్ళుగా చర్చ నడుస్తోంది. ఈ దిశగా అభిప్రాయాలు చెప్పండంటూ,కేంద్ర ఎన్నికల కమీషన్ గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలకు గతంలో లేఖ కూడా రాసింది.ఇది ఎప్పుడూ జరిగే ప్రక్రియ.ఎన్నికల కమీషన్ నిబంధనలు,నియమావళి మేరకు అభ్యర్థులు పెట్టే ఖర్చుపై పరిమితి ఉంటుంది.దీనిని పునఃపరిశీలించే విధంగా సుమారు మూడేళ్ల క్రితం ఇద్దరు సభ్యులతో కేంద్ర ఎన్నికల కమీషన్ ఒక కమిటీని ఏర్పాటు చేసింది.ఓటర్ల సంఖ్య పెరుగుదల, వ్యయ ద్రవ్యోల్బణ సూచిలో అభివృద్ధి మొదలైన అంశాలను దృష్టిలో పెట్టుకొని పరిమితిని సవరిస్తారు.గతంలో 2014లో ఒకసారి సవరించారు. మళ్ళీ సవరించాల్సి వుంది. లోక్ సభ సభ్యుల ఖర్చు-70లక్షలు,శాసనసభ సభ్యుల ఖర్చు 28లక్షలు గరిష్ఠ పరిమితిగా మొన్నటి దాకా ఉంది. ఆ మధ్య బీహార్ లో ఎన్నికలు జరిగిన సందర్భంలో వ్యయ పరిమితిని 10శాతం పెంచారు. ఈ లెక్క ప్రకారం లోక్ సభ అభ్యర్థి ఖర్చు పరిమితి-77లక్షలు, శాసనసభ అభ్యర్థి ఖర్చు-30.8లక్షలు అయ్యింది. అయితే భవిష్యత్తులోనూ ఇదే విధానం సర్వత్రా ఉండే అవకాశాలు లేవు.రాష్ట్రాలను బట్టి కూడా పరిమితిని సవరించే విధానం వుంది.పెరుగుతున్న ఓటర్ల సంఖ్యను కూడా పరిగణలోకి తీసుకుంటారు.2019నాటికి దేశ వ్యాప్తంగా ఓటర్ల సంఖ్య 83.4కోట్ల నుండి 91కోట్లకు పెరిగింది.ప్రస్తుతం 92.1కోట్లు ఉంది.వ్యయ ద్రవ్యోల్బణ సూచి 2019 నుంచి 280కు, ప్రస్తుతం 301కి పెరిగింది. ఎన్నికల ఖర్చు అనే అంశం చాలా చర్చనీయాంశమైంది.ఎన్నికల ఖర్చు ఆకాశాన్ని అంటుతోందన్నది బహిరంగ రహస్యం. బాగా డబ్బున్నవాడు తప్ప సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితులు లేనేలేవు. కేంద్ర ఎన్నికల సంఘం చెబుతున్న పై ఖర్చు అధికారికమైన లెక్క మాత్రమే అసలు,నిజంగా అయ్యే ఖర్చు దీనికి ఎన్నో రెట్లు ఉంటుంది. ఒకప్పుడు సామాజిక సేవ,దేశభక్తి ఆశయలుగా,సత్ సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చేవారు. వారంతా ఉత్తమ సంస్కారం ఉండి, విలువలు కలిగిన వ్యక్తులు. ఓటర్లు కూడా కేవలం పార్టీయే కాకుండా,ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థిని బట్టి ఓట్లు వేసే సంస్కృతి ఉండేది.అప్పటి ఎన్నికల ఖర్చు నామమాత్రమే.ఇంత మీడియా లేదు.ఇన్ని సర్వే సంస్థలు లేవు. ఇంతమంది పవర్ బ్రోకర్లు లేరు."ఓటుకు నోటు" అనే మాటే లేదు.ఓట్లకు అమ్ముడుబోయే నీచ సంస్కృతి ఓటర్లలో లేనే లేదు. పార్టీలు,సిద్ధాంతాలు ఏవైనప్పటికీ, చాలామంది నాయకులు విలువల పునాదులపైనే నడిచేవారే ఎక్కువశాతం ఉండేవారు. క్రమంగా,ప్రతి వ్యవస్థలో కాలుష్యం పెరిగిపోయింది.విలువల స్థానంలో 'వెల' వచ్చి చేరింది.పవర్ సెంటర్లు పెరుగుతూ వచ్చాయి. బడా కంపెనీల పెట్టుబడులు ప్రవేశించాయి.పార్టీ ఫండ్ రూపంలోనూ,అభ్యర్థి వ్యక్తిగత స్థాయి రూపంలోనూ ఫండింగ్ సంస్కృతి వచ్చి చేరింది. ఎలక్టోరల్ బాండ్స్ అంశం ఒక పక్క రగులుతోనే వుంది.ఎన్నికల ఖర్చు గత 40ఏళ్ళల్లో గణనీయంగా పెరిగింది.ముఖ్యంగా రెండు దశాబ్దాల నుంచి అది ఇబ్బడిముబ్బడిగా పెరిగి, ఊహాతీతమైన రూపు దాల్చుకుంది. కార్పొరేట్ రంగాలు,వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి రావడం మొదలైంది. లేదా తమ మనుషులను ఎన్నికల్లో నిలబెట్టడం జరుగుతోంది. రాజ్యసభ ఎంపిక విధానం మరో రూపం దాల్చింది.ఏది ఏమైనా, డబ్బే రాజ్యమేలుతోంది. **ఒకటి :** తమల్ని తాము రక్షించుకోవడం, **రెండు:** తమ వ్యాపార పరిధులను పెంచుకోవడం, **మూడు:** ప్రత్యర్థులను దెబ్బతీయడం లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చి చేరే వారి సంఖ్య పెరుగుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు, పెద్దలు ఆవేదన చెందుతున్నారు.మీడియా రూపం కూడా మారుతూ వస్తోంది. రాజకీయం కూడా వ్యాపార -అధికార సంగమంగా మారిపోయింది.పెట్టుబడుల కేంద్రంగా రూపాన్ని మార్చుకుంది. ఈ నేపథ్యంలో, పోటాపోటీగా ఎన్నికల ఖర్చు పెరిగింది. ప్రతి వ్యవస్థను కొనడం -అమ్మడం, అమ్ముడుపోవడం మూల సూత్రాలుగా రూపురేఖలు మారిపోయాయనే విమర్శలు పెద్దఎత్తున వస్తునే వున్నాయి. ప్రతిరంగం డబ్బుమయమై పోయిందనే ఆవేదన చెందేవారు పెరిగిపోతున్నారు. వీటన్నిటి పర్యవసానమే నేడు దేశం ఎదుర్కొంటున్న వివిధ సంక్షోభాలు,కుంభకోణాలు. ఎన్నికల్లో సంస్కరణలు రావాలని మేధావులు మొత్తుకోవడం తప్ప, ఎటువంటి చలనం లేదు. ఇంత ఘోరమైన క్రీడ సాగుతూ వుంటే,అధికారికంగా పైకి కనిపిస్తున్న వ్యయ పరిమితుల వివరాలు వాస్తవాలకు సుదూరాలు. నిజం చెప్పాలంటే, పద్ధతిగా, న్యాయబద్ధంగా నిజాయితీగా, ఒకప్పటిలాగా ఎన్నికలు జరిగితే ఖర్చు లక్షల్లోనే ఉంటుంది. కేంద్ర ఎన్నికల కమీషన్ రూపొందించిన వ్యయ విధానం శాస్త్రీయమైనదే. ప్రస్తుతం విధించిన పరిమితికి అదనంగా 20%-30% పెంచితే సరిపోతుందని నిపుణుల అభిప్రాయం. కాకపోతే, ప్రస్తుత రాజకీయ,సామాజిక సంస్కృతిలో ఇది ఏ మాత్రం ఆచరణీయం కాదు. అసెంబ్లీ అభ్యర్థికి కనీసం 5 నుంచి 10కోట్లు,లోక్ సభ అభ్యర్థికి 25కోట్ల నుండి 100కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా ఖర్చు పెట్టాల్సిన పరిస్థితిలోనే నేటి ఎన్నికల వ్యవస్థ ఉంది. అధికారిక పరిమితి, లెక్కలకు-అనధికారికంగా పెట్టే ఖర్చుకు ఏ మాత్రం పొంతన ఉండదు. ఆ విషయం అందరికీ తెలిసిందే. రాజకీయాల్లో అవినీతిపరులు, అక్రమార్కులు ఉన్నంతకాలం ఎన్నికల ఖర్చు పెరగడం తప్ప, తగ్గడం అసాధ్యమనే చెప్పాలి. మొత్తంగా వ్యవస్థల్లోనే పెనుమార్పులు, సంస్కరణలు రానంతకాలం ఎన్నికల ఖర్చు అదుపులో ఉండే అవకాశమే లేదు. కాకపోతే, కేంద్ర ఎన్నికల సంఘాలకు ఒక నియమావళి ఉంటుంది కాబట్టి, ఈ విషయాలు మాట్లాడుకోవడమే. నిజంగా, ఎన్నికల్లో ఖర్చు తగ్గిన రోజు నుంచే విలువల ప్రస్థానం ప్రారంభమైనట్లు చెప్పాలి. మార్పు రావాలని బలంగా అభిలషించడం తప్ప,మనం చేయగలిగింది ఏమీ లేదు.

# వేల ప్రదర్శనలిచ్చి ప్రేక్షకుల్ని పరవశుల్ని చేసిన "పృథ్వీ"

**జననం: 1928 మే 10**
**మరణం: 2008 మార్చి 22**



రంగస్థలంపై ఒక పాత్రను ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించాలంటే కొన్ని నెలలు శిక్షణ అవసరం. తోటి నటులతో కలిసి నెలల తరబడి రిహార్సులు నిర్వహించాలి. పౌరాణిక పాత్రలైతే మరింత శ్రమించాలి. అప్పటి ప్రధాన వాయిద్యం హార్మోనీతో పాటు వీణ, తబలా వాయిద్యకారుల సూచనల మేరకు పాటలు, పద్యాలు ఆలపించాలి. వాటిని తు.ఛ. తప్పకుండా ఆచరిస్తూ భావయుక్తంగా ఆలపించాలి. అలాంటి నటునిపై ప్రశంసల వర్షం కురుస్తుంటుంది. "వన్స్ మోర్"లు మోగుతుంటాయి. ఒక పాత్రలో రాణించటానికే నటుడు ఇంత శ్రమ పడాలి. ఒకే రాత్రి వేరువేరు వేదికలపై, వేరువేరు పాత్రలు ధరించి ప్రేక్షకులను మెప్పించాలంటే ఆ నటుడు ఎంత శ్రమించి ఉండాలి? ఒకే రాత్రి నటించే పాత్రలు వేరువేరు మనస్త్వాతాలు కలిగినవై ఉంటే ఆ నటుడు ఎంత శ్రమించి ఉండాలి? వేషధారణ మార్పుకు ఎంత సమయం కేటాయించి ఉండాలి? అలాంటివన్నీ అవలీలగా ఆచరించి ప్రదర్శనా ప్రాంతాన్ని ప్రేక్షకుల కరతాళధ్వనులతో మార్మోగించిన నట శేఖరుడు పృథ్వీ వెంకటేశ్వరరావు. వెంకటేశ్వరరావు 1928 మే 10వ తేదీన జన్మించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా చీరాలకు సమీపంలో ఉన్న దేవాంగపురి వీరి జన్మస్థలం. తల్లి రత్తమ్మ, తండ్రి కోటి నాగేశ్వరారావు. వీరిది సంప్రదాయ సంగీత కుటుంబం. తాతగారైన బండ్ల సుబ్బా నాగేశ్వరారావు బుర్రకథలు చెప్పటం, నాటకాలకు హార్మోనియం వాయించటం వృత్తిగా కొనసాగిస్తూండేవారు. వెంకటేశ్వరరావు ఊహ తెలిసినప్పటి నుంచి తాతగారి వెంట తిరిగుతూ పాటలు, పద్యాలు పాడటం నేర్చుకున్నారు. పాడటం, నటించటంపై ఉన్న మక్కువతో పాఠశాలకు వెళ్ళటం అశ్రద్ధ చేశారు. నాలగవ తరగతిలోనే చదువు ఆగిపోయింది. బడిలో చెప్పిన పాఠాలు కూడా పాటలుగా మార్చి పాడటం అలవాటవటంతో ఎనిమిదేళ్ళ వయసు నాటికి రాగ, భావయుక్తంగా పాడటం అలవాటు చేసుకున్నాడు. జామచెట్టు ఎక్కి కాయలు కోస్తూ పాట పాడటం కళ్యాణం రఘురామయ్య చూడటం జరిగింది. రఘురామయ్య అప్పటికే గుర్తింపు పొందిన నటుడు. పైగా 'ఈల పాట' రఘురామయ్యగా చరిత్ర సృష్టించారు. తాను నటించి, ప్రజలను మెప్పించటంతో సరిపెట్టికోని రఘురామయ్య, జామచెట్టుపై ఉండి పాటలు పాడుతున్న వెంకటేశ్వరరావును చూసి, అతని గురించి ఆరా తీసి పెద్దలను ఒప్పించి తన వెంట తీసుకు వెళ్ళారు. అక్కడితో వెంకటేశ్వరరావు చదువుకు ఫుల్ స్టాప్ పడింది. రఘురామయ్య ముద్దుగా "వెంకటేశ్వర్లూ" అని పిలవటంతో అదే అతని పేరుగా నిలిచిపోయింది.వెంకటేశ్వర్లు చేత నిత్యం పది గంటలకు తగ్గకుండా సంగీత సాధన చేయించేవారు రఘురామయ్య. రాగాలాపనలో శిష్యుని పట్టు గట్టిదని, గళం బలమైనదని గ్రహించారు. పద్యాలు పాడటంలో పట్టు, పద విభజనలో మెట్లు, విషయ విశదీకరణ లాంటి వాటిలో వెంకటేశ్వర్లు దిట్టగా గుర్తింపు పొందారు. పద్యాలను ఆరున్నర శ్రుతితో ఆలపించి, ప్రేక్షకులకు గిలిగింతలు కలిగేలా రాగాలాపన చేయటంలో వెంకటేశ్వర్లు సిద్ధహస్తులని ప్రముఖుల చేత ప్రశంసలందుకున్నారు. హిందుస్థానీ, మరాఠీ బాణీలలో కూడా పాడటం అలవాటు చేసుకున్నారు. భావ ప్రేరణ, వేషధారణల వ్యత్యాసం లేకుండా ఎవరు ఏ పాత్ర ధరించమన్నా శిరసావహించి ఆ పాత్ర ధరించి అవధుల మేరకు నటించి ప్రేక్షకులను మెప్పించటం పృథ్వీకి కరతలామలకమై పోయింది. వారికి గుర్తింపు తెచ్చిన నాటాకాలు పౌరాణికాలు. పౌరాణిక నాటకాలు ఎందరు రచించారో, ఎన్ని వెలుగులు చూశాయో చెప్పటం కష్టమే! పృథ్వీ నటించిన పౌరాణిక పాత్రలు 44. ఇవి వైవిధ్యభరితమైనవే కాదు, ప్రత్యర్థులు దూషించుకునేవి కూడా. పాత్ర స్వభావానికి అనుగుణంగా నటించటం పృథ్వీ చాకచక్యం. పౌరాణిక నాటకాలకు అది సువర్ణ కాలం. చిన్న గ్రామంలో కూడా వారం పది రోజులకు ఒక నాటక ప్రదర్శన జరిగి తీరాల్సిందే! ఒకే గ్రామంలో ఒకే రోజున రెండు మూడు నాటకాలు ప్రదర్శించబడిన సంగతి కూడా చరిత్రలో ఉంది. పృథ్వీ నటుడిగా గుర్తింపు పొందాక క్షణం తీరిక లేకుండా ఉండేవారు. నెలకు 25కి తగ్గకుండా ప్రదర్శనలిచ్చేవారట. వీరి ప్రదర్శనలు ఒక ప్రాంతానికి, ఒక రాష్ట్రానికి పరిమితం కాకపోవటం వల్ల దూర ప్రాంతాలకు ప్రయాణించవలసిన అవసరం వల్ల కాలయాపన జరిగి కొన్ని రోజుల్లో ప్రదర్శనలు ఉండేవి కావు. ఇతర రాష్ట్రాల్లోనే కాదు, ఇతర దేశాల్లో కూడా వారి వేష, భాషలకు తగినట్లు నటించటంతో పాటు, చిన్న రాగాలతో గంటల తరబడి పాడుతూ ప్రేక్షకులను మెప్పించేవారు. వీరి నటనా చాతుర్యం గురించి గౌరవంగా, ఘనంగా చెప్పుకొనే విషయం ఒకటుంది. శ్రీకృష్ణుని పాత్రను ఆరువేలసార్లు ప్రదర్శించారు. శ్రీరాముని పాత్రను అయిదువేలసార్లు ప్రదర్శించారు. ఈ రెండు పాత్రల స్వరూప, స్వభావాలు వేరువేరు గా ఉంటాయన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఒకే రోజున, ఒకే ఊరిలో ఒకచోట ఏర్పాటు చేసిన ప్రదర్శనలో శ్రీరామచంద్రునిగా నటించి, అదే గ్రామంలో మరో చోట ఏర్పాటు చేసిన ప్రదర్శనలో శ్రీకృష్ణునిగా నటించిన నటనా ధురీణుడు వెంకటేశ్వర్లు. ఒక నాటకంలో ఒక పాత్రకే పరిమితం కాకుండా విభిన్న మనస్తత్వాలు కలిగిన రెండు పాత్రలను పోషించటం కూడా పృథ్వీకి కరతలామలకమే! వీరిని నటనాగ్రేసరుడిగా నిలబెట్టిన నాటకాలలో కొన్ని: 'గయోపాఖ్యానం', 'శ్రీకృష్ణ తులాభారం', 'శ్రీకృష్ణ రాయబారం', 'శ్రీరామాంజనేయ యుద్ధం', 'పాదుకా పట్టాభిషేకం', 'శ్రీవెంకటేశ్వర మహాత్మ్యం', 'సతీ సక్కుబాయి', 'చింతామణి', 'తారా శశాంకం'. ప్రముఖ నాటకాలన్నింటిలోని పాత్రలన్నీ పృథ్వీకి కరతలామలకమే! వీరు ఆలపించని రాగామంటూ లేదని ప్రచారం. భీంపలాస్, మాల్కోస్, కల్యాణి, భేగడ, రామ పహాడ్ లాంటి రాగాలాపనలలో వీరు సిద్ధహస్తులు. ఎక్కడ ఏ వేషం ధరించినా 'వన్స్ మోర్' మోగకుండా ప్రదర్శనలు ముగిసేవి కావు. "గుణ సుందరి", "ప్రతిజ్ఞ పాలన" వంటి తెలుగు చిత్రాలలో నటించి, సినిమా నటుడనిపించుకున్నారు కూడా. లెక్కకు మించిన వేషదారణలతో అలరించిన పృథ్వీ అలానే లెక్కకు మించిన సత్కారాలు, సన్మానాలు కూడా అందుకున్నారు. ఒకసారి "ద్విహస్త" కంకణధారణ కూడా జరిగింది. ఇలాంటిది చరిత్రలో బహు అరుదు. 'గాన కిశోరం', 'సంగీత విద్వాన్', 'సుమధుర గాన సుధామ', 'గాన వాద్య నటనాధురీణ', 'పౌరాణిక నాటక బ్రహ్మ', 'పౌరాణిక నాటక సంగీత కళానిధి' లాంటి బిరుదులు అందుకొని, ఈలపాట రఘురామయ్య పురస్కారం, ఉగాది పురస్కారం లాంటివి అందుకున్న పృథ్వీ మహారాష్ట్రలోని షిర్డీ, హరిద్వార్, శాంత్ పుంజ్‌లలో గాయత్రీ, స్తోత్ర కచేరీలు కూడా నిర్వహించిన కళాకోవిదుడు, కోట్లాది మందిని మెప్పించి, వేలాదిమందిని గాన కళాకారులుగా తీర్చిదిద్దిన పృథ్వీ అవసాన దశలో దారిద్ర్యంతో సహజీవనం చేస్తూ 2008 మార్చి 22న మృతి చెందారు.

**- దాసరి ఆళ్వారస్వామి**

# సింహాచలేశుని చందనోత్సవం అప్పన్న అపురూప నిజ దర్శనం



విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై వున్న ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం సింహాచలం.. దీనిని షిమాద్రి ఆలయం అని కూడా పిలుస్తారు. సింహాచలం... సింహం కొండ అని అర్ధం. ఇది పద్దెనిమిది "నరసింహ క్షేత్రాలలో" ఒకటి. చందన రూపుడు, సింహాచలేశుడు దేశం లోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. విశాఖపట్నానికి 11 కిలోమీటర్ల దూరంలో తూర్పు కనుమలలో, సముద్ర మట్టానికి 244 మీటర్ల ఎత్తున వున్న 'సింహగిరి' అనే పర్వతం మీద కొలువై వున్న సింహాచలం తెలుగు రాష్ట్రాల్లోనే సుప్రసిద్ధ నారసింహ క్షేత్రం. ఈ క్షేత్రంలో భక్తులందరూ 'సింహాద్రి అప్పన్న'గా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కొలువై వున్నాడు. సింహాచలం క్షేత్రంలో రెండు విష్ణు అవతారాలు కలసిన మూర్తిని పూజిస్తారు. రెండు అవతారాలు ఒకదానికొకటి సంబంధించి ఉన్నాయిని అర్ధం. ఒకటి భూదేవి భర్తయైన వరహావతారం. రెండవది లక్ష్మీదేవి భర్తయైన నరసింహావతారం. వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన నృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ నృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. హిరణ్య కశిపుని వధానంతరం భక్తశ్రేష్టుడైన ప్రహ్లాదునిచేత ప్రతిష్టితమైనదిగా చెప్పుకుంటారు. చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే యాదవ రాజు గగన యానం చేస్తూ విమానం మీద వెళ్ళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. ఆరాజుకు భూమిలో కప్పబడి ఉన్న నరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగే టట్లు చేయమని ఆకాశవాణి పురూరవుడికి వచించి నట్లు కథనం. మూలవిరాట్టు లింగము ఆకారంలో కనిపిస్తుంది. అసలు విగ్రహానికి మంచి గంధం పూత పూయటం వలన ఆ విధంగా కనిపిస్తుంది. విగ్రహం వేడిగా వుంటుందని, ఆ వేడిని ఉపశమింప జేయడానికి నిరంతరం చందనం లేపనంగా పూస్తూ వుంటారని చెబుతారు. దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారములో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రం ప్రతిష్టితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైనది అని భక్తుల నమ్మకం. సంతానం లేనివారు ఈ కప్ప స్తంభమును కౌగిలించుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం/పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణా అది కప్ప స్తంభం అయింది. సింహాచల క్షేత్రానికి సంబంధించి చందనోత్సవం చాలా ముఖ్యమైన ఆధ్యాత్మిక ఉత్సవం. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ రోజున ఈ గంధం పూతను తొలగించి, స్వామి నిజరూపాన్ని దర్శించే అవకాశం కలిపిస్తారు. కేవలం 12 గంటల సమయం మాత్రమే స్వామివారి నిజస్వరూపాన్ని చూసే అవకాశాన్ని భక్తులకు కలిగిస్తారు. దీనిని చందనోత్సవం లేదా చందనయాత్ర అని పిలుస్తారు. నిజరూపంలో స్వామివారు వరాహ ముఖం, మానవాకారం, సింహపు తోక కలిగి ఉంటారు. మళ్లీ వెంటనే చందనపు పూతవేసి నిజరూపాన్ని మరుగు పరుస్తారు. చందనోత్సవానికి కొద్ది రోజుల ముందే ఈ ఉత్సవాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ దేవాలయంలోని పూజారులు స్వామివారికి కొత్త చందనపు లేపనం కోసం గంధపు చెక్కలను అరగదీయడం ప్రారంభిస్తారు. ఇలాఅరగదీసిన చందనాన్నే 12 గంటల నిజరూప దర్శనం ముగిసిన తర్వాత స్వామివారికి లేపనంగా పూస్తారు. చందనోత్సవం రోజున స్వామివారి నిజరూప దర్శనం చేసేందుకు వేలాదిమంది భక్తులు ఆలయానికి వస్తారు. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసాదంగా భక్తుల కు అందజేస్తారు. ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల**

# ఐశ్వర్య తృతీయ



హిందూ సాంప్రదాయములో సంవత్సరంలోని 12 నెలలోను అమావాస్య నుంచి పౌర్ణమి వరకు గల తిథులు విశిష్ట దినాలుగా సంతరించుకున్నాయి. అమావాస్య దీపావళికి, పాడ్యమి పోలి పాడ్యమిగా, తృతీయ లేక తదియ అక్షయ తదియగా, చవితి గణేశ చవితిగా, పంచమి నాగుల పంచమిగా, షష్టి సుబ్రహ్మణ్య షష్టిగా, సప్తమి రథ సప్తమిగా, అష్టమి శ్రీకృష్టాష్టమిగా, నవమి మహార్నవమిగా, దశమి విజయదశమిగా, ఏకాదశి వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశి క్షీరాబ్ది ద్వాదశిగా, త్రయోదశి శని త్రయోదశిగా, చతుర్దశి నరక చతుర్థశిగా, పౌర్ణమి కార్తీక పౌర్ణమిగా విశేషతను సంతరించుకున్నాయి. ఈ క్రమంలో అక్షయ తదియగా ప్రఖ్యాతి గాంచిన వైశాఖ శుద్ధ తదియను గూర్చి తెలుసుకుందాము.అన్ని జన్మలలోకి ఉత్తమమైనది మానవ జన్మ. దీనిని సద్వినియోగం చేసుకుని అనంతమైన పుణ్యఫలాలు అందుకోవాలని అందరూ ఆకాంక్షిస్తారు. అక్షయ అంటే తరగిపోనటువంటిది. నేడు చేసే పుణ్యకార్యాల ఫలం అక్షయం చేస్తూ తరగిపోకుండా చేయమని చేసే వ్రతమే అక్షయ తృతీయ వ్రతము. ఈ రోజు చేసే దేవతా ప్రీతి కర్మలు, జపదాన, హొమాలు క్షయం కానంత మంచి ఫలితాన్నిస్తాయి. ఈ రోజు చేసే దానాలు అనుష్టానపరులకు, యోగ్యులకు చేసినట్లయితే శ్రీ మహావిష్ణువు సంతృప్తి చెంది అనుగ్రహిస్తాడని శాస్త్ర వచనం. మనలో జీవుడు మరొక శరీరంలో ప్రవేశించిన తరువాత కూడా అన్న వస్త్రాలకు లోటు లేకుండా అక్షంమై సంపదలు కలుగు చేసేదే ఈ పండుగ. సంకల్ప సహిత సముద్రస్నానం విశేష ఫలితాన్నిస్తుంది. నక్త వ్రతం, ఏక భుక్తం విశేషము. ఈ రోజు పరశురామ జయంతిగా కూడా కొలుస్తారు. క్లిష్ట సమస్యలకు పరిష్కారం కావానుకునేవారు "పరశురామ స్తుతి" ఈ రోజునుంచి మండల కాలం పారాయణ చేసినట్లయితే అద్భుత ఫలితాలు కలుగుతాయి. రోజంతో ఉపవసించి రాత్రి సమయంలో స్త్రీలులక్ష్మీదేవిని పూజించి కనకధారా స్తోత్రం, శ్రీ సూక్తం, అష్టలక్ష్మి స్తోత్రం మొదల్కెనవి పారాయణ చేసినట్లయితే సౌభాగ్యవంతుల్కె, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతాయి.ఈ రోజున చల్లని పానీయాల్కెన నారికేళం, తేనె, చెరకు రసం, గోక్షీరం మొదల్కెన వాటితో అభిషేకం చేసి, వాటిని గృహమంతా చిలకరించినట్లయితే క్షేమ సౌభాగ్యాలతో, శాంతి ప్రదముగా జీవించగుగుతారు. జాతక చక్రములో పితృదోషం ఉంటే, దాని నివారణకు పరమ పవిత్రమైన పుణ్యదినం అక్షయ తృతీయ. మన కంటికి కనిపించే గ్రహాలు సూర్యుడు మరియు చంద్రుడు. సకల పితృదేవతలను మనము సూర్యభగవానునిలో దర్శించవచ్చును. అక్షయ తృతీయ శుభకాలములో పితృదేవతలను తలచుకుంటూ అన్నం, నెయ్యి, పప్పు కలపిన చిన్న ముద్దలను ఎండు కొబ్బరిలో నిక్షిప్తం చేసి ఆహుతి చేసినట్లయితే వంశపారంపర్యంగా శుభఫలితాలు పొందవచ్చునని జ్యోతిష పండితులు చెబుతారు. అక్షయ తృతీయ నాడు శ్రీ మహావిష్ణువుకి చందనం సమర్పిస్తే విశ్వమంతా చల్లగా సుభిక్షంగా వుంటుంది. దేవాలయాలలో ధవళ వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. ధవళ పీత వస్త్రాలతో విగ్రహాలంకారాలు చేస్తారు. ఈ రోజు చేసే ఏ దానానికైనా అక్షయ ఫలితం ఉంటుంది. మనం చేసే దాన ఫలితం మన తరువాత తరాలు కూడా అనుభవించ వచ్చును అనే నమ్మకం. కొన్ని ముఖ్యమైన దానాలు తెలుసుకుందాము. 1.స్వయం పాకము బియ్యం, కందిపప్పు, రెండు కూరలు, చింతపండు, మిరపకాయలు, పెరుగు, నెయ్యి, తాంబూలంతో సహా దానమిస్తే అన్నానికి లోటు ఉండదు అని భావిస్తారు. 2. వస్త్రదానం ఎర్రని అంచు కలిగిన పంచెల చాపు, కండువా తాంబూలంతో బ్రాహ్మణునికి దానమిస్తే వస్త్రాలకు లోటుండదు. 3. ఉదక దానం కుండ నిండుగా మంచి నీటిని నింపి దానం చేస్తే ఉత్తర కర్మ ద్వారా పరలోక యాత్రకు సహకరించే చక్కని సంతానం కలుగుతుంది. ఉత్తమ గతులు సంప్రాప్తించటానికి ఇది ఎంతో సహకరిస్తుంది. ఈ రోజు సింహాచల నరసింహుని చందనోత్సవం జరుగుతుంది. సంవత్సర కాలమంతా చందనం పూతలో సేదదీరే స్వామి తన నిజ స్వరూపాన్ని భక్తులకు చూపి కనువిందు చేస్తాడు. స్వామి వారిది ఉగ్రరూపం కావటం వలన, వారికి శాంతి కలుగుటకై చందనాన్ని ఆయనపై లేపనంగా పూస్తారు. ఈ రోజు లక్షలాది భక్తులు స్వామి వారి నిజస్వరూపాన్ని చూడటానికి అన్ని రాష్ట్రానుండి తరలి వస్తారు. ఈ ఆచార వ్యవహారాలు మరుగున పడిపోయి, నేడు బంగారం కొనుగోలుకు మాత్రమే పరిమితమౌతోంది. శ్రీ పార్వతీ పరమేశ్వరులను, శ్రీ క్ష్మీనారాయణులను భక్తి శ్రద్ధలతో పూజించి, శక్తి మేరకు దానధర్మాదులు ఆచరించి ఉత్తమ గతులు పొందుదాం. మన తోటివారిని కూడా సుఖ సంతోషాలతో జీవించేలా సహకరిద్దాం. పండుగలలోని పరమార్ధాన్ని గ్రహించి వ్యవహరిస్తే లోకానికి ఎంతో కొంత మేలును చేసిన వారమౌతాము.



**- దేవులపల్లి పద్మజ**

## బిసిల సంక్షేమంకి పాటు పడేది

# టీడీపీ పార్టీ ఒక్కటే

ం కూటమి ఉమ్మడి అభ్యర్థి : కొలుసు పార్థసారధి




**నూజివీడు 09 మే (ఆంధ్రపత్రిక) :** బీసీల అభ్యునతికి పాటుపడేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని నూజివీడు కూటమి అభ్యర్థి కొలుసు పార్థ సారధి అన్నారు. నూజివీడు పట్టణంలోని వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు గౌడ సంఘ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం బుధవారం రాత్రి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి అభ్యర్ధి కొలుసు పార్థసారధి, మచిలీపట్నం మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ ,జనసేన పార్టీ నాయకులు మరీదు శివరామకృష్ణ ,తోటపల్లి మాజీ సర్పంచ్, ఆరేపల్లి శ్రీనివాసరావుని యోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు కందుల కృష్ణ , పులిచెర్ల భూచక్రధ ర్రావు, చలమాల వెంకటేశ్వరరావు, కొనకళ్ళ నరసింహారావు, పామర్తి వెంకట నాగేంద్రరావు, మరిది శివ నాగమణి, కాపా శ్రీనివా సరావు, నూతక్కి వేణుగోపాలరావు హాజరయ్యారు. సమావేశంలో కూటమి అభ్యర్థి పార్థ సారధి మాట్లాడుతూ బీసీలు అందరు ఒకే



తాటిపై వచ్చి టీడీపీ విజయం కోసం పనిచేయాలన్నారు. స్థానిక సంస్థలలో 35 శాతం ఉన్న బిసి రిజర్వేషన్లని వైకాపా ప్రభుత్వం 25 సాతంకి తగ్గించి బిసిలకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో బిసిలను అణచివేసే పనులను అనేకం చేపట్టిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో బిసిలకు రక్షణ లేకుండా పోయిందని 30 వేల మంది వరకు బీసీలపై వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి బిసిలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిం దన్నారు. గౌడ వర్గీయులకు మద్యం దుకాణాల కేటాయింపుకు 20 శాతం రిజర్వేషన్లని కల్పించే విధంగా టీడీపీ కృషిచేస్తుందన్నారు. గౌడ సోదరులందరు బిసిలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న టీడీపీ కి వెన్నుదన్నుగా నిలిచి చంద్రబాబుని ముఖ్యమంత్రి అయ్యేవిధంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులందరూ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి పార్థ సారధి విజయానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# మెట్లులేవు, మెట్రో రైలు లేదు, బుల్లెట్ ట్రైనా..?

### రోడ్‌షోలో జైభారత్ నేషనల్ పార్టీ పశ్చిమ అభ్యర్థి పోతిన వెంకట రామారావు ఎద్దేవా




**విజయవాడ పశ్చిమ, మే 8, (ఆంధ్రపత్రిక) :** కొండప్రాంతాల్లో మెట్లు లేవు, నగరంలో మెట్రో రైలులేదు గాని, బుల్లెట్ ట్రైన్ గురించి ప్రధాని మోదీ చెప్పుకొస్తున్నారని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు ఎద్దేవా చేశారు. విజయవాడ పశ్చిమలోని కొండ ప్రాంతవాసులకు మెట్లు కూడా సరిగా లేవని, ఇక ఎక్కడా మనకి మెట్రో రైలు కూడా లేదన్న విషయాన్ని ప్రధాని మరిచారన్నారు. ప్రధాని మోదీ బుల్లెట్ ట్రైన్ కావాలా? అంటే, అటు చంద్రబాబు, ఇటు పవన్ కల్యాణ్ చెరో పక్కా చేరి డింగ్‌డాంగ్‌లా చిడతలు వాయిస్తున్నారని విమర్శించారు. విజయవాడలో గురువారం జై భారత్ రోడ్ షో నిర్వహించింది. నగరంలోని రథం సెంటర్ నుంచి బ్రాహ్మణ వీధి మీదుగా, చిట్టినగర్ వరకు బ్యాటరీ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామరావు మాట్లాడుతూ, విజయవాడకు ప్రధాని మోదీ వచ్చి ఏం మేలు చేశారని ప్రశ్నించారు. అమరావతి ప్రకటించారా? ప్రత్యేక హెూదా ప్రకటించారా? మరి దేని గురించి పవన్ కల్యాణ్, చంద్రబాబు దండాలు పెడుతున్నారని విమర్శించారు. అటు జగన్, ఇటు చంద్రబాబు, పవన్ అంతా కలిసి ఏపీ ప్రయోజనాలకు పణంగా పెట్టారని ఆరోపించారు. జైభారత్ బ్యాటరీ టార్చ్ ని గెలిపిస్తే, తాను వన్‌టౌన్‌లోని కొండప్రాంత వాసులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తానని, కొండ మెట్లు పునర్ నిర్మిస్తామని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి, వైసీపీలు దొందూదొందేనని, వీటికి ప్రత్యామయంగానే జైభారత్ నేషనల్ పార్టీ జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రజా క్షేత్రంలోకి వచ్చిందన్నారు. జైభారత్ రోడ్ షోలో పోతిన రాముతోపాటు కార్మిక నాయకుడు బూరాడ యజ్ఞనారాయణ, జైభారత్ లీగల్ సెల్ అధ్యక్షుడు మహంత్ నాయర్, బెజవాడ నాని, పోతిన శ్రీనివాసరావు, రాయన మణి, తదితరులు పాల్గొన్నారు.

### పవన్ రోడ్‌షోకు పిళ్ళా సుదర్శన్ ఆధ్వర్యంలో

## తరలివెళ్లిన టిడిపి శ్రేణులు



**విజయవాడ పశ్చిమ, మే 9, (ఆంధ్రపత్రిక) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రోడ్‌షోకు 37వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పిళ్ళా సుదర్శన్ ఆధ్వర్యంలో వందలాదిగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పిళ్ళా సుదర్శన్ మాట్లాడుతూ 1982లో స్వర్గీయ ఎన్టీఆర్ ఎన్టీ రామారావు కాఖీడ్రెస్ తో 9 నెలలు పాటు ప్రచారం చేసి తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. అదే స్ఫూర్తితో తాను కూడా మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యంతో కాఖీ డ్రెస్ ధరించి ప్రజల్లో నిరంతరం ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించి చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం తధ్యమని సుదర్శన్ చెప్పారు. విజయవాడ ఎంపీగా కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థి వై. సుజనాచౌదరికి అఖండ విజయం చేకూర్చాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో జగన్ ఇంటికి వెళ్ళడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ తెలుగుదేశం కార్యదర్శి అమరా గోపాలకృష్ణ ,తెలుగుదేశం నాయకులు అల్లాడ మురళి, అడ్డూరి లక్ష్మణ, మువ్వల జయరాం, కపిలవాయి హరినాథ్, 37 డివిజన్ తెలుగు మహిళ అధ్యక్షురాలు మెండి జ్యోతి, యూనిట్ ఇన్చార్జి అడ్డూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ రోడ్ షో కు పోటెత్తిన జనం



**విజయవాడ పశ్చిమ, మే 9, (ఆంధ్రపత్రిక) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజయవాడ వన్ టౌన్‌లో నిర్వహించిన రోడ్ షోకు జనం ప్రభంజనంలా పోటెత్తారు. విజయవాడ నగ రం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పవన్ రోడ్ షో కు హాజరయ్యారు. ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గం నుంచి బైక్ ర్యాలీలతో యువత కేరింతలు కొట్టారు. 45 డివిజన్ లోని సితార సెంటర్ నుంచి జనసేన విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు ,కార్యకర్తలు పవన్ రోడ్ షోకు తరలి వెళ్లారు. అలాగే 45 వడివిజన్ జనసేన కార్యాలయం నుంచి డివిజన్ అధ్యక్షులు బొమ్ము రాంబాబు, బొమ్ము గోవింద లక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు పవన్ కళ్యాణ్ రోడ్ షోకి వెళ్లడం జరిగింది. ఇదే రీతిలో పశ్చిమ నియోజకవర్గం లోని అనేక డివిజన్ల నుంచి తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు రోడ్ షోకు కోలాహలంగా తరలి వెళ్లడం కనిపించింది. 39వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పిళ్లా సుదర్శన్ ఆధ్వర్యంలో అక్కడ నుండి వందలాదిగా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ రోడ్ షోకు హాజరయ్యారు. చిట్టినగర్ సెంటర్ నుంచి ట్రాఫిక్ ను నియంత్రించేందుకు పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. చిట్టినగర్ నుంచి కాళేశ్వరరావు మార్కెట్ వైపు రహదారుల్లో వాహనాలను నియంత్రించారు.

## ఎన్డీయే అభ్యర్థులను గెలిపించండి

### విస్తృతంగా అప్పికట్ల జవహర్ ప్రచారం



**విజయవాడ పశ్చిమ, మే 9, (ఆంధ్రపత్రిక) :** రానున్న ఎన్నికల్లో నందిగామ ఎన్డీయే కూటమి అభ్యర్థిని తంగిరాల సౌమ్యని అత్యంత మెజార్టీతో గెలిపించాలని యునైటెడ్ క్రిస్టియన్ స్టేట్ అధ్యక్షుడు అప్పికట్ల జవహర్ పిలుపునిచ్చారు. తొలుత సెక్రెటరీ పల్లెపోగు ప్రసాద్‌ట్రెజరీ వంగూరి చంటి శాలువా కప్పి సన్మానించి విజయోస్తు అంటూ విష్ చేశారు. మతాచారం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు చేయించిన జపమాలను సౌమ్యకి అందించారు. నందిగామ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిని మర్యాదపూర్వకంగా కలిసిన యునైటెడ్ క్రిస్టియన్ స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్, యునైటెడ్ క్రిస్టియన్ స్టేట్ సెక్రెటరీ పల్లెపోగు ప్రసాద్, ట్రెజరర్ వంగూరి చంటి శాలువా కప్పి సన్మానించారు. తదుపరి మీడియాతో మాట్లాడుతూ క్రిస్టియన్ ప్రజలకు మాయమాటలు చెప్పి మోసంచేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డని ఘాటుగా విమర్శించారు. నా ఎస్సిలు, నాఎస్టీలు, నా బిసీలు అని చెప్పే మాయమాటలు విని మోసపోవొద్దని, ఎన్డీయే అభ్యర్థిని తంగిరాల సౌమ్య ని అత్యంత మెజార్టీతో గెలిపించాలని అప్పికట్ల జవహర్ పిలుపునిచ్చారు. తంగిరాల సౌమ్య గెలుపే లక్ష్యంగా అప్పికట్ల జవహర్ బృందం ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ దఫా మళ్లీ వైసీపీ మళ్ళీ అధికారంలోకి వస్తే ఎంతోమంది ఎస్సీలు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఆసిఫ్‌పై మండిపడ్డ ఫతావుల్లా



**విజయవాడ పశ్చిమ, మే 9, (ఆంధ్రపత్రిక) :** ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఏమీ చేయని వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ ఇప్పుడు మాటలు చెప్పడం దారుణంగా వుందని టీడీపీ ఏపీ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా మండిపడ్డారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి గెలుపునకు ముస్లిం సమాజం కట్టుబడి ఉందని, భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు అందరూ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారు. గురువారం భవానీపురంలోని బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఫతావుల్లా మీడియాతో మాట్లాడారు. ప్రలోభాలకు లోనైన కొందరు ఆసిఫ్ ను భుజాన వేసుకుని మాట్లాడుతున్నారని అన్నారు. కార్పొరేటర్ గా ఉన్నపుడు ముస్లింలకు ఆసిఫ్ ఏం చేశారని, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నపుడు ఎవరికైనా రుణాలు ఇప్పించారా అని ఫతావుల్లా ప్రశ్నించారు. బుగ్గ కారు, రెమ్యూనరేషన్ కోసమే చైర్మన్ పదవి తీసుకున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో కులాల మతాల ప్రస్తావన తీసుకు రావడం ఆసిఫ్ కు తగదని అన్నారు. పశ్చిమానికి సుజనాను, ఎంపీ అభ్యర్థిగా కేశినేని చిన్నిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామనీ ఫతావుల్లా అన్నారు. మైనారిటీ నాయకురాలు ఆషా మాట్లాడుతు సుజనా చౌదరి, కేశినేని చిన్ని గురించి నోరు జారి మాట్లాడితే ఆసిఫ్ నాలుక కోస్తామని హెచ్చరించారు. వెస్ట్‌లో సుజనాను 50వేల ఓట్ల మెజారిటీతో, చిన్నిని మూడు లక్షల మెజారిటీతో గెలిపించుకుంటామని ఆషా ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో షేక్ బడే సాహెబ్, ఎండీ మోదీన్, ఎండీ నజీబ్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఫకృద్దీన్, షేక్ జాన్ బాషా, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. మహిళలతో సహా భారీగా ముస్లిం నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### నిడమర్రు పోలింగ్ బూత్‌ను పరిశీలించిన

## కలెక్టర్ బాలాజీ, ఎస్పీ నయీమ్ ఆస్మి



**కృత్తివెన్ను 09 మే (ఆంధ్రపత్రిక) :** కృత్తివెన్ను మండలం నిడమర్రు హరి జనవాడలో ఉన్న పోలింగ్ బూత్‌ను గౌడ పాలెంకు మార్చడంపై అధికారు లకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు నిడ మర్రు హరిజనవాడ పోలింగ్ బూత్ ను పరిశీలించిన కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజి మరియు ఎస్పి ఆద్నాల్ న యీమ్ ఆస్మి గ్రామస్తులతో కొద్దిసేపు చర్చించిన కలెక్టర్ ఈసారికి పోలింగ్ బూత్ మార్చిన చోటనే ఓటు హక్కు ను వినియోగించుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి నిడమర్రు హరిజనవాడలోనే పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## చింతలపూడి సమన్వయకర్తగా బూరగడ్డ వేదవ్యాస్



**పెడన 09 మే (ఆంధ్రపత్రిక) :** పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి సమన్వయకర్తగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. చింతలపూడి ఎస్సి రిజర్వుడు నియోజకవర్గం. ఇక్కడ ఎన్నారై ను టిడిపి అభ్యర్థిగా నిలిపింది. టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి గెలుపు కోసం వేదవ్యాస్ ఇక్కడ నియమించబడ్డారు.

### విజయోత్సవ ర్యాలీని తలపిస్తున్న

## కాగిత వల్లభనేని రోడ్ షో



**పెడన 09మే (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెడన రూరల్ మండలంలో రోడ్ షో గా పర్యటిస్తున్న పెడన నియోజకవర్గం జనసేన బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాదు మచిలీపట్నం తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి కుమారుడు వల్లభనేని అనుదీప్ గ్రామాల్లో ఘన స్వాగతం పలు కుతున్న గ్రామస్తులు గ్రామాల్లోని మహిళలు మంగళహారతులు ఇస్తూ స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన పరిశీలకులు పార్వతీ నాయుడు , మరియు తెలుగుదేశం- జనసేన - బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మరథం పట్టారు.

## పశ్చిమ ప్రజల కలలను నిజం చేస్తా

### బిజెపి పశ్చిమ అభ్యర్థి సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, మే 9, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టి కొండ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను నిజం చేస్తానని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. సితార వద్ద ఎన్ కన్వెన్షన్‌హాల్ లో గురువారం డివిజన్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి డివిజన్ లోని ఏరియా కన్వీనర్లు బూత్ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలన్నారు. బీజేపీ-టీడీపీ-జనసేన నాయకులు కార్యకర్తలు ఐక్యంగా కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానని సుజనాచౌదరి మరోసారి స్పష్టం చేశారు. అయిదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏం చేశారో వైసీపీ నాయకులు చెప్పాలన్నారు. కార్పొరేటర్‌గా డివిజన్ అభివృద్ధిని విస్మరించిన వ్యక్తి ఎమ్మెల్యేగా పోటీ చేయడం సిగ్గుచేటు అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు తన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా పశ్చిమాన్ని అభివృద్ధి చేస్తానని రోల్ మోడల్ గా నిలబెడతానని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమ లక్ష్యంగా ఆరోగ్య సురక్ష బీమా పథకాన్ని ప్రవేశపెడతానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ సత్తార్, టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, టీడీపీ 42వ డివిజన్ ప్రెసిడెంట్ ముదిరాజ్ శివాజీ, టీడీపీ నాయకురాలు వల్లభనేని ప్రసన్నలక్ష్మి, జనసేన డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, జనసేన నాయకులు తిరుపతి సురేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## సుజనా చౌదరి విజయం ఖాయం

### అమ్మవారికి పోతిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూజలు



**విజయవాడ పశ్చిమ, మే 9, (ఆంధ్రపత్రిక) :** రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పశ్చిమ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ఘనవిజయం సాధించడం ఖాయమని బిజెపి నాయకులు పోతిన వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం బిజెపి కూటమి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజనా) చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవ స్థానం క్రింద ఘాట్‌రోడ్డు మొదట నందు కొబ్బరికాయలు కొట్టు కార్యక్రమం బిజెపి నాయకులు పోతిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరుగింది. మొదట అమ్మవారికి పూజా కార్యక్రమం చేసిన పోతిన తనవర్గీయులతో కలిసి 108 కొబ్బరికాయలు కొట్టి సుజనాచౌదరి గెలవాలని అమ్మవారిని ప్రార్ధించారు. ఈ సందర్భంగా పోతిన వెంకటేశ్వరరావు మాట్లాడుతు కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి రావడం తధ్యమని అన్నారు. పశ్చిమలో సుజనాచౌదరి గెలుపు ఇప్పటికే ఖాయమయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతిన బేసికంటేశ్వరుడు, పోతిన అచ్యుతరావు, పోతిన అవినాష్, పి రాము, పి హరికృష్ణ, జనసేన నాయకులు అడపా ప్రతాప్, రేఖపల్లి శ్రీను, పి శ్రీకాంత్, బి గిరీష్, ఆర్ కె, టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో ఎదిగిన ఒక్క బీసీ నాయకుడైనా ఉన్నారా?

**బీసీల అభివృద్ధి అభ్యున్నతికి టిడిపి పార్టీ కృషి**

**తెనాలి బీసీ ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని**



**గుంటూరు : మే 09 (ఆంధ్రపత్రిక) :** తెనాలి నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన యాదవ ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నటుడిగా జీవితాన్ని ప్రారంభించి, దేవుడి మందిరంలో దేవుడి పటంగా ఉంచుకునే స్థాయికి ఎదిగిన నందమూరి తారక రామారావు పెట్టిన టిడిపికి ఆనాటి నుంచి నేటి వరకు బీసీలు అండగా ఉన్నారు. అన్న నాయకత్వంలోనే ఒక దేవేందర్ గౌడ్ గాని, ఎర్ర నాయుడు వంటి ఎంతోమంది బీసీ నాయకులుగా ఎదిగారు. గెలుస్తామని నమ్మకమున్న సీట్లలో 90 శాతం పైగా జగన్ తన సామాజిక వర్గానికి కేటాయించుకుని, ఓడిపోయే సీట్లను మాత్రం బీసీలు, ఇతర కులాలకు ఇచ్చారు. పేదవాళ్లకు ఇళ్ళు ఇస్తామని చెప్పి, తెనాలి పట్టణం, పట్టణ పరిసరాల ప్రాంతాల్లోని అందరినీ తీసుకెళ్లి సిరిపురంలో పడేశారు. ఇదేనా సమసమానత్వం అంటే? యాదవ సోదర, సోదరీమణులు ఒకసారి మాట ఇస్తే ప్రాణం పోయేంతవరకు ఆ మాటపై నిలబడతారని నాకు తెలుసు. మీరే ఆలోచించండి. మీ అభివృద్ధికి బాటలు వేస్తానని నా సాయ శక్తులకు కృషి చేస్తానని మాట ఇస్తున్నాను. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలకు అతీతంగా తెనాలి నియోజకవర్గంలో రాజకీయ లక్షలు ఎప్పుడూ నేను వినలేదు. ఎవరైతే మనల్ని ఇబ్బంది పెట్టారో ఎవరైతే మనల్ని వేధించారో ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, తెనాలి నియోజవర్గంలోని టిడిపికి కార్యకర్తలకు మరోసారి నేను హామీ ఇస్తున్నాను. ప్రజలకు అంకిత భావంతో మనం పని చేసినప్పుడు మార్పు అనేది కచ్చితంగా తీసుకురావచ్చు. చేతిలో ఉన్న అవకాశాలు, ఓట్లను ఉపయోగించుకుందాం అనుకుంటే, అంతకుమించిన పొరపాటు మరొకటి ఉండదు. యాదవులు మానవత్వం ఉన్న వ్యక్తులు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మిమ్ములను మా సొంత మనుషులుగా చూసుకుంటాం అని యాదవులకు హామీ ఇస్తున్నాను. స్థానికంగా యాదవులు కోరుకుంటున్న కమ్యూనిటీ హాల్ ను నిర్మింపజేసే బాధ్యత నేను తీసుకుంటాను. మీరు ఏ స్థాయిలో మాకు అండగా నిలబడతారో, అదే స్థాయిలో నేను, పెమ్మసాని ప్రజలకు, ప్రజాభివృద్ధికి అండగా నిలబడతాం. ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యాదవులు అంతా టిడిపికి అనుకూలంగా ఉన్నారు. తెనాలి నియోజకవర్గంలో బీ.సీలే పార్టీకి వెన్నెముక. గడిచిన ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో జగన్ ప్రభుత్వం యాదవులకు ఏ పదవులు ఇచ్చిందో చెప్పండి. జగన్ కు అబద్ధం చెప్పడం తప్ప నిజం చెప్పకూడదు అనే శాపం ఉందేమో! ఏ సభలో చూసినా, ఏ ప్రచారం చేసినా కళ్ళు ఆర్పుకుంటూ అబద్ధాలే చెబుతూ ఉంటారు. రాజ్యాంగం కల్పించిన స్థానికంగా 16 వేల పదవులను నిర్లక్ష్యంగా ఈ జగన్ యాదవుల కు దూరం చేశారు. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన ఏకైక పార్టీ టిడిపి నే అని గర్వంగా చెబుతున్నాను. ప్రజలను, ప్రజా సంపదను దోచుకునే నాయకులు కావాలా! ప్రజా సంక్షేమం కోరుకునే పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్ వంటి నాయకులు కావాలా! మనసంతా ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ తాడిబోయిన శ్రీనివాసరావు, తెనాలి పట్టణ టీడీపీ తాడిబోయిన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ద్రోహి మందకృష్ణ మాదిగ

# మాదిగ హక్కుల దండోరా

**రాష్ట్ర అధ్యక్షులు ఏడిద చంటిబాబు**




**విజయవాడ మే 9, (ఆంధ్రపత్రిక) :** వీరుడు సూర్యుడు మాదిగల మెస్సయ్య అనుకున్న మందకృష్ణ మాదిగల ద్రోహి అని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు ఏడిద చంటిబాబు అన్నారు గురువారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దండారా ఉద్యమం ప్రారంభమై 30 సంవత్సరాలు అవుతున్న మందకృష్ణ మాదిగ కోట్ల సంపాదన తప్ప మాదిగలకు ఏ మేలు జరగలేదు అన్నారు . చంద్రబాబు నాయుడు మాదిగల పెద్దకొడుకుని దప్పు కొట్టి చెప్పించుకున్నాడు కానీ మాదిగలకు ఎమ్మెల్యే ఎంపీ సీట్లు ఏమాత్రం ఇవ్వలేదని విమర్శించారు. ఒక సంవత్సరం క్రితం మోడీతో ఒప్పందం పెట్టుకుని మాదిగల ఉద్యమాన్ని మందకృష్ణ బిజెపికి తాకట్టు పెట్టాడని ఆరోపించారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 22 ఎమ్మెల్యేలు మూడు ఎంపీ సీట్లు ఇస్తానంటే నాకు ప్యాకేజీ కావాలి తప్ప సీట్లు వద్దని ప్యాకేజీ తీసుకున్నాడు దుర్మార్గుడు మందకృష్ణ మాదిగ అని దుయ్యాబట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాదిగలకు రెండు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ సీటు సాధించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని చెప్పిన మందకృష్ణ ఒక్క సీటు కూడా సాధించలేకపోయాడని విమర్శించారు. బిజెపి పార్టీ క్రైస్తవులను, క్రైస్తవ ప్రార్థన మందిరాలను కూల కొడుతుంటే ఎందుకు నోరు విప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. మాదిగ యువతీ యువకులు విద్యావంతులు పారిశ్రామికవేత్తలు అందరూ ఆలోచించి ఎవరికి ఓటు వేస్తే మాదిగలకు న్యాయం జరుగుతుందో ఆలోచించి విజ్ఞతతో నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దొండపాటి కగావ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు, చంద్రశేఖర్, రత్నం, సి. హెచ్ జోసెఫ్ పాల్గొన్నారు.

## జనం కోసం 130 సార్లు

# బటన్ నొక్కిన జగన్

**జగన్ కోసం 2 సార్లు బటన్ నొక్కేందుకు సిద్ధమైన జనం**

**పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి**



**క్రోసూరు, మే 09 (ఆంధ్రపత్రిక) :** మన అభివృద్ధి కోసం మన సంక్షేమం కోసం 130 సార్లు బటన్ నొక్కిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ రుణం తీర్చుకునేందుకు రెండు సార్లు బటన్ నొక్కేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జనం సిద్ధమై పోయారని పెదకూరపాడు మండలం అబ్బు రాజుపాలెం, చిన్నమక్కిన గ్రామాల్లో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి మరియు కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక బటన్ పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు రెండో బటన్ పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. అప్పుడే వైయస్ జగన్ మరో ఐదేళ్ల పాటు మనందరి కోసం బటన్ నొక్కుతూనే ఉంటారని ఆమె వెల్లడించారు. పేదలకి పెత్తందార్లకు మధ్య జరగనున్న ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మన ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలని తేల్చి చెప్పారు. ఈ ఎన్నికల్లో మీరు వైసీపీకి ఓటు వేస్తే ప్రతి గడపలో ప్రగతి తాండవించడంతో పాటు ఇంటింటా బంగారు భవిష్యత్తు, సంక్షేమ పథకాల కొనసాగింపు జరుగుతుందన్నారు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నింటికీ ఆయన ముగింపు పలకడం ఖాయమని మళ్లీ మోసపోవడం తథ్యమని ఇదే చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యమని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీకి దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజా సంక్షేమం పట్టదని ఆరోపించారు. 2014-2019 మధ్య కాలంలో జన్మభూమి కమిటీల ద్వారా జరిగిన దోపిడీని ప్రజలంతా ప్రత్యక్షంగా గమనించారని తెలిపారు. అదే 2019లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తొలి రోజుల నుంచి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు, సామాజిక స్థితిగతుల్లో సమూల మార్పులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ విప్లవాత్మకమైన సంస్కరణలతో ముందుకు సాగిన వైనం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రధాన అవరోధంగా ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు చిత్తశుద్ధితో నడుం బిగించినట్లు చెప్పారు. అందులో భాగంగా పేద విద్యార్థులు ప్రపంచ స్థాయికి ఎదగాలని, గవర్నమెంట్ స్కూల్స్‌లో చదువుతున్న పిల్లలు గ్లోబల్ స్టేజ్‌కి ఎదగాలని సీఎం వైఎస్ జగన్ బోలెడన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అమ్మ ఒడితో ఆర్థిక సాయం అందించినా, నాడు%-%నేడుతో స్కూల్స్ భవనాలు బాగుచేసినా, గోరుముద్దతో ఆకలి తీర్చినా, ఐఎఫ్‌పీ ప్యానళ్లు ఇచ్చినా, స్మార్ట్ టీవీలిచ్చినా, 8వ తరగతి నుంచి ట్యాబ్‌లు ఇచ్చినా అది కేవలం ఒక్క జగనన్నకే చెల్లిందన్నారు. ఇలా ప్రపంచ ప్రమాణాలతో మన రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాల విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటున్న తీరు కళ్లముందే కనిపిస్తోందని ఆమె వివరించారు.

## గుంటూరును తీర్చిదిద్దుకుందాం

# టీడీపీ హయాంలో రోడ్లన్నీ ధ్వంసం

**వైఎస్సార్ సీపీ హయాంలో రోడ్లన్నింటికీ మరమ్మతులు**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**



**గుంటూరు : మే 09 (ఆంధ్రపత్రిక) :** గుంటూరు నగరాన్ని పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుకుందామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక శ్యామలానగర్ రెండో లైనులోని మంత్రి నివాసానికి గురువారం నగరంలోని పలు ప్రాంతాల నుంచి టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ గుంటూరు నగర అభివృద్ధి విషయంలో టీడీపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఏ మాత్రం ప్రణాళిక లేకుండా గుంటూరులోని రోడ్లన్నీ పగులగొట్టి ధ్వంసం చేశారని దుయ్యబట్టారు. వారు చేసిన పాపం ఫలితంగా గుంటూరు నగరం టీడీపీ హయాంలో అన్ని అంశాల్లో దారుణంగా పడిపోయిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని రోడ్లు తీర్చిదిద్దామన్నారు. కొత్తగా ఎన్నో రహదారుల నిర్మాణం జరిగిందని వెల్లడించారు. దశాబ్దాలుగా నిర్మాణానికి నోచుకోని రహదారులకు కూడా మోక్షం కలించామని చెప్పారు. గాంధీపార్కు, శిల్పారామం.. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తనను గెలిపిస్తే గుంటూరు నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా మార్చడమే తన లక్ష్యమని వెల్లడించారు. నగరంలోని 39వ డివిజన్ నుంచి 23 మంది జనసేన, టీడీపీ ల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్, ప్రభు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. లాజర్ బాబు, జి.ప్రభు, మాసిపోగు అనూష, ఎం.రాణి, గోన అశోక్, ఎన్నుబర్ల బాబు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

## వైసిపి నుండి వెల్లువలా కొనసాగుతున్న

# టీడీపీలోకి వలసలు



**నూజివీడు మే 9, (ఆంధ్రపత్రిక) :** వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు వెల్లువలా కొనసాగుతున్నాయి. నూజివీడు పట్టణంలోని 13,14 వార్డులకు చెందిన బుల్లిపాము కిషోర్ బాబు, తగరం నాగేంద్రరావు, రమేష్ , వెంకటేశ్వరరావు, గేర శ్రీను, వేల్పూరి రాముడు, కొలిపోగుల నవీన్, కంకటి రాకేష్, శ్యాంబాబు, గొర్రెల వర్షిత్, మేనుపాము బిట్టు, జూనపూడి నాగరాజు, గుణదల నాగరాజు, గుణదల చంటిబాబు, కంకటి మధు, వక్కలగడ్డ రంగారావు, వక్కలగడ్డ రాజు, రాచూరి బోస్, రాచూరి బుడ్డియ్య, బొల్లి పాము ప్రతాప్, జోనపూడి శ్రీహరి, వేల్పూరి సతీష్,యేసురత్నం, గుణదల బిన్ను, మట్ట గౌరీ శంకర్, చింతటి విక్రమ్ మరియు 200 కుటుంబాల వారు నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకుని పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వార్డులో ప్రజలు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొలుసు పార్థసారథి విజయానికి కృషి చేస్తామని వార్డు ప్రజలు సారథి గారికి హామీ ఇచ్చారు. ఎస్సి ప్రాంతాల నుండి వైసిపి నుండి వలసలు టీడీపీలోకి రావడం వైసిపి నాయకులకు మింగుడు పడని పరిస్థితి నెలకొందనే వాదన వినవస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వైసిపి నుండి టీడీపీలోకి కొనసాగుతున్న

# ముఖ్యనాయకుల వలసలు



**నూజివీడు మే 9, (ఆంధ్రపత్రిక) :** ముసునూరు మండలం గోగులంపాడు గ్రామానికి చెందిన పెద్దినేని కృష్ణమో హన్ (సొసైటీ ప్రెసిడెంట్), పెద్దినేని చంద్రశేఖర్, పెద్దినేని వెంకట సత్యనారాయణ, పెద్దినేని సాయిబాబు, కలపా లా తమాషా, పల్లెపాము వెంకటేశ్వరవు మరియు 50 కుటుంబాల వారు గురు వారం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కొలుసు పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం కండువా కప్పుకుని పార్టీలో చేరడం జరిగింది.... ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొలుసు పార్థసారథి విజయానికి కృషి చేస్తామని గ్రామ ప్రజలు సారథి గారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పల్లె గుండెల నిండా వైసిపి జెండా

**ఊరంతా కదిలి వచ్చినట్టు నంబూరు ప్రచారంలో జన సందోహం**

**క్రోసూరు మండలం బాలెమర్రులో ఎన్నికల ప్రచారం**



**క్రోసూరు : మే 09 (ఆంధ్రపత్రిక) :** గత ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసినా, గ్లాస్ గుర్తుకు ఓటు వేసినా, ఏ పార్టీకి ఓటు వేసినా వివక్షత లేకుండా జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని అందించడంతో పల్లె గుండెల నిండా వైసీపీ జెండానే రెపరెపలాడుతోంది పారదర్శక సంక్షేమానికి జేజేలు పలుకుతోంది. ఊరు ఊరంతా కదిలి వచ్చినట్టు నంబూరు శంకరరావు ప్రచారంలో జననీరాజనం పలుకుతోంది. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు క్రోసూరు మండలం బాలెమర్రులో ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వాగతం పలుకారు. మహిళలు ఎదురేగి హారతులిచ్చారు. వైసీపీ జండాలు చేతబూని ప్రచారరథం వెంట పరుగులు తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోని గేమ్ చేంజర్ గా మారిందని వివరించారు. కూటమి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించడం లేదన్నారు అందుకు చంద్రబాబునాయుడు చరిత్ర కారణమన్నారు. 2014లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయని చంద్రబాబు నాయుడు మళ్లీ కొట్టాల పని అధికారం పేజి ఎక్కించుకోవాలని చూస్తున్నారన్నారు. విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన జగనన్న గెలిపించాలని అభ్యర్థించారు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి పెదకూరపాడులో తనను, ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.

# క్రికెట్‌లో టాప్-5 ఆధునిక పోకడలు




**విజయవాడ :మే 09 (ఆంధ్రపత్రిక) :** క్రీడా మైదానంలో వచ్చిన ఆధునిక పోకడల వలన గత కొన్నేళ్లలో క్రికెట్ ఒక ముఖ్యమైన పరిణామాన్ని చూసిం ది. క్రీడలు, వినోదాల సమ్మేళనం నుండి మహిళల క్రికెట్ పెరుగుదల వరకు, ఐపిఎల్ క్రీడ ఒక సాంస్కృతిక శక్తి కేంద్రంగా మారింది. అదనంగా, పరిమ్యాచ్ ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్ వంటి కార్యక్రమాలు, క్రికెట్ ఆటలకు కొత్త కోణాన్ని జోడించి, అభిమానుల అనుభవాన్ని మెరుగుపరిచాయి. క్రికె ట్ వేడుక భారత్‌ను ఏకం చేస్తోంది. క్రికెట్ వేడుక- ఐపిఎల్ అనుభవాన్ని పెంపొందించడం, మహిళల క్రికెట్- సాధికారత, స్ఫూర్తిదాయకం, స్థిరమైన క్రికెట్ సాధన- మంచి భవిష్యత్తుకు భరోసా, ఎక్కువ డబ్బు, మరిన్ని అవకాశాలు- అభివృద్ధి, పెరుగుదల వంటి ఈ ఐదు అవకాశాలు క్రికెట్ భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయి. డైనమిక్ ఇంటర్‌ప్లే ద్వారా వినోదం, అందరినీ కలుపుకునిపోవడం, స్థిరత్వం, ఆర్థిక వృద్ధి ఆధునిక క్రికెట్ ప్రపంచంలో ముఖ్య అంశాలు. ఆకర్షణీయమైన ఐపీఎల్ నుండి మహిళల క్రికెట్, పర్యావరణం వరకు, మార్పు కోసం ఒక డైనమిక్ శక్తిగా అభివృద్ధి చెందుతుంది. పరిమ్యాచ్ యొక్క ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ వంటి కార్యక్రమాలు అభిమానుల అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తున్నాయి.

# కాపుల సంక్షేమం కోసం పాటు పడతా

**కూటమి ఉమ్మడి అభ్యర్థి : కొలుసు పార్థసారథి**




**నూజివీడు మే 9, (ఆంధ్రపత్రిక) :** నూజివీడు పట్టణం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం కాపు సోదర, సోదరీమ ణుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావే శం నిర్వహించడం జరిగింది. ఈ కా ర్యక్రమంలో ముఖ్య అతిథిగా నూజి వీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సారథి మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా నూజివీడు నియోజకవర్గంలో కాపు సోదరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, కాపుల చిరకాల స్వప్నం నూజివీడులో నెరవేర్చడం కోసం నేను కృషి చేస్తానని తెలిపారు. కావున దయచేసి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యడ్ల రాజేశ్వరరావు, తిరుమలశెట్టి వెంకట మల్లికార్జునరావు, పసుపులేటి రాము, వడ్డే ఫణి, గోపిసెట్టి కుమార్, నాళ్ళ వెంకటేశ్వరావు, అనమాల సాంబశివరావు, తగడాల శ్రీను, ముత్యాల కామేష్, బండారు శివ, పాటిమీద హనుమంతరావు మరియు కాపు సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రచార వాహనాల ద్వారా పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్న వైసిపి

**వైసిపి తీరుపై జనసేన నాయకుడు : ముత్యాల కామేష్ ధ్వజం**



**నూజివీడు మే 9, (ఆంధ్రపత్రిక) :** వైసిపి ప్రచార వాహనాల ద్వారా జరుగుతున్న ప్రచారం పచ్చి అబద్దాల మయంగా మారిందని నూజివీడు జనసేన నాయకుడు ముత్యాల కామేష్ ధ్వజమెత్తారు. విలేకర్లతో గురువారం ఆయన మాట్లాడుతూ పచ్చి అబద్దాలను వైసిపి ప్రచారం చేస్తుందన్నారు. నూజివీడికి రింగురోడ్డు అసలు వెయ్యనప్పటికీ రింగ్ రోడ్డు వేసేసినట్లు పచ్చిగా ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్రీయ విద్యాలయం ఇంకా మంజూరు కాకముందే కేంద్రీయ విద్యాలయం ప్రారంభం అయ్యిందని ప్రచారం చేస్తున్నారన్నారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిలో డయాల్సిసిస్ కేంద్రాన్ని గత టీడీపీ ప్రభుత్వంలో ప్రారంభిస్తే వైసిపి ప్రభుత్వంలో ప్రారంభించినట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికల కోడ్ ముందు హడావుడిగా కొన్ని సిమెంట్ రోడ్లకి, డ్రైయినేజీలకు శంకుస్థాపనలు చేసి ఉత్సవ విగ్రహాల్లా శిలాఫలకాలను ఏర్పాటు చేశారన్నారు. వార్డుకి 50 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని ప్రగల్భాలు పలకడమేగాని పనులేమీ అసలు ప్రారంభించడం లేదన్నారు. క్రికెట్ స్టేడియం కి శంకుస్థాపన మాత్రమే చేసి పూర్తిచేశామని ప్రచారం చేస్తున్నారన్నారు. నూజివీడు పట్టణంలో డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, సీసీ రోడ్లు నిర్మాణాలు నామమాత్రంగా చేపట్టారన్నారు. శంకుస్థాపన చేసినవి కూడా పూర్తయినట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులు ఓడిపోతామని తెలిసి పచ్చి అబద్దాలను ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టి విధంగా ప్రచారం చెయ్యడం సిగ్గుచేటన్నారు.

రాష్ట్ర ప్రజలందరూ, బ్రాహ్మణ సమాజం యావత్తు

# కూటమిని గెలిపించాలి

**చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర బ్రాహ్మణ కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ డా. ఎంబీ.ఎస్ శర్మ పిలుపు**



**విజయవాడ :మే 09 (ఆంధ్రపత్రిక) :** వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాల నాశనమైందని, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డా. ఎంబీ.ఎస్ శర్మ అన్నారు. విద్యార్థి, యువత, మహిళలు, రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువత ఉపాధి, ఉద్యోగావకాశాలు లేకుండా మిగిలారు. వైసీపీ అరాచక పాలనతో ఉపాధి లేక కార్మికులు అవస్థలు పడుతున్నారు. అన్ని వర్గాల ప్రజల బ్రతుకులు చిద్రమయ్యాయి. జగన్ ప్రభుత్వంలో ఆర్థిక క్రమశిక్షణ లేకుండా సంపద నష్టం జరిగి పెట్టుబడుల కల్పన చేయకుండా రాష్ట్ర ఆర్థిక విధానం దివాలా తీసింది అని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. బ్రాహ్మణ సంక్షేమం హిందూ దేవాలయాలు పరిరక్షణ ధ్యేయంగా ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోలో బ్రాహ్మణ సమాజంలో పేదరికం నిర్మూలించవచ్చని తెలిపారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో మౌలిక సౌకర్యాలు లోపించాయని పారిశ్రామికీకరణ వెనుకంజ వేసిందని చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించలేని విధంగా తయారయిందని, రాజధాని నిర్మాణం రోడ్లు వేయడం పరిశ్రమల స్థాపన జరగాలంటే చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిని గెలిపించాలి. గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే చంద్రబాబు నాయుడుకే సాధ్యం. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయే కూటమిని గెలిపించాలని శర్మ పిలుపునిచ్చారు.

# చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రై రన్**



**విశాఖపట్టణం, మే 09 (ఆంధ్రపత్రిక) :** శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామి వారి చందనోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున గురువారం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డా. ఎ. రవి శంకర్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, సింహాచలం ఈవో శ్రీనివాస మూర్తి, ఇతర అధికారు లతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఉన్నారు. అక్కడ పరిస్థితులను గమనించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లను సమీక్షించే నిమిత్తం డ్రై రన్ నిర్వహించిన అధికారులు అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చందనోత్సవం రోజున ఏయే శాఖల అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకున్నారు. ముందుగా కొండ దిగువున తొలి పావంచ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ వేచి ఉండేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి మినీ బస్సు ద్వారా కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలించారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై జీవీఎంసీ, పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూన.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు.

## ఏపీ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి

# సైకిల్ గుర్తుకు ఓటేయండి

**మైలవరం తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్**



**మైలవరం, (జి.కొండూరు), మే 9: (ఆంధ్రపత్రిక):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను అంతమొందించడానికి అందరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని మైలవరం తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. జి.కొండూరు మండలం కవులూరు, వెలగలేరు గ్రామాలలో ఆయన గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఏపీలో పేదల సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో విషయాల్లో మాట తప్పి మడమ తిప్పారని దీనివల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. వైసీపీ పాలనలో ఎన్నో విషయాల్లో విధానపరమైన లోపాల వల్ల యువత భవిష్యత్తు నిర్వీర్యమైందన్నారు. సంక్షేమంతో కూడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యమన్నారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారని, దీనివల్ల ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరవైందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసంఘటితరంగ కార్మికుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని విషయంలో నేను ఇల్లు, ఆఫీస్ ఎక్కడ కట్టుకున్నానని చెప్పి, దీనిపై అసెంబ్లీలో కూడా ప్రస్తావించి సీఎం మాట తప్పారన్నారు. రాజధానిని ఎందుకు మూడు ముక్కలు చేస్తున్నారనటానికి సరైన కారణం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఎవరు ముందుకు రావడం లేదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ చార్జీలు విపరీతంగా ఉండటంతో ఒకవేళ పరిశ్రమలు పెట్టినప్పటికీ నష్టాలతో మూతపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఏపీకి పెట్టుబడులు లేవన్నారు. దీనివల్ల నిరుద్యోగ యువత పెరిగిందన్నారు. ఏపీలో ఉన్నత చదువులు చదివిన ఎందరో యువకులు కూలి పనులకు వెళ్తున్నారని కొంతమందికి ఆపనులు కూడా లభించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ అందరి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారన్నారు. మద్యం, ఇసుక, ఇతర నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినట్లు పేర్కొన్నారు. ఇసుకను కిలోల లెక్కన అమ్ముతున్నారన్నారు. ఇసుక లభించకుండా కృత్రిమ కొరత సృష్టించి, తర్వాత ఇసుక ధరలను విపరీతంగా పెంచారన్నారు. దీనివల్ల నిర్మాణరంగం కుదేలై తాపీ కార్మికులు, దీనిపైనే ఆధారపడి జీవించే ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి లేదన్నారు. వైకాపా ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా ఈ ప్రాంతానికి పూర్తిగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మైలవరం నియోజకవర్గం అభివృద్ధికి ఒక రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీల కూటమిని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ యుద్ధంలో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# అంబారుపేట, ఐతవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం

**డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు**



**నందిగామ, మే 9: (ఆంధ్రపత్రిక):**2019 లో నందిగామలో తెలుగుదేశం పార్టీకి బుద్ధి చెప్పిన ప్రజలు మరొకసారి తెలుగుదేశం పార్టీని సమాధి కట్టడానికి సిద్ధమయ్యారని, ఎన్నికల తర్వాత చంద్రబాబు పూర్తిగా హైదరాబాదుకు వెళ్లిపోవడం ఖాయం అని నందిగామ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి మొండితోక జగన్మోహన్ రావు పేర్కొన్నారు. ఎన్నికల పర్యటనలో భాగంగా గురువారం ఆయన అంబారుపేట, ఐతవరం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని గెలిపించండి, మంచి కోసం కుటుంబమంతా కూర్చొని ఆలోచించండి, అభివృద్ధి చేసిన వారినే గెలిపించండి అని మొండితోక జగన్ మోహన్ రావు పిలుపునిచ్చారు. మీకు సంక్షేమ పథకాలు ఎవరిచ్చారో ఆలోచించండి, మీ అకౌంట్లో పథకాల ద్వారా డబ్బులు ఎవరు వేశారో గమనించండి, మీ బ్యాంకు స్టేట్ మెంట్ చూసుకోండి, జగనన్న ప్రభుత్వంలో అక్క చెల్లెమ్మలు, అవ్వాతాతలు, రైతులు, విద్యార్థులు అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూర్చాం, ఎప్పుడూ జరగని విధంగా లబ్ధి జరిగింది, మంచి చేసిన వారిని ఆశీర్వదించండి అని అభ్యర్థించారు. జగనన్న విశ్వసనీయత ఒకవైపు, చంద్రబాబు మోసం మరోవైపు, ఎన్నికల సంగ్రామంలో అబద్దాన్ని, మోసాన్ని మరోసారి మట్టి కరిపించడానికి ప్రజలంతా సహకరించాలన్నారు. గత తెలుగుదేశం పాలనలో పెన్షన్ల కోసం, పథకాల కోసం ప్రజలు ఎన్ని అవస్థలు పడ్డారో ఆలోచించి ఓటు వేయండి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు దోబీఘాట్లు, విద్యుత్ ఛార్జీల్లో రాయితీలు: ప్రత్తిపాటి

**రజకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి, లావు రత్తయ్య**



**చిలకలూరిపేట మే - 09 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో తమ ప్రభుత్వం రాగానే రజకుల దోబీఘాట్ల నిర్మాణానికి ప్రోత్సాహం, వారికి విద్యుత్ ఛార్జీల్లో రాయితీలు అందించి తీరతామన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు. వారి కోరిక మేరకు రజకులకు 50ఏళ్లకే పింఛను ఇవ్వాలనిఇప్పటికే తమ అధినేత చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నీ గుర్తు చేశారు. గురువారం చిలకలూరిపేట రజక కమ్యూనిటీ హాలులో రజకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తండ్రి, విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి పుల్లారావు రజకుల్లో ఐక్యత అవసరం అన్నారు. అభివృద్ధి, వసతులతో పాటు సామాజికంగా రజకులను ముందడుగులో ఉంచడానికి ఏం చేయాలో అవన్నీ చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలు... బీసీలంటేనే తెలుగుదేశం అని స్పష్టం చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి తన హయాంలో రూ.4,500 కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని.. మంత్రి రజినీ ఈ ఐదేళ్లలో ఒక్క రూపాయి తెచ్చారా అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో చిన్న పొరపాటు వల్ల ఇక్కడ పాగా వేసి న ఆమె చివరకు ప్రజల్ని మోసం చేసి పారిపోయారన్నారు.ఆమె వల్ల ఐదేళ్లలో ఒక్కరైనా లబ్ధి పొందారా అని ప్రశ్నించారు. అభిమానంతో ఎంతోమంది ఓట్లేసినా కనీసం పలకరింపు కూడా లేదన్నారు. తాను ఒక్కడిని నష్టపోయినా, పార్టీ నష్టపోయినా, సామాజికంగా మీరు బాగుపడినా తనకు సంతోషమేనని.. కానీ అదీ జరగలేదన్నారు. అందుకనే ప్రతిఒక్కరి ఆలోచన కూడా వాస్తవానికి దగ్గరగా ఉండాలన్నారు. రజక జన సామాజికవర్గం తన మనసులోనే ఉంటుందన్న ప్రత్తిపాటి ఈసారి కూటమి ప్రభుత్వం రాగానే వారి పెండింగ్ సమస్యలన్నీ కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అవినీతిమంత్రి ఎన్నికలకు 6 నెలల ముందు ఇక్కడ్నుంచి పారిపోతే ఇక్కడి ప్రజల బాగోగులను ఎవరు చూడాలన్నారు. మంచినీరు ఎవరు ఇవ్వాలి, కరెంట్ ఎవరు ఇవ్వాలి, కాల్వలు ఎవరు తీయాలి, దోమలమందు ఎవరు కొట్టాలి, చౌక డిపో సరకులు అమ్ముకుంటే పేదలకు ఎలా వస్తాయని ప్రశ్నించారు ప్రత్తిపాటి. అభివృద్ధి లేకపోతే, భవిష్యత్తుకు ఒక ఆస్తి సృష్టించకపోతే పేదవాడి ఆదాయం ఏవిధంగా పెరుగుతుందని నిలదీశారు. జగన్‌రెడ్డి, మంత్రి రజినీ రజకులనే కాక ఏ కులాన్ని వదలకుండా అందరినీ మోసం చేశారన్నారు. అందుకే ఈసారి చిలకలూరిపేటలో తన గెలుపు సునాయసమేనని, కానీ పోలింగ్ శాతం పెరగాలి.. మెజార్టీ కూడా పెరగాలన్నారు. మెజార్టీ పెరిగితేనే గౌరవం పెరుగుతుందన్నారు. 4 రోజులు కష్టపడి పనిచేస్తే.. ఐదేళ్లు ప్రజల రుణం తీర్చుకోవడానికి సామాజికపరంగా ఏం చేయాలో నిద్రపోకుండా పనిచేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. వృత్తి పనులు చేసుకునే వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాగానే తిరిగి వస్తుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రజక సంఘ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల మంచి భవిష్యత్తుకు నారా చంద్రబాబు రూట్ మ్యాప్

**ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవలసిన చారిత్రక అవసరం ఎంతైన ఉంది. మహిళలతో కలిసి రామచంద్రాపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి సతీమణి గడ్డి రోజా రాణి ఎన్నికల ప్రచారం**



**ఎ.కొండూరు మే 9 (ఆంధ్రపత్రిక) :** తిరువూరునియోజకవర్గంఎ.కొండూరు మండలంలోని రామచంద్ర పురం గ్రామంలో ఎ కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణా రెడ్డిసతీమణి గడ్డి రోజారాణి స్థానిక మహిళనాయకులతో కలిసి గ్రామంలో గురువారంఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డి రోజా రాణి మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మహిళలే కూటమి స్టార్ క్యాంపెయినర్లుగా వ్యవహరించాలని.ఈ మూడు రోజులు కష్టపడితే ఐదేళ్ల మంచి భవిష్యత్తుకు రూట్ మ్యాప్ ఇచ్చినవారు అవుతారు. పథకాల్లో కోతలు, జే బ్రాండ్ మద్యం సేవించి వేలాదిమంది మృత్యువాత పడ్డారని, ధరల పెరుగుదల, పన్నుల మోత కారణంగా అయిదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పరిపాలనపై మహిళలంతా విసిగి వేశారని. మరీ ముఖ్యంగా నాసిరకం మద్యంతో ఆడబిడ్డల తాళిబొట్లు తెగిపోతున్నాయి, పేద కుటుంబాల వారు డ్రగ్స్, గంజాయి, జే బ్రాండ్ మద్యానికి బానిసలుగా మారారు. గత ఎన్నికల్లో మద్యపాన నిషేధం చేసిన తర్వాతనే రెండోసారి ఎన్నికలలో ఓట్లు అడుగుతా అన్న జగన్‌ను ఇప్పుడు అదే విషయంపై మహిళలు అంతా ఎక్కడికక్కడే నిలదీయాలి. ఈ అబద్ధాల ముఖ్యమంత్రి జూన్ 4న. కౌంటింగ్ ప్రారంభమైన గంటకే తాడేపల్లి ప్యాలెస్‌ను ఖాళీ చేసి పారిపోతారు. ఉపాధి హామీ రైతు కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటూ టీడీపీ, జనసేన, బీజేపీ ఎన్డీయే కూటమి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.తిరువూరు నియోజకవర్గం నుండి కొలికపూడి శ్రీనివాసరావును గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారన్నారు.ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు ముద్రను సైకిల్ గుర్తుపై ఓటు వేసి కొలికపూడి శ్రీనివాస్ రావు ను, విజయవాడ టిడిపి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత . మహిళలు పాల్గొన్నారు

# కూటమి అభ్యర్థుల గెలుపుకై ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం



**పెడన 09మే (ఆంధ్రపత్రిక) :** కూటమి అభ్యర్థులను గెలిపించమని మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి ని పెడన నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్‌ని పెడన నియోజవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు అభ్యర్థించడం జరిగింది పెడన. నియోజవర్గం అధికార ప్రతినిధి మునిపల్లి సుధాకర్ ప్రధాన కార్యదర్శి పెడన నియోజవర్గం కలపాల సుబ్రహ్మణ్యం బంటుమిల్లి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మోటుపల్లి నాగబాబు కలపాల రాధాకృష్ణ నెహ్రూ నగర్ లక్ష్మీపురం బంటుమిల్లి మండలాల గ్రామాల్లో పర్యటించడం జరిగింది.

# జగన్‌ను గద్దె దించడానికి బీసీలంతా ఎదురు చూస్తున్నారు

**- ప్రత్తిపాటి, కేశన శంకరరావు**
**- కూటమి చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటికి ఏపీ బీసీ సంక్షేమ సంఘం మద్దతు**



**చిలకలూరిపేట మే - 09 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని గద్దెదించడానికి, వైకాపాను బంగాళాఖాతంలోకి విసిరేసేందుకు బీసీలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు. నమ్మించి నిలువునా మోసం చేసిన జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పడానికి బడుగుబలహీనవర్గాలంతా మే13వ తేదీ కోసం ఎదురు చూస్తున్నారని స్పష్టం చేశారు వారిద్దరు. గురువారం చిలకలూరిపేటలో కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావును ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు, ఆ సంఘం సభ్యులు కలిశారు. ఎన్నికల్లో ఆయన విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేశన శంకరరావు రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థుల విజయానికి ఏపీ బీసీ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని పునరుద్ఘాటించారు. అయిదేళ్లుగా బీసీ, ఎస్సీలపై జరుగుతున్న దాడుల నియంత్రణ, యువత, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏకు మద్దతుగా ఉండాలని గుంటూరులో నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అందుకే రాష్ట్రమంతా పర్యటిస్తూ అనేక ప్రాంతాల్లో తెలుగుదేశం కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం కూడా నిర్వహిస్తున్నామన్నారు శంకరరావు. జగన్ పాలనలో 74 మంది బీసీలను దారుణంగా హత్య చేశారని, 5వేలమందికిపైగా బీసీలపై కేసులు పెట్టి వేధించారన్నారు. ఇంత జరిగినా సీఎం జగన్ ఒక్కసారి కూడా స్పందించక పోవడం దారుణమన్నారు. పైగా వైకాపా ప్రభుత్వంలో కీలకమైన పదవులు, పోస్టులన్నీ ఒక సామాజికవర్గానికే కట్టబెట్టారని, బలహీనవర్గాలకు చెందిన ఐఏఎస్, ఐపీఎస్, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులను కూడా తొక్కేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్తిపాటి పుల్లారావును చిలకలూరిపేటలో, నరసరావుపేట ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని ఏపీ బీసీ సంక్షేమం సంఘం తరపున పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా కోరుతున్నామని తెలిపారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి పుల్లారావు బీసీలు ఎటు వైపు ఉంటే వారిదే విజయమన్నారు. ఇలాంటి పరి స్థితుల్లో రాష్ట్రం కోసం ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఎన్డీఏకి మద్దతు ఇవ్వడం శుభపరిణామంగా అభివర్ణించారు. 2019లో బీసీల మద్దతుతోనే విజయం సాధించి వారిని మోసం చేసిన వైకాపా ఈసారి మట్టికరవడం ఖాయమన్నారాయన. జగన్ బీసీలను రాజకీయంగా అణగదొక్కారన్న ప్రత్తిపాటి ఆ కక్షసాధింపుల్ని అంతా స్పష్టంగా చూశారన్నారు. స్థానిక సంస్థల్లో 34% ఉన్న బీసీ రిజర్వేషన్లను 24% కోతపెట్టడం వల్ల 16,800 పదవులు కోల్పోవడమే దానికి నిదర్శనమన్నారు ప్రత్తిపాటి. కనీసం కుల వృత్తులకు ఉన్న నిధులను కూడా కేటాయించలేదని, ఉప ప్రణాళిక నిధులు కూడా లేవన్నారు. అందుకే వారిని తిరిగి నిలబెట్టేందుకు బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లతో ఉప ప్రణాళిక నిధులు ఏర్పాటు చేస్తామన్నారు. అలానే కుల వృత్తులకు రూ.5 వేల కోట్ల నిధి, 50 ఏళ్లు దాటిన బీసీలందరికీ రూ.4 వేల పింఛన్ ఇవ్వనున్నామని తెలిపారు ప్రత్తిపాటి. బీసీల మద్ద తుతోనే ఈసారి కూటమి అఖండ విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘ నాయకులు, జిల్లా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# పెత్తందార్లు అంతా వసంత కృష్ణప్రసాద్ ప్రక్కన ఉన్నారు



**మైలవరం, మే 9: (ఆంధ్రపత్రిక):** పెత్తందారులంతా టిడిపి కూటమీ అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ వెంట ఉన్నారని, పేదలు తన వైపు ఉన్నారని మైలవరం వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు పేర్కొన్నారు. గురువారం నాడు ఆయన ఇబ్రహీంపట్నంలో మీడియాతో మాట్లాడారు. నాలుగు నెలల క్రితం వరకూ ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కొండపల్లిలో నేను చేసిన అభివృద్ధి ఎవరూ చేయలేదన్నారు, ఇప్పుడు అభివృద్ధి లేదంటున్నారు, అది అబద్ధమా?ఇది అబద్ధమా? చెప్పాలని డిమాండ్ చేశారు. గెలుపు కోసం మద్యం, డబ్బు వసంత కృష్ణప్రసాద్ భారీగా నియోజకవర్గానికి తరలించారనీ ఆరోపించారు. పట్టుబడుతున్న మద్యం, డబ్బు దానికి ఉదాహరణగా పేర్కొన్నారు. గత 3 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వసంత నాశనం చేశారునీ ధ్వజమెత్తారు.దోచుకోవడం దాచుకోవడం తప్ప మైలవరానికి చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పుడు ఉన్న మీ పార్టీ వాళ్ళే అప్పుడు నీకు పెట్టిన ముద్దు పేరు వీరప్పన్ అని మర్చిపోయావా అని ప్రశ్నించారు. ప్రజలు వసంత కృష్ణప్రసాద్ ని నమ్మరు, తప్పకుండా రేపటి ఎన్నికల్లో గుణపాఠం చెప్తారనీ తిరుపతిరావు జోష్యం చెప్పారు.

# కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు



బాపట్ల,మే 9 (ఆంధ్రపత్రిక): పోలింగ్ సమయంలో కోడ్ ఉల్లంఘన పరిస్థితులు ముందుగా గుర్తించి సమాచారం ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్ తెలిపారు. సూక్ష్మ పరిశీలకుల రెండవ దశ శిక్షణ కార్యక్రమం గురువారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు అధిక సంఖ్యలో ఉంటే తక్షణమే ఆర్వోలకు లేదా సాధారణ పరిశీలకులకు సమాచారం ఇవ్వాలని పరిమళ సింగ్ అన్నారు. పోలింగ్ కేంద్రాలలో గుర్తించిన అంశాలను ఎప్పటికప్పుడు సంబంధిత దస్త్రాలలో నమోదు చేయాలని సూచించారు. పోలింగ్ సమయంలో సూక్ష్మ పరిశీలకులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. 12వ తేదీన ఉదయం 9 గంటలకు మీకు కేటాయించిన నియోజకవర్గంలోని రిసెప్షన్ సెంటర్ కు చేరుకోవాలన్నారు. తదుపరి పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అదేరోజున ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ చేసే ప్రక్రియను గమనించాలన్నారు. పి ఓ లు, పోలింగ్ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా లేదా గుర్తించి మీ దస్త్రాలలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో సూక్ష్మ పరిశీలకుల విధులు, పరిశీలించాల్సిన 18 అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజన్ సింగ్, నోడల్ ఆఫీసర్ పీవీ రమణ, ఎల్ డి ఎం శివకృష్ణ, బాపట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాకు విచ్చేసిన 9 మంది ట్రైని ఐపీఎస్ అధికారులు



బాపట్ల,మే 9 (ఆంధ్రపత్రిక): సార్వత్రిక ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లాలో తీసు కుంటున్న భద్రత పరమైన చర్యలను గురించి తెలుసుకొనేందుకు విచ్చేసిన ట్రైని ఐపీఎస్ అధికారులు ఎన్నికల నియమావళి సమర్థవంతంగా అమలు గురించి ట్రైనీ ఐపీఎస్ లకు వివరించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లాకు విచ్చేసిన 9 మంది ట్రైని ఐపీఎస్ అధికారులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి, ప్రత్యేకంగా సమావేశమైనారు. వారికి సార్వత్రిక ఎన్నికల నేపథ్య ంలో జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు, ఎన్నిక ల నియమావళి అమలవుతున్న తీరును గురించి ఎస్పీ వివరించారు. అదేవిధంగా ఎన్నికలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, సాయుధ బలగాల సమీకరణ, మోహరింపు మొదలైనవాటిని గురించి వివరించారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయ్యడానికి ఉపయోగించే అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల కట్టడి చెయ్యడానికి తీసుకున్న చర్యలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి అనుమతులు పొందు విధానం తదితర అంశాల గురించి ఎస్పీ వివరించారు.

## సైక్లింగ్ ఆరోగ్యాన్నిస్తే

### 100% ఓటింగ్ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుంది

### ప్రముఖ సైక్లర్ బండ్లమూడి సుబ్బయ్య



గుంటూరు : మే 9( ఆంధ్రపత్రిక): మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి సైకిల్ తొక్కడం ఒక ఊతమైతే ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రజాస్వామ్యం పూర్తిస్థాయిలో విజయమంతమవడానికి నూరు శాతం ఓటింగ్ లో ప్రజలు పాల్గొనడం తప్పనిసరని ప్రతిరోజు 100 కిలోమీటర్లు సైక్లింగ్ చేస్తున్న బండ్లమూడి సుబ్బయ్య పేర్కొన్నారు. లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం నుండి 12 కే సైక్లింగ్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటు ప్రాధాన్యతను తెలియజేసే టి షర్ట్స్ క్యాప్స్ ధరించి సైకిళ్లకు ప్లే కార్డ్స్ కట్టుకొని పలు కూడళ్ళ వద్ద ఓటర్లను చైతన్యపరిచారు. జిల్లా కన్వీనర్ బాలాజీ శ్రీనివాస్ సైక్లిస్టుల చే ఓటు ప్రతిజ్ఞ చేయించారు. సైక్లింగ్ జెండా ఊపి ప్రారంభించిన లెట్స్ ఓట్ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కే మాలకొండయ్య మాట్లాడుతూ చైతన్యవంతమైన గుంటూరు ప్రజలు రాబోయే ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని గతంలో కంటే అత్యధికంగా పెంచేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పోసాని శ్రీనివాస్, డాక్టర్ రేపూరి హరికృష్ణ, రంజిత్ టైర్స్ రాజు, డాక్టర్ మద్దినేని సుధాకర్, రొటేరియన్స్ కె.వి భాస్కర్, సీతా రమేష్, రంగ ధామ్, బ్యాంకర్ బుల్లి కుమార్, సి ఎస్ నాయుడు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫిలో ఫ్రాన్స్ దేశ అవార్డు అందుకున్న శివకుమార్‌కు వి పి పి డబ్ల్యు ఏ సత్కారం



విజయవాడ ,మే 9 (ఆంధ్రపత్రిక):విజయవాడ బీ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫోటోగ్రఫిక్ ఆర్ట్స్ ఫ్రాన్స్ దేశం వారిచే ప్రతిష్టాత్మక అవార్డుని మన విజయ వాడ ప్రొఫెష నల్ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులైన గోలి వెంకట శివకుమార్ అందుకోవటం అసోసియేషన్ గర్వించదగ్గ విషయం అటువంటి శివ మన అసోసియేషన్లో లైఫ్ నెంబర్ గా ఉండటం మన అదృష్టం అని విజయవాడ అసోసియేషన్ అధ్యక్షు లు కమ్మిలి రవికుమార్ అన్నారు.గురువారం స్థానిక గాంధీనగరం లోని ఛాంబర్ అఫ్ కామర్స్ హాలు నందు జరిగిన కార్యక్రమం లో శివ గారిని ఘనంగా సన్మానించుకోవటం జరిగింది. ఈసం దర్భం గా ఫ్రాన్స్ దేశం నుండి అవార్డు అందుకోవటం విజయ వాడ నగరానికే గర్వకారణం అని శివకుమార్ ని పలువురు ఫోటోగ్రాఫర్లు అభినందించారు.శివ తీసిన ఛాయా చిత్రాలను ప్రదర్శనలో ఉంచారు. అసోసియేషన్ గౌరవ సలహాదా రులు, సంఘ సభ్యులు శివకుమార్ సత్కరించారు.

## కేశినేని శివనాథ్‌కి మద్దతు తెలిపిన నవతరం పార్టీ



విజయవాడ ,మే 9 (ఆంధ్రపత్రిక): తమ పార్టీ అభ్యర్థుల్లో కొందరికి ఈసీ గాజు గ్లాసు గుర్తు కేటాయించింది...వైసిపి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశ్యంతోనే పోటీ నుంచి నవతరం పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి యనమంద్ర కృష్ణకిషోర్ విరమిస్తున్నట్లు నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ప్రకటించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం,నవతరం పార్టీ విజయ వాడ పార్లమెంట్ అభ్యర్థి యనమంద్ర కృష్ణకిషోర్ గురువారం టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ ను కలిశారు. రాష్ట్రంలో జగన్ రాక్షసపాలనను అంతం చేయడానికి ఎన్డీయేకు భేషరతుగా మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు. అలాగే నవతరం పార్టీ తరుఫున పోటీ చేస్తున్న నాలుగు పార్లమెంట్ స్థానాలు, ఆరు ఎమ్మెల్యే స్థానాల నుంచి విరమించుకున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం, కేంద్రం సహకారం, పవన్‌కల్యాణ్ లాంటి ప్రజాసేవకుడు అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ఆలోచించి , రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఎన్డీయే కి మద్దతు తెలిపిన ందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటికే టిడిపి అధినేత చంద్రబాబు నవతరం పార్టీ మద్దతును స్వాగతించారు.

## ఈరోజు కారు తగులబెట్టారు..

### వైకాపా గెలిస్తే రేపు ఇల్లు తగులబెడతారు: జీవీ



వినుకొండ,మే 9(ఆంధ్రపత్రిక): కొన్నిరోజులుగా పార్టీ కార్యాలయాలు, కార్లు తగలబెట్టడం, దాడు లు చేయడం నిత్యకృత్యంగా చేసుకున్న అధికార వైకాపా మళ్లీ గెలిస్తే ప్రజలు ఇళ్లూ తగలబెడుతుందనీ, ప్రాణాలకు విలువ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కూటమి వినుకొండ అభ్యర్థి జీవీ ఆంజనేయులు. వినుకొండ, మాచర్ల నియోజకవర్గాలతో పాటు పల్నాడు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఘటనలే అందుకు సాక్ష్య మన్నారాయన. ఈపూరు మండలం ముప్పాళ్లలో తెదేపా సీని యర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మోదుగుల నరసింహారావు ఇంటి వద్ద రెండ్రోజుల క్రితం కారును దహనం చేశారు. గురు వారం ఆ ఘటనాస్థలిని పరిశీలించిన జీవీ ఆంజనేయులు... నరసింహారావుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు రాష్ట్రంలో అరాచకాలు చేసింది గాక విధ్వంసాలు సృష్టించింది కాకుండా పైన జగన్‌రెడ్డి యథా రాజా తథా ప్రజా లాగా కింద ఎమ్మెల్యేలు చెలరేగిపోతున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో భయభ్రాంతులకు గురిచేయడానికే ముప్పాళ్లలో కారు తగులబెట్టారని ఆరోపించారు. పైపెచ్చు వాళ్లే తగులబెట్టుకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న ముప్పాళ్లను అప్పట్లో గాంధీజీ సందర్శించి రెండ్రోజులు ఉన్నారని. జిల్లాలోనే ఆదర్శమైన గ్రామంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమన్నా రు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పుణ్యామా అని వినుకొండ నియోజకవర్గాన్ని గంజాయి మయం చేశారని, ఇప్పుడు హింసాగ్ని రేపుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు జీవీ. పచ్చటి గ్రామాల్లో చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటున్నా రని మండిపడ్డారు. ఎమ్మెల్యే బొల్లా లాంటి స్వార్థపరులు గ్రామాల్లో ఉన్న ప్రశాంతతను చెడగొడుతున్నారని తెలిపారు. డీజీపీని మార్చినా ఇంకా కొందరు పోలీస్ అధికారుల్లో మార్పు లేదని.. ఇప్పటికైనా ఒళ్లు దగ్గర పెట్టుకుని పని చేయా లని హెచ్చరించారు. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. వైసీపీ కోరికలు, కలలు నెరవేరబోవని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని, తెలుగుదేశం కూటమి 155-160 సీట్లు గెలవబోతుం దని జోస్యం చెప్పారు. బూతులు, అవినీతి, కబ్జాలు భరించలేక 40 వేలకుపైగా మెజార్టీతో బొల్లాని ప్రజలుచిత్తు చిత్తుగా ఓడించబోతున్నారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవా లన్నారు. బొల్లాపల్లి మండలంతో పాటు వినుకొండ పట్టణంలో కూడా తెలుగుదేశా నికే మెజార్టీ రాబోతుందన్నారు. ముప్పాళ్లలో కారును తగుల బెట్టిన నిందితులను సాక్ష్యా ధారాలతో సహా కోర్టులో నిరూపించి శిక్ష పడేలా చేస్తామన్నారు. ఘటనపై విచారణ కూడా జరిపిస్తా మన్నారు. వీరితో పాటు ఎమ్మెల్యే బొల్లా కూడా జైలుకు పోవడం ఖాయమని.. ఆయన చేసిన అవినీతి చిట్టా మొత్తం సాక్ష్యాధారాలతో సహా తన వద్ద ఉన్నాయన్నారు జీవీ ఆంజనేయులు.

## జీ.వి ఆంజనేయులు నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చిన

### రాష్ట్ర మాదిగ సంఘాల జేఏసీ అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ



వినుకొండ,మే 9(ఆంధ్రపత్రిక): వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఎస్సీలకు చెందిన 27 పథకాలను రద్దు చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నికల్లో ఓడించాలని దళితులపై దాడు లు జరుగుతున్న వారికి అండగా నిలబడకుండా నేరస్తులకు కొమ్ము కాస్తూ దళితుల జీవితాలతో చెల గాట మాడుతున్న వైఎస్ జగన్ ఓడించి ఇంటికి పంపాలని పిలుపు నిచ్చారు.చంద్రబాబును ముఖ్య మం త్రిని చేస్తేనే దళితులకు రక్షణగా ఉంటుందని ఉద్యోగం ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు తెలు గుదేశం కూటమి గెలుపు పై మాదిగల తో పాటు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు గ్రామాల మండల స్థాయిలో ప్రచారం చేయాలని కోరారు. ఈనెల 13వ తారీఖున జరుగుతున్నటువంటి ఎన్నిక ల్లో వినుకొండ తెలుగుదేశం బిజెపి జనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ని అత్యధి ,క మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం కూటమికి మాదిగల మద్దతు ఉంటుందని తెలియజేశారు. చంద్రబాబు గెలుపే మాదిగల గెలుపుగా భావించి గెలుపే లక్ష్యంగా మాదిగలు అన్ని వర్గాల ప్రజలు పని చేయాలి అని ఈ సందర్భంగా కోరారు.ఇంకా ఈ సమావేశంలో వేజండ్ల సుబ్బారా వు, నవ్య మాదిగ చర్మకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు, బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు

## చీరాల డిఎస్పీపై అధికారులకు ఫిర్యాదు

### కరణం బలరాం అనుచరుడుగా డిఎస్పి



బాపట్ల,మే 9 (ఆంధ్రపత్రిక): చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ వైసిపి కార్యకర్తగా,చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం అనుచరుడిగా కొనసాగుతూ చీరాల ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చీరాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ గురువారం ఎన్నికల పరిశీలికులు పరిమిల్ సింగ్ కు చీరాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో కరణం వెంకటేష్ ప్రధాన అనుచరుడు బేతపూడి ప్రసాద్ వలన ఏటువంటి చిన్న పొరపాటు జరిగిన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన జరుగుతాయని జరిగే పరిణామాలకు తమ బాధ్యత ఏమాత్రం ఉండబోదని క ఆమంచి కృష్ణమోహన్ హెచ్చరించారు. కరణం బలరాం అద్దంకి నియోజకవర్గంలో ఉన్న సమయంలో అద్దంకి సీఐగా వ్యవహరించిన బేతపూడి ప్రసాద్ 2019 ఎన్నికలలో కూడా చీరాలలో సిఐగా చేసి, 2024 ఎన్నికలలో డిఎస్పీగా పదోన్నతి రావడంతో కరణం బలరాం బేతపూడి ప్రసాద్ ను తీసుకొని వచ్చి ప్రశాంతంగా ఉండే పల్లెలలో అల్లర్లు సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారు అన్నారు.

కరణం బలరాం ప్రధాన అనుచరుడు కటారివారిపాలెం కు చెందిన పామంజి నరసింహారావు అనే వ్యక్తి వద్ద నుంచి స్థలం కొనుగోలు చేయగా ముందుగా 23 లక్షల నగదు బ్యాంకు ద్వారా వారి ఖాతాలకు జమ చేశారని,స్థలం అమ్మిన వ్యక్తులు బ్యాంకుకు వెళ్లి విడతల వారీగా నగదు తీసుకువచ్చి ఇంట్లో పెట్టుకోగా సమాచారం ఉన్న కరణం బలరాం ఆయన అనుచరుడైన బేతపూడి ప్రసాద్ ద్వారా కాటన్ సెర్చ్ నిర్వహించి అన్ని ఆధారాలు ఉన్న డబ్బును స్వాధీనం చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. బ్యాంకు ద్వారా డ్రా చేసిన నగదు స్లిప్పులతో సహా చూపించినప్పటికీ అక్రమంగా దాచారని నెపంతో పోలీసులు డబ్బులు స్వాధీనం చేసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు.

ఇప్పటికే చీరాల డిఎస్పీ బేతపూడి ప్రసాదు పై కేంద్ర ,రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఎన్నికల పరిశీలికులు పరిమిల్ సింగ్, పోలీస్ పరిశీలికులు అయ్యప్పన్ కు రాతపూర్వకంగా నేరుగా ఫిర్యాదు చేశానని తక్షణమే స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ పై చర్యలు తీసుకొని నేపథ్యంలో చీరాలలో జరిగే డి.ఎస్.పి ఆకృత్యాలకు ఎందరో పేదలు అక్రమ కేసులకు బలువుతారు అని చెప్పారు.

డిఎస్పి ప్రసాద్ వలన ఎటువంటి చిన్న ఇబ్బంది కలిగిన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతాయని జరిగే పరిణామాల కు తమకు ఎటువంటి సంబంధం లేదని ప్రజలు తిరగబడి సంబంధిత బలరాం అనుచరుడుని చెట్టుకు కట్టేసి పోలీసులకు అప్పగిస్తారని హెచ్చరించారు.

## సామాజిక శాస్త్రాల అధ్యయనంతో అభ్యుదయ నవభారతం



బాపట్ల,మే 9 (ఆంధ్రపత్రిక): గత పదేళ్లుగా సంక్లిష్ట సమస్యాత్మక భారతదేశాన్ని దర్శించగా ఒక ఉన్నత అభ్యుదయ నవభారతం రూపకల్పన కావాలని ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర అన్నారు. ఊరూరా జన విజ్ఞానం ఆధ్వర్యంలో బాపట్ల మండలం వెదుళ్ళపల్లి చైతన్య భవన్లో గత పదేళ్ల కేంద్రం లోని ఎన్డీఏ ప్రభుత్వ పాలన పై గురువారం విమర్శనాత్మక సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ యావత్ భారత్ ప్రజలు ,రాజకీయ చైతన్యంతో ప్రజాస్వామ్య పరిరక్షణ తమ ఓటు హక్కు అనే వజ్రాయంతో వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత 2024 ఎన్నికల్లో పంచ ప్రమాదాలైన ధనం ,క్విడ్ ప్రో ,ఎలక్ట్రోల్ బాండ్స్ విధానాలు మతం ఓటు బ్యాంకు రాజకీయాల్లో మతాన్ని ,కుల నిర్మూలనకే దేశం కదలాలని మద్యం నేరస్థ రాజకీయాలు పెరిగిపోయాయని కోట వెంకటేశ్వరరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలు ప్రజాస్వామ్యం ,లౌకికవాదం సమసమాజ భావన, ఫెడరలిజం వంటివి రక్షించుకోవాలి ప్రజల నిజమైన సమస్యలు పరిష్కరించబడాలని కోరారు. భారతదేశంలో స్థాయిలో ఎన్నికల దానంపై పునఃసమీక్ష జరగాలి ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో నిమ్మల రత్తయ్య, మిరియాల సుబ్బారావు, రాగాల కార్తీక్, ఆసోది శంకర్ , మహమ్మద్ ఖాజా , లోకేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు మొబైల్ ఫోన్ లు పంపిణీ



బాపట్ల,మే 9 (ఆంధ్రపత్రిక): కొత్తగా విధుల్లో చేరిన ఆశా వర్కర్లకు కొత్త మొబైల్ ఫోన్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్.విజయమ్మ పంపిణి చేశారు.గురువారం బాపట్ల డీ ఆంధ్ర హెచ్ ఏం ఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఆశా యాప్ ద్వారా నిర్దేశించిన పనులను వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఓ డీ టీ టీ డాక్టర్ టీ.వెంకటేశ్వర్లు,డీ సీ ఏం సుజాత పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ రోడ్ షో కు పోటెత్తిన

# ప్రభం'జనం'

విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ,తూర్పు అభ్యర్థి గద్దె రామ్మోహన్, సెంట్రల్ అభ్యర్థి బొండా ఉమామహేశ్వర రావులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తాను పెంచి పోషించిన విజయవాడ పశ్చిమ మాజీ జనసేన నాయకులు పోతిన మహేష్ తనకు సీటు రాలేదని తనపై విమర్శలు చేస్తున్నారని అయితే ఆయనను తాను క్షమిస్తున్నానని ప్రకటించారు. సినిమా తనకు కోట్ల రూపాయలు డబ్బులు ఇచ్చినా తనకు సంతృప్తి లేదని, ప్రజల సేవ చేయడంలోనే తనకు సంతృప్తిని ఆయన అన్నారు. విజయవాడ కొండలపై ఉన్న ప్రజల కోసం తగిన ప్రణాళికలను అమలుచేస్తామని చెప్పారు. జగన్ ప్రజలను నమ్మించి వంచించాడని విమర్శించారు. జగన్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇసుక దోపిడీ తో జగన్ ప్రజల డబ్బు దోచేశారని విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా జగన్ ప్రభుత్వం స్పందించడం లేదని ,అదే జగన్ కు చిన్న గులకరాయి తగిలితే పోలీసులు పెద్ద ఎత్తున కదిలారని విమర్శించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ చాలా బలంగా ఉండాలని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తామని, కూటమి నాయకులు దీనికి బాధ్యత వహించాలని చెప్పారు. ఎన్డీఏ పాలనలో ముస్లిం మైనార్టీలకు ఎలాంటి అపకారం జరగదని స్పష్టం చేశారు. ముస్లిం మైనార్టీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు కూటమి రూపొందించడం జరిగిందన్నారు. మార్పు కావాలనే ప్రజలు ఎన్డీఏ కూటమికి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ఈ సభలో కేశినేని చిన్ని, సుజనా చౌదరి ,గద్దె రామ్మోహన్, వంగవీటి రాధాకృష్ణ, జలీల్ ఖాన్ ,ఎంఎస్ బేగ్ ,అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

## మరో మూడు రోజులు వర్షాలు..

**విశాఖపట్నం,మే 9 (ఆంధ్రపత్రిక):** ఈశాన్య రాజస్థాన్ నుండి దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక వరకు ఉన్న ద్రోణి ఇప్పుడు మధ్య మహారాష్ట్ర నుంచి కర్ణాటక వద్ద ఆవర్తనం మీదుగా సముద్ర మట్టానికి సగటున 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ హెచ్చరించింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించింది.

## పథకాలకు బ్రేక్

**విజయవాడ, మే 9 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు సంబంధించి డబ్బుల జమపై ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు పూర్తైన తర్వాతే డబ్బులను లబ్దిదారులకు జమ చేయాలని స్పష్టం చేసింది. మే 13న పోలింగ్ తర్వాత డబ్బులు జమ చేసేలా మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపింది. ఎన్నికల కోడ్ కంటే ముందుగానే పలు పథకాలకు సీఎం జగన్ బటన్ నొక్కారని ఈసీ పేర్కొంది. దీనిపై ఇటీవల ఏపీ ప్రభుత్వం ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేయగా.. ఆ వినతిని తిరస్కరించింది. 'సంక్షేమ పథకాల నగదు డీబీటీతో వెంటనే లబ్దిదారుల ఖాతాలకు చేరుతున్నా నిధుల జమ ఎందుకు ఆలస్యమైంది. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ప్రచారం ముగిశాక జమ చేసే యత్నం జరుగుతోంది. పోలింగ్‌కు 2 రోజుల ముందు లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తే అది ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అవుతుంది. ఎన్నికలు పూర్తయ్యాకే ఆ నిధులు జమ చేయాలి.' అని ఈసీ తెలిపింది. డబ్బులకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఈసీ లేఖ రాసింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే బటన్ నొక్కి వివిధ పథకాలకు నిధులు విడుదల చేశారన్న ఈసీ.. 2 రోజుల్లో లబ్దిదారుల ఖాతాలకు వెళ్లాల్సిన నిధులు ఇప్పటివరకూ పూర్తి స్థాయిలో చేరలేదని పేర్కొంది. ఈ జాప్యంపై వివరణతో కూడిన నివేదికను ఈ నెల 10లోపు ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ క్రమంలో మొత్తం 6 పథకాలకు సంబంధించి సీఎం జగన్ ఎప్పుడెప్పుడు బటన్ నొక్కారనే విషయంపై లేఖలో ప్రస్తావించిన ఈసీ.. మొత్తంగా రూ.14,165 కోట్లకు సంబంధించి నిధులు విడుదలకు బటన్ నొక్కారని తెలిపింది. అయితే, ప్రచారం పూర్తయిన తర్వాత పోలింగ్‌కు ముందు 11,12 తేదీల్లో నిధుల విడుదలయ్యేలా చూశారన్న సమాచారం తమకు ఉందని లేఖలో వెల్లడించింది. ఈసీ తాజా ఆదేశాలతో పోలింగ్ తర్వాతే లబ్దిదారుల ఖాతాల్లో లబ్దిదారుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. మరోవైపు, నగదు జమ చేయకుండా.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టులో విచారణ సాగింది. వైఎస్సార్ ఆసరా, జగనన్న చేయూత లబ్దిదారులకు నగదు జమ చేయకుండా ఈసీ ఆదేశాలు ఇచ్చినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, దీనిపై స్పందించిన ఈసీ పోలింగ్ తేదీ తర్వాతే నగదు లబ్దిదారుల ఖాతాకు జమ చేయాలని కోర్టుకు తెలిపింది. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు వైసీపీ అధినేత జగన్ చేస్తున్న ప్రయత్నాలకు కేంద్ర ఎన్నికల సంఘం చెక్ పెట్టింది. సంక్షేమ పథకాల పేరుతో పోలింగ్‌కు 2 రోజుల ముందు డబ్బులు పంపిణీ చేయాలనే ప్రయత్నాలను తిప్పికొట్టింది. సంక్షేమ పథకాల సొమ్ముల చెల్లింపునకు కేంద్ర ఎన్నికల సంఘం నో చెప్పింది. పథకాలకు ఎన్నికలు ముగిసే వరకు నిధులు విడుదల చేయడానికి వీల్లేదని స్పష్టం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం సర్క్యులర్ జారీ చేసింది.

## సీఎం జగన్ విదేశీ పర్యటన వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

సీబీఐ షాక్ ఇచ్చింది. యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఈ నెల17 నుంచి జూన్ 1 వరకూ యూకే వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. కుటుంబంతో జెరూసలేం, లండన్, స్విట్జర్లాండ్ వెళ్లాల్సి ఉందన్నారు. లండన్‌లో కుమార్తెలు ఉండడంతో వారితో ఉండేందుకు విదేశాలకు వెళుతున్నారని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. అక్రమాస్థుల కేసులో విచారణ జరుగుతోందని.. అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. ఈ దశలో విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ తరుపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. గతంలో కూడా విదేశీ పర్యటనకు సీబీఐ కోర్ట్ అనుమతించిందని తెలిపారు. ఇరు వాదనలు పూర్తయ్యాయి. ఈ కేసులో తీర్పును ఈ నెల 14కు సీబీఐ కోర్ట్ వాయిదా వేసింది.

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఈసి ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

11వ తేదీ సాయంత్రంతో ప్రచారం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలకు 48 గంటల ముందు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఏపీలో పలు జిల్లాల్లో సున్నితమైన ప్రాంతాలు ఉన్నాయని.. అలాంటి చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సీఈసీ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎండదెబ్బ తగలకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఈసీ రాజీవ్‌కుమార్ సూచించారు. ఈనెల 13న నాలుగవ దశలో ఎన్నికల జరిగే రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజకుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 14 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల ఏర్పాట్లపై కేంద్ర పరిశీలకులు, ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు రాజీవ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. నాల్గవ దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తదితర 14 రాష్ట్రాలతో పాటు పలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈనెల 13 న ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. అయితే వీటన్నింటిలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలను ఎంతో సున్నితమైనవిగా ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ విషయంలో ఎన్నికల యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. మే 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ముందు 48 గంటలు ఎంతో కీలకమైనవన్నారు. 24 గంటలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని.. హింసకు ఏ మాత్రం అవకాశం లేకుండా శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారు. ప్రత్యేకించి నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ప్రభావితంచేసే నగదు, ఇతర ఉచితాల పంపిణీపై గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి సాధారణ, పోలీస్, వ్యయ పరిశీలకులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. నాలుగో దశ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధప్రదేశ్ అత్యంత సునిశితమైన రాష్ట్రంగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రత్యేకించి కొన్ని జిల్లాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించడమైందని, ముఖ్యంగా ప్రత్యేక పరిశీలకులు ఆయా జిల్లాలో తరచుగా పర్యటిస్తూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తమకు నేరుగా తెలియపర్చాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు, వడగాల్పులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఏమాత్రము ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లు అన్ని షామియానాలతో కవర్ అయ్యేలా చూడాలని, ఓటర్లు కూర్చునేందుకు క్యూలైన్లలో బెంచ్‌లను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి త్రాగునీరు, ఓ.ఆర్.ఎస్, ప్రథమ చికిత్స సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఓటు వేయడం సామాజిక బాధ్యత అనే విషయాన్ని ఎస్.ఎం.ఎస్., షోషల్ మీడియా ద్వారా ఓటర్లను చైతన్య పరుస్తూ ఓటింగ్ శాతాన్ని పెద్ద ఎత్తున పెంచాలని ఆదేశించారు.

# గెలిపించండి తోడుగా ఉంటా..

(మొదటిపేజీ తరువాయి)

గెలిస్తేనే సంక్షేమం సాగుతుందన్నారు. కళ్యాణదుర్గంలో సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రూ.14, 165 కోట్ల చెల్లింపులకు ఈసీ బ్రేక్ వేసిందని.. టీడీపీ, బీజేపీ, జనసేన కుట్రతో పేదలకు నష్టం జరుగుతోందని దుయ్యబట్టారు. రైతులు, విద్యార్థులు, మహిళలకు డబ్బులు చేరకుండా కుట్ర చేయడంతో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించకుండా మోకాలడ్డు పెట్టిందని మండిపడ్డారు. ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం పథకాల చెల్లింపులకు ఈసీ నిరాకరించిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా చేసిందని సీఎం జగన్ తెలిపారు. తెలంగాణలో అనుమతిచ్చి ఏపీలో అనుమతివ్వలేదని గుర్తు చేశారు. 2019 పసుపు కుంకుమకి అనుమతిచ్చిన ఈసీ.. ఇప్పుడు నిరాకరించిన విషయాన్ని ప్రస్తావించారు. కూటమి ఒత్తిడి, ఫిర్యాదులతో ఈసీ నిరాకరించినట్లు విమర్శించారు. వైఎస్సార్ కళ్యాణమస్తు పథకం చెల్లింపులకు ఈసీ అడ్డు చెప్పిందని, ఐదేళ్ల నుంచి అమల్లో ఉన్న పథకాల చెల్లింపులకు నిరాకరించినట్లు పేర్కొన్నారు. ఈసీ నియమించిన స్క్రీనింగ్ కమిటీ సిఫార్సు చేసినా నిరాకరించిందని తెలిపారు. కూటమి కుట్ర రైతులు, విద్యార్థులు, మహిళలకు శాపంగా మారిందని మండిపడ్డారు. చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని.. పొరపాటున బాబుకు ఓటస్తే.. పథకాలు ముగింపేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వే కోడూరు రోడ్డులో ప్రచార సభలో మాట్లాడుతూ చంద్రబాబు.. మోదీ, అమిత్‌షాను తీసుకొచ్చి సభలు పెట్టించారు. ప్రత్యేక హోదా హామీ వస్తుందేమోనని ప్రజలు ఎదురుచూశారు.. వాళ్లు ప్రత్యేక హోదా హామీ ఇవ్వకుండా.. విమర్శించి వెళ్లిపోయారని అంటూ సీఎం జగన్ మండిపడ్డారు. గతంలో ఇదే కూటమి ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చారా?. చంద్రబాబు కూటమి.. పెత్తందార్ల కూటమి. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొస్తే.. వ్యతిరేకించారు. పెత్తందార్ల పిల్లలు మాత్రమే ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలా? 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చాం. 2 లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. అక్క చెల్లెమ్మలకు నేరుగా రూ.2 లక్షల 70 వేల కోట్లు అందించాం' అని సీఎం వివరించారు. గతంలో ఎప్పుడైనా ఇంత మంచి జరిగిందా?. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చాం.

ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, సబ్జెక్ట్ టీచర్లు. ప్రభుత్వ స్కూళ్లలో 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన. పిల్లల చదువు కోసం తల్లులను పోత్సహిస్తూ అమ్మఒడి. విద్యారంగంలో జరిగిన విప్లవాలు.. గతంలో ఎప్పుడైనా జరిగా యా?. మహిళా సాధికారతకు అర్థం చెప్తూ అక్క చెల్లెమ్మలకు తోడు గా ఉన్నాం. మొదటిసారి మేనిఫెస్టో అనే పదానికి విశ్వసనీయత తీసుకొచ్చాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. రాజంపేటలో అక్కచెల్లె మ్మల పేరిట 4వేల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, ఇళ్ల నిర్మాణం.. చేపట్టామని అన్నాడు. మరో 4 రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోతోంది.

జరగబోయే ఈ ఎన్నికలు పథకాల కొనసాగింపును నిర్ణయించేవి.. మీ జగన్ తీసుకొచ్చినన్ని పథకాలు గతంలో ఎప్పుడైనా ఉన్నాయా? ఈ తరహాలో పేదవాడి మీద ధ్యాస పెట్టిన ప్రభు త్వం గతంలో చూశారా?ప్రత్యేకహోదాను అమ్మేశారు, పెత్తందార్ల కూటమిని వ్యతిరేకించండి..చంద్రబాబు ఎక్కడికి వెళ్తే అక్కడ దాన్ని జిల్లా కేంద్రం చేస్తా అంటున్నాడు.

రాజంపేట, మదనపల్లి, రాయచోటిలను జిల్లా కేంద్రం చేస్తానంటున్నాడు నమ్ముతారా అని ప్రశ్నించారు. రాజంపేటలో పింఛా డ్యాం ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేశాం. అన్నమయ్య ప్రాజెక్ట్, గాలేరు-నగరి కాల్వ పనులు పూర్తి చేయాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి. రాజం పేట కేంద్రంగా అన్నమయ్య కాలేజ్‌ను యూనివర్శిటీగా తీర్చిదిద్దాం. మీ బిడ్డ తీసుకున్న నిర్ణయం రాజంపేట చరిత్రలో నిలిచిపోతుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత రాజంపేటలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### జీవితాలు మార్చేందుకే

# సూపర్ సిక్స్

(మొదటిపేజీ తరువాయి)

సూపర్ సిక్స్ తెచ్చామన్నారు. డ్వాక్రా సంఘాలు పెట్టింది నేనే.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత కూటమిదేనని భరోసా ఇచ్చారు. తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నెలలోగా నీరిచ్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. బకాయిలతో కలిపి జులైలో రూ.7వేలు పింఛను ఇస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర తెదేపాకు కంచుకోట. ఈ ప్రాంతమంటే ప్రత్యేక అభిమానం. బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చింది ఎంత.. జగన్ తిన్నదెంత? ఆయన చెప్పినవన్నీ అబద్ధాలే.. ఎప్పుడూ నిజం మాట్లాడరు. వంద సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చిన పార్టీ తెదేపా. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు ఎందుకు పెంచారో చెప్పాలి? మీ భూములు, ఆస్తులపై ఎవరి ఫొటో ఉండాలి. భూ పత్రాలపై రాజముద్ర కావాలా.. జగన్ ఫొటో కావాలా? వైకాపాను ఓడిస్తే తప్ప మీ భూములకు భద్రత ఉండదు. సంక్షేమ కార్యక్రమాలు ఏమీ నిలిచిపోవు... మరింత పెంచుతాం. వచ్చే ఐదేళ్లు అద్భుతంగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా. మేం వచ్చాక తొలి సంతకం మెగా డీఎస్సీపైనే. చీపురుపల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేసే బాధ్యత నాది. ఎప్పుడూ రైతు సంక్షేమాన్ని పట్టించుకునే పార్టీ మాది. అప్పు తెచ్చి బటన్ నొక్కడం జగన్ పని.. సంపద సృష్టించి పేదలకు పంచడం నా పని. రేపటి కురుక్షేత్ర యుద్ధంలో ధర్మం గెలవాలి. మీ జీవితాలు,మీ పిల్లల జీవితాలు మార్చే ఆయుధం ఓటు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## కూటమి చేప్పేది దుష్ప్రచారం

**అమరావతి, మే 9 (ఆంధ్రపత్రిక):**మంచి జరిగిందంటేనే ఓటేయమని సీఎం జగన్ ధైర్యంగా చెప్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఐదేళ్లలో ఏం చేశామో ఎప్పటికప్పుడు చెప్తూనే ఉన్నామన్నారు. నాలుగు రోజుల్లో ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు. రాష్ట్రాభివృద్ధిపై ప్రతిపక్షాలకు అవగాహన లేదు. అభివృద్ధి జరగలేదని చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పౌర సేవలందిస్తున్నాం. రెండేళ్లు కరోనా సంక్షోభం ఉన్నా సంక్షేమ పథకాలు ఆపలేదు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, మార్పు వాళ్లకు కనిపించడం లేదు. ప్రతి సచివాలయం పరిధిలోనూ రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల మేర సంక్షేమం అందింది' అని సజ్జల వివరించారు. బాబు హయాంలో డ్వాక్రా రుణాలు రద్దు చేయలేదు.. సున్నా వడ్డీ ఆపేశారు. పేదల కుటుంబాలు బాగుపడేలా సంక్షేమ పథకాలు అందించాం. 16 లక్షల మంది మహిళలకు చేయూత పథకం ద్వారా సాయం అందించాం. మహిళలకు రూ.75 వేలతో చేయూత కల్పించాం. పేదలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా ప్రభుత్వం అండగా నిలిచింది. మహిళల పేరు మీదే 31 లక్షల ఇళ్ల పట్టాలు అందించాం. కియాను మించిన పరిశమలు చాలా వచ్చాయి. ఇంకా వస్తూనే ఉన్నాయి. దేశ జీడీపీలో ఏపీ వాటా 4.82 శాతానికి పెరగడం అభివృద్ధి కాదా?' అంటూ సజ్జల ప్రశ్నించారు.

## భాజపా అసత్య ప్రచారాలు చేస్తోంది

**రాయబరేలీ, మే 9:** తమ పార్టీ మేనిఫెస్టోపై భాజపా అసత్య ప్రచారాలు చేస్తోందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంకా గాంధీ ఆరోపించారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి కూడా పదవీ గౌరవాన్ని మరిచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఉత్తరప్రదేశ్లోని రాయబరేలీ నుంచి పోటీ చేస్తున్న రాహుల్‌కు మద్దతుగా అక్కడ ప్రచారం నిర్వహించిన ప్రియాంక.. వాస్తవ సమస్యల నుంచి ప్రజల దృష్టి మరలించేందుకు భాజపా నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. 'ఎన్నికల సమయంలో పెట్టే టీవీ చర్చల్లో పాల్గొనే భాజపా నేతలు వాస్తవ సమస్యలను పక్కనపెట్టి మతపరమైన అంశాలను లేవనెత్తుతారు. మీ సంపదను కాంగ్రెస్ లాక్కుంటుందని చెబుతారు. ఎక్స్-రే మిషిన్లను తీసుకువచ్చి తనిఖీలు చేస్తారని, మీ నగదును తీసుకుపోతారని ప్రచారం చేస్తున్నారు. అత్యున్నత పదవిలో ఉన్న ప్రధాని మోదీ కూడా అదేవిధంగా వ్యవహరిస్తున్నారు. మనసుకి ఏది తోస్తే అది మాట్లాడుతున్నారు. అసలు ప్రశ్నలు లేవనెత్తనీయరు. ఎందుకంటే, గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు' అని ప్రియాంకాగాంధీ ఆరోపించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్లధనం వెనక్కి తెస్తామని, అందులో నుంచి ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షల చొప్పున వేస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పేద ప్రజల కోసం ఏ ఒక్క పథకమూ లేదని.. అన్ని విధానాలు బిలియనీర్ల కోసమే కేంద్రప్రభుత్వం రూపొందిస్తోందని ప్రియాంకాగాంధీ ఆరోపించారు. విపక్షాల కూటమి 'ఇండియా' అధికారంలోకి వస్తే రైతు రుణాల మాఫీ కోసం ఓ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులను జీఎస్టీ నుంచి మినహాయిస్తామని అన్నారు.

## న్యాయం కోసమే నిలబడ్డా..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. హత్యలు చేయడానికే అధికారం వాడుకుంటున్నారు. అవినాష్ నిందితుడని సీబీఐ చేసిన ఆరోపణల ప్రకారమే మాట్లాడుతున్నాం. కాల్ రికార్డ్స్, గూగుల్ మ్యాప్స్ వంటి ఆధారాలన్నీ ఉన్నాయి. బాబాయిని చంపిన హంతకులనే సీఎం కాపాడుతున్నారు. జగన్‌కు అధికారమిచ్చింది ఆయన్ను కాపాడటానికేనా? అని ప్రశ్నించారు. ఒకప్పుడు అన్న కోసం పాదయాత్ర చేశా... ఇప్పుడు న్యాయం కోసం నిలబడ్డా. న్యాయం గెలుస్తుందా? నేరం గెలుస్తుందా? అని ప్రపంచమంతా చూస్తోంది. కడప ప్రజలు న్యాయాన్ని గెలిపించాలని కోరుతున్నా అని షర్మిల అన్నారు. తన తండ్రిని దారుణంగా హతమార్చారని మాజీ మంత్రి వివేకా కుమార్తె సునీత అన్నారు. న్యాయం కోసం పోరాడుతున్నామని చెప్పారు. ఈ పోరాటంలో కోర్టు తీర్పు చాలా ఆలస్యం కావొచ్చన్నారు. ప్రజా తీర్పు పెద్దదని.. దానికోసం షర్మిల ఎంపీగా పోటీ చేస్తున్నారని చెప్పారు. 'వైఎస్ అవినాష్‌రెడ్డి రేపో మాపో జైలుకు పోతారు. జైలుకు పోయేవారు కాదు. జనాల్లో ఉండేవాళ్లు రావాలి. షర్మిలను గెలిపించి వివేకా ఆత్మకు శాంతి కలిగించండి' అని సునీత కోరారు.

### చిరంజీవికి పద్మవిభూషణ్

# పురస్కారం



**న్యూఢిల్లీ, మే 9:**మెగాస్టార్ చిరంజీవి దేశంలోని రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అందుకు న్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డును చిరంజీవికి అందించారు. చిరంజీవితో పాటుగా పలువురు పద్మ అవార్డులు అందుకున్నారు. కళారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ, కుమారుడు రామ్ చరణ్, కోడలు ఉపాసన పాల్గొన్నారు. ఈ ఏడాది కేంద్రం ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది. 1978లో సినీ కెరీర్ ప్రారంభించిన చిరంజీవి స్వయం కృషితో అలుపెరగకుండా సినిమాలు చేస్తూ.. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. సినిమాలే కాకుండా సామాజికంగా ఎన్నో సేవలు చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చిరంజీవిని పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే.రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉపరాష్ట్రపతి, పలువు కేంద్రమంత్రులతో పాటు అధికారులు హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశేష కృషి సేవలందించిన వారిని పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందించారు. అసాధారణమైన విశిష్ట సేవ కు పద్మవిభూషణ్, ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు పద్మభూషణ్, విశిష్ట సేవలకు పద్మశ్రీ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డు గ్రహీతల్లో 30 మంది మహిళలు ఉండటం విశేషం. అక్కినేని నాగేశ్వర్‌రావు తర్వాత టాలీవుడ్‌లో ఈ అవార్డు అందుకోనున్న రెండవ నటుడు చిరంజీవి కావడం విశేషం.

## బీజేపీతోనే అభివృద్ధి

**భువనగిరి, మే 9 (ఆంధ్రపత్రిక):**రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు.. మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు. వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు. ఆ పార్టీ 70 ఏళ్లుగా అయోధ్య విషయాన్ని పక్కన పెట్టిందని విమర్శించారు. నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న ఎన్నికలివి. కుటుంబ అభివృద్ధి- దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఎన్నికలు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా మొత్తం 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తాం. తెలంగాణలో గత ఎన్నికల్లో 4 లోక్‌సభ సీట్లు గెలిచాం. ఈసారి 10కి పైగా గెలుస్తాం. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్కోర్‌తో దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుంది. అబద్దాలతో ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని అన్నారు. మోదీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని అవాస్తవాలు చెబుతున్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు నష్టం వాటిల్లుతుంది. వాటిని రద్దు చేసి మరింత పటిష్టంగా ఉన్న రిజర్వేషన్లను అమలు చేస్తామని అన్నారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేశాం. ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని మోదీ పరిసమాప్తం చేశారు. దేశాన్ని సురక్షితంగా ఉంచారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ మధ్య త్రికోణ బంధం ఉంది. మూడు పార్టీలు హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించవు. రద్దు చేసిన ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించేందుకు యత్నిస్తున్నారు. భువనగిరి టెక్స్‌టైల్ పరిశ్రమల కోసం మోదీ కృషి చేశారు. రూ.1500 కోట్లతో జాతీయ టెక్స్‌టైల్ విధానం అమల్లోకి తెచ్చాం. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు జాతీయ రహదారి నిర్మించాం. జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వే లైన్ల ఆధునికీకరణ చేపట్టాం. కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నాం. భారాస ప్రభుత్వ హయాంలో కుటుంబం మాత్రమే బాగుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంగా వాడుకుంటోంది అని అమిత్‌షా విమర్శించారు.

## రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు. గొప్ప మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారు. క్రమంగా అన్నింటినీ ప్రైవేటు పరం చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలనేది భాజపా ఆలోచన. మోదీ పదేళ్లలో విమానాశ్రయాలు, పోర్టులు, భారీ పరిశ్రమలు విక్రయించారు. భాజపా కుట్రలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోంది. మోదీ పాలనలో కేవలం 2శాతం ఉన్న బిలియనీర్ల చేతిలోకి దేశ సంపద అంతా వెళ్తోంది. బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. దేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించేందుకు గొప్ప పథకాన్ని రూపొందించాం. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక.. నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరును ఎంపిక చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం. విద్య, వైద్యం తదితర కుటుంబ ఖర్చుల కోసం వారికి ప్రతి నెలా రూ.8,500 వారి ఖాతాలో జమ అవుతాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ క్రమంలో పూర్తి ఆధిపత్యం సాధించి బీజేపీ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని మార్చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.అట్టడుగు వర్గాలకు రక్షణ రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగం రాయడం కంటే ముం దు పేదలకు హక్కులు లేవని చెప్పారు. సామాన్యుల గొంతుక భారత రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఎంతో శ్రమించి రాశారని తెలిపారు. కాంగ్రెస్ లక్ష్యం ఒక్కటే రాజ్యాంగాన్ని రక్షించడమేనని చెప్పారు. ఖర్గే, రేవంత్, తాను రాజ్యాంగాన్ని కాపాడాటం కోసం శ్రమిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పెట్టుబడి దారు వ్యవస్థను పెంచి పోశిస్తున్నారని చెప్పారు. 2 శాతం ఉన్న ధనవంతుల చేతిలో దేశ సంపద మొత్తం ఉందన్నారు.దేశంలో 20 మంది బడా వ్యాపారుల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు మార్చడం కోసమే సర్కార్ ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని ఎత్తేయాలని చూస్తుంటే తాము 50శాతం పరిమితి ఎత్తివేయాలని చూస్తున్నామని అన్నారు. ఏ శక్తి రాజ్యాంగాన్ని మార్చలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తామని తెలిపారు. నర్సాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఇన్ చార్జి దీప దాస్ మున్షి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. జనజాతర బహిరంగ సభ వేదికగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఓ రేంజ్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు.

# పోలింగ్ రోజున రాష్ట్రంలోని మహిళలందరూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు: యార్లగడ్డ సుచిత్ర



**విజయవాడ, ఏప్రిల్ 9 (ఆంధ్రపత్రిక) :** జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఈ నెల 13వ తారీఖున జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి చంద్రబాబు ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని, జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే మొట్టమొదటిగా ప్రజావేదిక కూల్చడంతో మొదలుపెట్టిన విధ్వంసం, ఇసుక, అన్న క్యాంటీన్, మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు, రాజధాని రైతులపై కేసులు, ఎస్సీ ఎస్టీ మహిళలపైనే అట్రాసిటీ కేసులు, మైనార్టీ కుటుంబాల ఆత్మహత్యలు, ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే మహిళలను ట్రాక్టర్లతో గుద్దించి చంపడం, ఇలా అనేక రకాలుగా రాష్ట్ర ప్రజలపై దాడులు చేస్తూ ఈ ఐదు సంవత్సరాల పాలన జగన్ రెడ్డి సాగించాడు అన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచాడని, చెత్త పై పన్నువేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే జగన్ రెడ్డి ఒక్కడే అన్నారు. రాష్ట్రంలోని యువత ఉద్యోగాలు లేవు కానీ రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ గంజాయి, డ్రగ్స్ విపరీతంగా చలామణి అవుతున్నాయని, దీనివల్ల యువత పక్కదారి పట్టారన్నారు. జగన్ రెడ్డి తన సొంత బ్రాండ్ (కల్తీ మద్యం) ప్రభుత్వమే అమ్మిస్తూ మహిళల మెడలో పుస్తెలు తెంచుతున్నాడు అన్నారు. జగన్ రెడ్డి చీకటి జిఓ ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకు వచ్చిప్రజల ఆస్తులు దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని, ఇది చాలా ప్రమాదకరమైన జిఓ అని, మన ఆస్తులు మన చేతులో లేకుండా జగన్ రెడ్డి తాబేదారుల కబందహస్తలలోకి వెళ్లిపోతాయని, దీని పై ప్రజలు అందరు అప్రమత్తం గా ఉండాలన్నారు. చంద్రబాబు తిరిగి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు బాగుపడతాయని, చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాబోయే రోజుల్లో ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా.... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... కుటుంబంలో ఎంతమందికి చదువుకునే పిల్లలు ఉంటే వారికి సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం (తల్లికి వందనం) నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువతకు ప్రతి నెల 3000 రూ నిరుద్యోగ భృతి...ప్రతి రైతుకు పండించే పంటకు ఏడాదికి 20వేల ఆర్థిక సహాయం 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి స్త్రీ కి నెలకి 1500 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయంపింఛన్ నెలకు నాలుగు వేల రూపాయలు వాలంటీర్లకు పదివేల రూపాయలు జీతం ముస్లిం మహిళలకు షాదీ తోఫా కింద లక్ష రూపాయలు ఆర్థిక సహాయం హజ్ యాత్రకు వెళ్లే వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఇలాగ అనేక రకాల సంక్షేమ పథకాలు తో పాటు రాష్ట్రన్ని అభివృద్ధి చేస్తూ, మళ్ళీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే నాయకుడు చంద్రబాబు ఒక్కరే అన్నారు. కాబట్టి రాష్ట్రంలోని మహిళలు, రైతులు, యువత, వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు జీవితాలు బాగుపడాలంటే, ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. రాష్ట్రం లోని మహిళలకు చంద్రబాబు అందించే సంక్షేమ పథకాలు మహిళల జీవితాలలో వెలుగులు నింపుతాయి అన్నారు. పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగు మహిళలు భూక్య సౌజన్య, యద్లపల్లి నలిని పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ ధీరుడు.. స్వాతంత్ర్య సమరయోధుడు

**- ఓటర్లకు స్ఫూర్తిగా నిలిచిన 99 ఏళ్ల అడుసుమిల్లి వేణుగోపాలరావు**

**- ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్న సంకల్పానికి అడుసుమిల్లి నిదర్శనం**





**విజయవాడ, ఏప్రిల్ 9 (ఆంధ్రపత్రిక) :** ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటిచెప్పిన ధీరుడు.. స్వాతంత్ర్య సమరయోధుడు, 99 ఏళ్ల కురువృద్ధుడు అడుసుమిల్లి వేణుగోపాలరావు హెూం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో సత్యనారాయణ పురానికి చెందిన 99 ఏళ్ల వృద్ధుడు అడుసుమిల్లి వేణుగోపాలరావు, ఆయన సతీమణి 90 ఏళ్ల అడుసుమిల్లి హనుమారత్నం ఓటు హక్కును వినియోగించుకోవాలన్న ఉత్సాహం ఉన్నప్పటికీ బయటకు రాలేని పరిస్థితి. భారత ఎన్నికల సంఘం 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటివద్దనే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు కల్పించిందనే విషయాన్ని తెలుసుకొని ఆనందంతో జిల్లా ఎన్నికల అధికారికి స్థానిక రిటర్నింగ్ అధికారి ద్వారా హెూం ఓటింగ్ కోసం వారు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సీనియర్ సిటిజన్ దంపతులకు 85 ఏళ్లు పైబడినందున వారికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇంటివద్దే ఓటు వేసేందుకు (హెూం ఓటింగ్)కు వీలుకల్పించిందని.. దీంతో ఈ దంపతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఈ నెల 9వ తేదీన తమ ఇంటి వద్దే పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి సహకారంతో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ వృద్ధ దంపతులను స్ఫూర్తిగా తీసుకొని ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించి.. ఈ నెల 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ డిల్లీరావు పిలుపునిచ్చారు.

# విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## మీట్ ది ప్రెస్ లో సుజనా చౌదరి



**అమరావతి,ఏప్రిల్ 9 (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతానని బిజెపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుజనా చౌదరి పేర్కొన్నారు .ఇంతకాలం ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ఆయన అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్లో గురువారం సుజనా చౌదరి తో మీట్ ది ప్రెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుజనా చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా చేయటానికి తగిన ప్రణాళిక తన దగ్గర ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అధ్యయనం చేశానని, అన్ని వర్గాల ప్రజల స్థితిగతులు తనకు అవగాహన అయ్యాయని వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి తగిన ప్రణాళిక తన దగ్గర ఉందని సుజనా చౌదరి పేర్కొన్నారు. మత ప్రాతిపదికన, కులపాతి ప్రతిఘటన ఎవరు గెలుస్తారని అన్ని రాజకీయ పార్టీలు వస్తున్నాయని ఆయన అన్నారు. నియోజకవర్గంలో తిరిగాక తన మనసు కలిసి వేసిందని, కళ్ళు తెరుచుకున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ సంకల్పం కలిగిన పొలిటీషియన్లు ఇప్పుడు కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి దిశగా అమరావతి బ్లూ ప్రింట్ తయారు చేశారని ఆయన అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని కక్ష సాధింపు రాజకీయాలు ఇప్పుడు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పోలవరం రివర్స్ టెండర్రింగ్ చేసి ఆపేశారని ఆయన విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలో తాగునీటి వసతి కూడా కనిపించడం లేదని ఆయన అన్నారు. ఇక్కడ మంత్రిగా పనిచేసిన వ్యక్తికి సీఎం తర్వాత ఈ నియోజకవర్గంలో నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వలేదని అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆలస్యంగా వచ్చానని అయిన తనకున్న పరపతి పలుకుబడిన ఉపయోగించి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.. నా జీవనం మొత్తం ఉమ్మడి కృష్ణా జిల్లాలోనే ఉందని స్థానికత్వం గురించి మాట్లాడితే నేను స్థానికుడిని అయిపోతానని ఆయన అన్నారు మహానటి సావిత్రి కి మా తాత గారి ఇల్లు అమ్మారు ప్రకాశం బ్యారేజ్ కి ఇంజనీర్గా మా నాన్నగారు పని చేశారు.. ప్రజా అవసరాలు ఏవి కూడా పశ్చిమంలో సరిగా ఏర్పాటు చేయలేదు.. పశ్చిమంలో రూపురేఖలు మార్చేయడానికి కావలసిన ప్రణాళిక నా దగ్గర ఉంది.. కనకదుర్గమ్మ ఆలయం తిరుపతి స్థాయిలో అభివృద్ధి చేస్తా అని సుజనా చౌదరి పేర్కొన్నారు. కమలం గుర్తుకి సైకిల్ గుర్తుకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. అభ్యర్థుల అనుభవం చూడండి అభ్యర్థులను పోల్చుకొని చూడండి అని ఆయన ఓటర్లకు సూచించారు. పోలవరం 2019 నాటికి 79% పూర్తయిందని నాలాంటి ఇంజనీర్ కు ఇస్తే 24 నెలల్లో పూర్తయిపోయేదని ఆయన పేర్కొన్నారు. నాలెడ్జ్ లేకుండా సమాచారం మాత్రమే తీసుకొని పాలనకు వస్తే ఎలాగే జరుగుతుందని ఆయన అన్నారు. గంజాయి బ్లేడ్ బ్యాచుల నిర్మూలించడానికి పూర్తిస్థాయిలో కంకణం కట్టుకున్నట్లు సుజనా చౌదరి తెలిపారు. విజయవాడ వెస్ట్ నియోజకవర్గం అంటే ఒక గుర్తుగా, ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలని ఆదర్శంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.. స్పెషల్ కేటగిరి స్టేటస్ అనేది ఒక బ్రహ్మ పదార్థంలో చూపించినట్లు ఆయన తెలిపారు. మన ఏపీ 22 మంది ఎంపీలు ఏ రోజు రాష్ట్ర అభివృద్ధి గురించి పార్లమెంట్లో మాట్లాడలేదని ఆయన ఎద్దేవా వేశారు.. బిజెపి ఎంత చేసినా ఏ రోజు చెప్పుకునే ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. బిజెపి కాంగ్రెస్ కలిసే రాష్ట్ర విభజన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మద్రాసు నుంచి విడిపోయిన పరిస్థితులు పునరావతం కాకూడదని హైదరాబాదును పదేళ్ల ఉమ్మడి రాజధానిగా ప్రకటించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. చంద్రబాబు చెప్పాడని రాష్ట్ర విభజన జరగలేదు అనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు .చంద్రబాబు తనకు రాజకీయాల్లో అ ఆ లు నేర్పిన గురువేరని ఆయన అంగీకరించారు. నేను రాజకీయాల్లో నుంచి బయటకు వెళుతుంటే ఆపిన వ్యక్తి అరుణ్ జెట్లీ అని గుర్తు చేసుకున్నారు. తనమీద భారతదేశంలో గానీ ఎక్కడా కూడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ఆయన అన్నారు. తన రాజకీయ జీవితం టిడిపిలో మొదలైందని బిజెపిలోకి వచ్చాక బిజెపి సిద్ధాంతాలను ఆకర్షించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలను మోసం చేసే యాక్టుగా ఆయన అభివర్ణించారు. తన ఫోటోను ల్యాండ్ టైటిల్ ఆక్ట్ విషయంలో సోషల్ మీడియాలో పెట్టి యాంటీ సోషల్ మీడియా లాగా వాడిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. విజయవాడ తన నియోజకవర్గం లో కూడా పట్టాలి చేశారని తెలియక ఇచ్చేశారు అనుకుంటా అని ఆయన అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కు అసలు అర్థమే లేదు అనే విషయాన్ని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అప్పులు మయం చేశారని చంద్రబాబు సీఎం అయితే అది ముళ్ళ కిరీటమే అవుతుందనే విషయాన్ని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో అనేక అంశాలు ఉన్నాయని అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని అదే విధంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో కూడా అనేక అంశాలు ఉన్నాయని వాటిని ప్రణాళిక అబద్ధంగా పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు .ఈ మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, ఐజె యు సభ్యులు ఎస్కే బాబు సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికలు హింసారహితంగా, పారదర్శకంగా స్వేచ్ఛగా జరగాలి

## డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్



**విజయవాడ, ఏప్రిల్ 9 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు పారదర్శకంగా ,స్వేచ్ఛగా, జరగాలని, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి పూర్వ ఎన్నికల అధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ గురువారం ఉదయం విజయవాడలోని వెన్యూ ఫంక్షన్ హాల్లో "ఓటు వేసి రక్షించుకో – ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకో" అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమావేశానికి సమన్వయ కర్తగా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి వ్యవహరించారు. డా..నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవరించాలని, పోలింగ్ సిబ్బంది తగు జాగ్రత్తలతో ఎన్నికలు సక్రమంగా జరిగేటట్లు కృషి చేయాలని కోరారు. తిరుపతి, చిత్తూరులో కొందరు పోలీస్ అధికారులు అత్యుత్సాహంతో ప్రజలకు ఇబ్బంది కలిగించటాన్ని ఖండించారు. ఓటర్లకు రక్షణ కల్పించి, ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగేటట్లు కృషి చేయాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఓటర్లను ప్రలోభ పెట్టటానికి వివిధ పథకాల పేర్లతో నగదు బదిలీ చేయటాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆక్షేపణ చేయటాన్ని స్వాగతించారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఎన్నికల అక్రమాలను నివారించడానికి Www.apelectionwatch.com అనే వెబ్సైట్ ని రూపొందించిందని దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ ఓటును వజ్రాయుధంగా వాడాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాలు అభ్యర్థులందరూ పాటించాలని పరమదుర్మార్గులను ఓడించాలని పిలుపునిచ్చారు. సభకు సమన్వయకర్తగా వ్యవహరించిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నేడున్న పరిస్థితుల్లో ప్రత్యామ్నాయాలను రూపొందించుకోలేమని ఉన్నవాటిలో మంచి ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకోవాలని కోరారు. నిరుద్యోగం, పేదరిక0, అసమానతలు, నిరక్షరాస్యత, అవినీతి, హింసాత్మక సంఘటనలు రూపుమాపటానికి తోడ్పడే శక్తులను గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ గా, అక్షరాంధ్ర ప్రదేశ్ గా, అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గ మారడానికి దోహదపడే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రముఖ రాజనీతి శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ్య సూరి ప్రసంగిస్తూ ఉత్సాహవంతులైన పురజనుల భాగస్వామ్యం తోనే ప్రజాస్వామ్యం వికసిస్తుందని అన్నారు. భారతదేశంలో 1927 లో జరిగిన మొదటి ఎన్నికల్లో 4 శాతం మంది మాత్రమే ఓటింగ్ లో పాల్గొన్నారని , 1935లో 10% మంది, 1946లో 14 శాతం మంది , 1952 లో 45 శాతం మంది పాల్గొనగ నేడు ఆంధ్రప్రదేశ్ లో 2019లో 80% శాతం మంది పాల్గొనడం హర్షనీయం అన్నారు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్లో పట్టణ ఓటింగ్ 65 శాతం లోపుగా ఉందని దీన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టరు జి.సమరం ప్రసంగిస్తూ ఎన్నికలు డబ్బుల పండుగగా మార్చవద్దని, అభివృద్ధి వైపు ఓటర్లు మొగ్గు చూపాలని, కొత్తగా నమోదైన ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు నగర ఓటర్ల ఓటింగ్ శాతం పెరగాలన్నారు. మేజర్ జనరల్ బి.వి.రావు పరమ విశిష్ట సేవ మెడల్ అవార్డు గ్రహీత ప్రసంగిస్తూ ప్రజలకు అన్ని రంగాల్లో భద్రతను కల్పించే రాజకీయ వ్యవస్థను రూపొందించుక ోవాలన్నారు. విజయవాడ నగర పూర్వ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, పెన్షనర్స్ పార్టీ సుబ్బరాయన్, లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ తాతినేని శ్రీహరి రావు, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు, రోటరీ క్లబ్ పూర్వ గవర్నర్ ,లోక్ సత్తా పూర్వ అధ్యక్షులు కామినేని పట్టాభిరామయ్య, ప్రముఖ రచయిత జీ.వి పూర్ణచంద్, హైకోర్టు న్యాయవాదిపి.రవితేజ కోవే సంస్థ వ్యవస్థాపకులు రాధిక తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా రంగం ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆర్.రాజేష్ రూపొందించిన "ఓటరు ఓటేద్దాం" అనే వీడియో సిడి నీ ప్రముఖ సినీ గేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, పల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ఆవిష్కరించారు. ఓటర్లు నిష్పక్షపాతంగా ఓటు వేయాలని అభివృద్ధికి తోడ్పడే వారిని, వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారిని ఎన్నుకోవాలనే సందేశంతో కూడిన వీడియో పాట సభికులను ఆలోచింపజేసింది.

# ఒక వినూత్న ప్రచారంతో ఎస్కెఎఫ్ దేశవ్యాప్తంగా వాణిజ్య వాహనాల యొక్క మెకానిక్లకు సాధికారతను అందిస్తోంది





**విజయవాడ, 9 మే 2024:** ప్రత్యేకంగా వాణిజ్య వాహనాల మెకానిక్ల కోసం రూపొందించబడిన "ఇన్స్టాల్ కాన్ఫిడెన్స్, ఇన్స్టాల్ అనే సమగ్రమైన దేశవ్యాప్త ట్రక్ యాక్టివేషన్ ప్రచారాన్ని ప్రారంభించినట్లుగా, ఆటోమోటివ్ పరిష్కారాల ప్రధాన ప్రదాత అయిన, సగర్వంగా ప్రకటిస్తోంది. 11 మే 2024న విజయవాడలోని మెకానిక్ సమాజంతో ట్రక్ నిమగ్నమై ఉంటుంది. దీని తరువాత, మే 14న గుంటూరులో, మే 15న ఒంగోలులో మరియు మే 16న నెల్లూరులోని మెకానిక్లతో ట్రక్ నిమగ్నమై ఉంటుంది. కమర్షియల్ వెహికల్ ఉత్పత్తుల గురించి అవగాహన కల్పించడం, ఆటోమోటివ్ రంగంలో సుస్థిరతకు మద్దతు ఇవ్వడం ద్వారా మెకానిక్ల జీవితాలను క్రమబద్ధీకరి ంచడంలో కీలక పాత్రను ప్రదర్శించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం. ఆటోమోటివ్ ఇండియా మరియు ఆగ్నేయాసియా డైరెక్టర్ అళగేసన్ థాసరి ఇలా అన్నారు లో, మేము సేవలు అందించే పరిశ్రమలు, మేము భాగమైన సమాజం మరియు మేము నివసించే గ్రహం పట్ల మా బాధ్యతను మేము గుర్తిస్తాము. ట్రక్ యాక్టివేషన్ క్యాంపెయిన్ తయారీదారులు మరియు మెకానిక్ల మధ్య అంతరాన్ని తగ్గించడం, సహకారాన్ని పెంపొందించడం మరియు ఆటోమోటివ్ విడిభాగాలు మరియు ఉపకరణాల పరిశ్రమలో సానుకూల మార్పును తీసుకువచ్చే దిశగా ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఈ కార్యక్రమాల ద్వారా, మేము మెకానిక్లకి సాధికారత అందించడమే కాకుండా స్థిరమైన, న్యాయమైన మరియు స్థితిస్థాపక సమాజం వైపు మా సామూహిక ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాము."ప్రత్యేకంగా రూపొందించిన ట్రక్ లోపల, మెకానిక్లకు కోసం సమర్పణలను ప్రదర్శిస్తుంది, మెకానిక్ భాగస్వామ్య కార్యక్రమంపై వారికి అవగాహన కల్పిస్తుంది, ఇది వారికి ఉత్తేజకరమైన బహుమతులు గెలుచుకునే ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. ట్రక్ విజ్ఞాన మార్పిడి మరియు నైపుణ్య పెంపుదలకు కేంద్రంగా ఉపయోగపడుతుంది, మెకానిక్లు వారి వృత్తిలో రాణించడానికి సరికొత్త ధోరణులు మరియు అంతర్దృష్టులతో వారిని సన్నద్ధం చేస్తుంది.

## భూకబ్జలు దౌర్జన్యాలు చేసేవాళ్లను విడిచి పెట్టేది లేదు

**ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిస్తా- మాజీ మంత్రి తోట నరసింహం**



**గోకవరం, మే 9 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రమైన గోకవరంలో జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం గోకవరం మండలంలో తన ప్రసార కార్యక్రమం నిర్వహించారు. ఈప్రచారంలో భాగంగా ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూకబ్జాల , దౌర్జన్యం చేసే వాళ్లను విడిచి పెట్టేది లేదని ఆయన అన్నారు .గతంలో మంత్రిగా ఎంపీగా ఉన్న సమయంలో గోకవరంలో ప్రభుత్వానికి ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు కృషి చేశానని గత 3 ఏళ్ల కాలంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అమాయకుడైన ఒక వ్యాపారికి కోట్ల రూపాయలకు అమ్మేశారని ఆరోపించారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆస్తి ఖబ్జా నుండి విముక్తి కలుస్తానని మాజీ మంత్రి తోట నరసింహం గోకవరం ప్రజలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఆగిరిపల్లిలో గడపగడపకు ప్రచారం



**ఆగిరిపల్లి,మే 9 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లిలో గడప గడపకు ఎన్నికల ప్రచారం ఆగిరిపల్లి మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, చిన్న ఆగిరిపల్లి గ్రామ సర్పంచి పల్లగాని రమాదేవి జమదగ్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలగాని నరసింహారావు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు, సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ అర్హత ఉన్న వారందరికీ లబ్ధి పొందారని, మరల ఆ సంక్షేమ పథకాలు మీరందరూ అందుకోవాలంటే మీరందరూ జగన్మోహన్ రెడ్డి నీ ముఖ్యమంత్రిగా చేయాలని, వైఎస్ఆర్సిపి పార్టీ ఫ్యాను గుర్తుకు ఓట్లేయాలని, స్థానిక ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావును నాలుగవసారి ఎమ్మెల్యేగా, ఎంపీ సునీల్ కుమార్ యాదవ్ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఈ సంక్షేమ పథకాలు, వాలంటరీ వ్యవస్థ, విద్య వ్యవస్థ, వైద్య వ్యవస్థ, పురోగతి సాధిస్తామని,, తెలియజేశారు. గడప గడపకు ఎన్నికల ప్రచారంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు వల్లగాని నరసింహారావు, చిన్న ఆగిరిపల్లి గ్రామ సర్పంచి పల్ల గాని రమాదేవి జమదగ్ని, జువ్వన బోయిన జమలయ్య, వాకా సఖేశ్వరావు, వైయస్సార్సీపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమపథకాల పునరుద్ధరణ, 50ఏళ్లకే పింఛన్లు

## దళితుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి, పిల్లి మాణిక్యరావు





**చిలకలూరిపేట, మే 9 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో తమ ప్రభుత్వం రాగానే దళితులకు జగన్‌రెడ్డి రద్దు చేసిన అన్ని సంక్షేమపథకాలు పునరుద్ధరిస్తామని, వారికి 50ఏళ్లకే పింఛన్లు అందిస్తామని హామీ ఇచ్చారు మాజీమంత్రి, చిలక లూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు. ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా వారి నిధులన్నీ వారి అభివృద్ధికే ఖర్చు చేస్తామని, దళిత, బలహీనవర్గాల వారి భూములు కొట్టేసేలా జగన్ ప్రభుత్వం తెచ్చిన చీకటి ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్నీ తొలగిస్తామనీ స్పష్టం చేశారు. గురువారం చిలకలూరి పేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు తండ్రి లావు రత్తయ్య, తెదేపా అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడి న ప్రత్తిపాటి పుల్లారావు సీఎం జగన్‌రెడ్డి పాలనలో పేదలు, దళితులు, ఎస్టీలు, ముస్లిం మైనార్టీలు , బీసీలే ఎక్కువ నష్టపోయారు, దగాపడ్డారన్నారు. జగన్‌రెడ్డి తీసుకున్న ప్రతి నిర్ణయం కూడా పేదవాడికి భారమైందన్నారు. 120కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చే శారని, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించారన్నారు ప్రత్తిపాటి. చివరికి అంబేడ్కర్ పేరిట ఉన్న విదేశీ విద్యా పథకానికీ ఆయన పేరు తొలగించి జగన్‌రెడ్డి పేరు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారాయన. ఎంతోమంది దళితులను పొట్టన పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. బైబిల్ పేరు చెప్పి అబద్ధాలు చెప్పినవారు తప్పక ప్రజా కోర్టులో శిక్షి ఎదుర్కొంటారన్నారు ప్రత్తిపాటి. డాక్టర్ చిన్న అచ్చెన్న, డాక్టర్ సుధాకర్, వైసీపీ ఎమ్మెల్సీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేశారని, కిరణ్‌కుమార్.. వీళ్లంతా కూడా జగన్‌రెడ్డి పుణ్యమా అని చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాలో జడ్జి రామకృష్ణ, ఆయన సోదరుడిని వేధించారన్నారు. ఇవి మచ్చుక మాత్రమేనని.. వేలాదిమంది హత్యలకు గురయ్యారు, కేసులు పెట్టారు, శిరోముండనం చేయించారని వాపోయారాయన. జేబ్రాండ్ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన 30వేలమందిలో అత్యధికులు ఎస్సీ,ఎస్టీ, బీసీలే అని గుర్తు చేశారు. వారి ఉసురు ఈ ప్రభుత్వానికి, వైకాపాకి తప్పకుండా తగులుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో శ్మశానాలు ఏర్పాటు చేశాం, టిడ్కో ఇళ్లు కట్టించాం.. వాటిని కూడా ఇవ్వలేదని అన్నారు ప్రత్తిపాటి. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని... 2సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తమదేనని అన్నారు. అనంతరం మాట్లాడిన పిల్లి మాణిక్యరావు నీ ఇంట్లో మేలు జరిగితే ఓట్లేయమని జగన్‌రెడ్డి అంటున్నారని, దళితులకు ఏం మేలు జరిగిందని ఆయనకు ఓట్లేస్తారని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి దళితులను మోసం, దగా చేశారని మండిపడ్డారు. దళితులు ఆస్తులు, ఉప ప్రణాళిక నిధులు దోపిడీకి గురయ్యాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన 27 సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి నిర్దాక్షిణ్యంగా రద్దుచేసి దళితులను గొంతు పిసికేశారని మండిపడ్డారు. దళితులు ఎవరూ వ్యవసాయం చేయడానికి వీల్లేదని భూమి కొనుగోలు పథకాన్ని రద్దు చేశారని అన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ప్రత్తిపాటి పుల్లారావు కావడం తథ్యమన్నారు. జూన్ 9న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని అందరికీ తెలుసన్నారు. తర్వాత మాట్లాడి న క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మద్దిరాల మ్యాని దళితులు అందరితో కలిసి జీవించే హక్కు వచ్చిందంటే కారణం అంబేడ్కర్ అని తెలిపారు. అందుకు పూర్తి విరుద్ధంగా జగన్‌రెడ్డి అవలంబిస్తున్న విధానాలను చూస్తే చాలా బాధేస్తుందని, భయమేస్తుందని అన్నారు. విదేశీ విద్యా పథకానికి ఉన్న అంబేడ్కర్ పేరును తొలగించడం అత్యంత దారుణమన్నారు. అందుకే అతడిని పాతాళానికి తొక్కాల్సిన బాధ్యత దళితులందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గంలో దళిత సోదరులు,సోదరీమణులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ధర్మయుద్ధంలో గెలిచేది...నిలిచేది జగనే

## ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు



**చిలకలూరిపేట మే,9 (ఆంధ్రపత్రిక):** రానున్న ఎన్నికల ధర్మయుద్ధంలో గెలిచేది, నిలిచేది ప్రజా సర్వ మ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని శాసనసభ మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తెలిపారు. చిలకలూరిపేట మండలంలోని నాలుగు గ్రామాల్లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడుతో కలిసి పర్యటించారు. దండమూడి, గోవిందపురం, కావూరు, లింగంగుంట్ల గ్రామాల్లోని పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, తమ గ్రామానికి వచ్చిన నేతలకు అపూర్వ స్వాగతం పలికారు. నాయకులు పూలహారాలు వేయగా, మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని చర్చీల్లో ప్రార్థనలు, ఆలయాల్లో పూజలు నిర్వహించి ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. అవ్వాతాతల్ని ప్రేమగా పలకరిస్తూ..ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఆయా గ్రామాల్లో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల లబ్ధి వివరాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రచార విజయరథంపై ఎక్కి రోడ్‌షోలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ పలు రాజకీయ పార్టీలతో పొత్తులు పెట్టుకుని, టీడీపీ నేత చంద్రబాబు మరోమారు రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు తన శక్తియుక్తుల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కూటమి నేతల బూటకపు మాటల్ని నమ్మవద్దన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాల్ని తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న సంక్షేమ పథకాలను రూపొందించి, అధికారం చేపట్టాకా వాటిని పారదర్శకంగా అమలు చేశారన్నారు. మేనిఫెస్టోలో ఏదైతే చెప్పారో వాటన్నింటిని 58 నెలల పాలనా సమయంలో కులం, మతం, వర్గం, పార్టీ భేదాలు చూడకుండా అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా అందించారని తెలిపారు. ఫలితంగా ప్రతి కుటుంబానికి కనీసం నాలుగు పథకాలు తగ్గకుండా అందడంతో ఆర్థికంగా ఎదుగుదల, నివేశన స్థలాలు పంపిణీ, ఇంటి నిర్మాణాలతో ఆస్తిమంతులు అయ్యారని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకాన్ని సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో నేరుగా ప్రజల ఇంటి ముంగిటకే చేర్చారన్నారు. కోవిడ్ సమయం లోనూ ఏ రాష్ట్రంలోని లేని విధంగా వలంటీర్ల వ్యవస్థతో దేశంలోనే అత్యధిక సేవలు అందించిన రాష్ట్రంగా ప్రశంసలు అందుకున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అయితే 40 ఏళ్ల రాజకీయ అనుభం, 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలు చెప్పుకోదగ్గ ఏ ఒక్క పథకమైనా బాబూ అందించాడా అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చేసిన జగన్ ట్రాక్‌తో టీడీపీ చంద్రబాబు ట్రాక్‌ను సరిపోల్చుకోవాలన్నారు. తమకు మేలు చేసిన సీఎం జగన్‌కు మద్దతుగా అంతా నిలవాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై తమ రెండు ఓట్లు వేసి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ వైఎస్సార్‌సీపీ అని, ఇదే విధంగా రానున్న కాలంలోనూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నకు అండగా ఉండి ఆశీర్వదించాలన్నారు. తమ గుర్తు ఫ్యాన్ గుర్తు అని, ఈవీఎం మిషన్‌పై వరస నెంబర్ 01ను రెండుసార్లు నొక్కి, పార్టీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా, ఎంపీపీ దేవినేని శంకరరావు, జడ్పీటీసీ సభ్యులు కోడే సుధారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గుత్తా యామలయ్య, జే సీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, అబ్బురి సుబ్బారావు, బండారు శ్రీనివాసరావు, కుప్పాల ప్రభుదాసు, గుత్తా రాగయ్య, అమరచౌదరి, పసువులేటి అంకమ్మ, గూడ్లురి నాగరాజు, వీరయ్య, పెదవల్లి రవికుమార్, రామారావు, కక్కెర శ్రీనివాసరావు, దండమూడి పార్టీ ఇన్‌చార్జి చప్పిడి బాలస్వామి, నాయకులు మాజీ ఉపసర్పంచ్ బి వెంకటరావు, సన్నాయిల రత్తయ్య, మోదడుగు నాగేశ్వరరావు, మాజీ వార్డుల సభ్యులు దార్ల ఏసోబు, నలమల రవీంద్రబాబు, ఇండ్ల నారాయమ్మ, పావులూరి జ్యోతి, కొప్పుల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి మహిళలే బుద్ధిచెబుతారు

**దాడులు చేసి ప్రజలను భయభ్రాంతులు చేయాలని పథకం.**

**నీతికి, నిజాయతీకి, ధర్మానికే పట్టం కడతారు.**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని.**



**గుంటూరు,మే 9(ఆంధ్రపత్రిక):** వైఎస్సార్ సీపీ మహిళా నాయ కుల పై దాడులు చేసి, రాష్ట్రంలోని మహిళలను భయభ్రాంతులకు గురి చేయాలని టీడీపీ దుష్ట పన్నాగం పన్నుతోందని, మహిళలంతా ఆదిశక్తుల్లె టీడీపీని భస్మం చేస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని



తెలిపారు. గుంటూరు నగరంలోని 39, 44 డివిజన్లలో గురువారం జరిగిన మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలంతా జగనన్న వైపే ఉన్నారనే భయంతో టీడీపీ నాయకులు మహిళలపై దాడులు చేసి, వారిని పోలింగ్‌కు రాకుండా చేయాలని కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. మాచర్లలో ఎమ్మెల్యే పీఆర్కే సతీమణిపైనా, నల్లజర్లలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పైనా దాడులకు పాల్పడటం ఇందులో భాగమేనన్నారు.ఎన్నికల్లో న్యాయబద్ధంగా గెలవలేమనే భయంతోనే టీడీపీ అడ్డదారులు తొక్కుతోందని, వారెన్ని కుటిల యత్నాలు, కుతంత్రాలు చేసినా ప్రజలు వాటిని భగ్నం చేసి తీరుతారని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో నీతికి,నిజాయతీకి, ధర్మానికే పట్టం కడతారని అన్నారు. ఎంపీ అభ్యర్థి కిలారు వెంకటరోశయ్య మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. దొంగ హామీలతో చంద్రబాబునాయుడు మరోసారి మోసం చేయడానికి ఎన్నికల సమయంలో ముందుకు వచ్చారని తెలిపారు. ఆయన హామీలను ప్రజలెవరూ నమ్మబోరని పేర్కొన్నారు.

**జగనన్నకు తిరుగులేదు: శాసనమండలి విప్ అప్పిరెడ్డి**

44వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో జగనన్నకు ఎప్పటికీ తిరుగు ఉండదని చెప్పారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా రికార్డు సృష్టించిన ఏకైక సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజల ప్రేమను పొందిన ఆయన తిరిగి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ చంద్రబాబు జిమ్మిక్కులు ప్రజలందరికీ తెలుసనని చెప్పారు. ఆయనతోపాటు ఆయన దుష్టచతుష్టయం ఎంతగా దుష్ప్రచారాలు చేసిన వ్యర్థమేనన్నారు. ఈ ఎన్నికల్లో గెలిచేది జగనన్నే అని స్పష్టంచేశారు. 44వ డివిజన్ పరిధిలో నాయుడుపేట, సాకేతపురం మెయిర్‌రోడ్డు, జెండా చెట్టు సెంటర్, ఆంజనేయపేట, రెడ్ల బజారు, చెరువుకట్ట, గౌతమీ నగర్ ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు వంగల వలివీరారెడ్డి, పోకల వసంత్, విష్ణువర్ధన్‌రెడ్డి, కారసాని స్టీఫెన్, సంజీవ్, చిలకా సురేష్, కాకి శ్రీనివాసరావు, సుబ్బారావు తదితరులు పర్యటించారు.

# వివక్ష లేని పాలన జగనన్నదే

## ఎమ్మెల్యే బట్టి కావటి శివనాగ మనోహర్ నాయుడు



**చిలకలూరిపేట మే 9 (ఆంధ్రపత్రిక):** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లు వివక్ష లేని పారదర్శక పాలన అందించిందని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగం గా గురువారం పట్టణంలోని 22వ వార్డులో పర్యటించారు. ముందుగా చౌత్రసెంటర్‌లోని ఆంజనేయస్వామి గుడిలో, అలాగే చిన్న శివాలయంలో అర్చకులు శరత్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వార్డులోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం కొనసాగించారు.

స్థానిక ప్రజల సమస్యల్ని తెలుసుకుంటూ, ఐదేళ్ల పాలనలో వార్డు లోని కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరిస్తూ..కరపత్రాలు పంపిణీ చేస్తూ ఉత్సాహం గా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావటి మనోహర్ నాయుడు వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 58 నెలల పాలనా కాలంలో 99 శాతానికి పైగా అమలు చేశారని చెప్పారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే జగనన్నను ప్రజలంతా మద్దతుగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఆకాంక్షించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పార్టీ ఎంపీ అభ్యర్థిగా పి అనిల్ కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని అభ్యర్థించారు.

కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మాజీ సొసైటీ ఛైర్మన్ బిల్లా శివయ్య, పార్టీ వార్డు ఇన్‌చార్జి నాగిశెట్టి భాగ్యలక్ష్మి, కట్టా రమేష్, ఇన్‌చార్జి కొర్ర పాటి వంశీకృష్ణ, గోపిశెట్టి రాజశేఖర్, పొట్టి శ్రీరాములు, పటేల్, దోగిపర్తిసాయి, పుల్లారావు, లక్ష్మణా, తులాబందుల మణిదీప్, తులబం దుల సుధాకర్, యలగాల రవి, అఖిల్‌బాబు, పాతాల వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కేవీఎస్ కృష్ణుడు, కుమార్ హనుమంతరావు పాల్గొన్నారు.

# మహిళా మణులతో ఆత్మీయ సమావేశం



**ఆగిరిపల్లి ,మే 9 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి లో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈరోజు ఆగిరిపల్లి మండల "బ్రాహ్మణ, ఆర్యవైశ్య, చౌదరి "ల మహిళలతో నూజివీడు శాసనసభ్యుడు (ఉమ్మడి అభ్యర్థి ) గా పోటీ చేస్తున్న కొలుసు పార్థసారధి సతీమణి లక్ష్మీ కుమారి ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ అందరి ఆహ్వానం మేరకు నేను వచ్చానని, ప్రతి పురుషుడు వెనక ఒక మహిళ ఉంటుందని , అలానే మీరు కూడా మా వెనకుండి మమ్మల్ని నడిపించమని తెలిపారు. మేము గెలిస్తే నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిపిస్తామని, నియోజకవర్గను పారిశ్రామికంగా అభివృద్ధి పరిచి చదువుకున్న ప్రతి ఒకరికి ఉద్యోగ కల్పన ఏర్పాటు చేస్తామని, ముఖ్యముగా నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిస్తామని, మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తామని , ఇన్ని సంవత్సరముల నుండి నియోజకవర్గం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని ప్రతి ఒక్కరికి ఖాతాలో డబ్బులు వస్తే సరిపోదని, అభివృద్ధి అనేది ఉండాలని ,అభివృద్ధి అంటే పరిశ్రమలు విద్యాసంస్థలను కొత్తగాఏర్పాటు చేయటం అని, ఉన్న పరిశ్రమలు పోతుంటే, విద్యాసంస్థలు పోతుంటే ఏమాత్రం పట్టించుకోకపోవడం అది ఎంత మాత్రం సమంజసం అని, భారతదేశంలో ఎన్నో ప్రాంతాలు పట్టణాలుగా అభివృద్ధి చెందినవని మరి నూజివీడు ఎందుకు అభివృద్ధి చెందలేదు ఆలోచించుకోవాలని, వ్యవసా యదారులకు జీవనాధారమైన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని మేము అధికారంలోకి వస్తే సకాలంలో పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామని, ముఖ్యంగా రవాణా వ్యవస్థ ఏమాత్రం సరిగా లేదని తెలుపుతూ అభివృద్ధి అంటే చంద్రబాబు గుర్తొస్తారని అందువల్ల ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటేసి ఎంఎల్ఏ గా కొలుసు పార్థసారదని ఎం.పి గా పుట్టా మహేష్ యాదవ్ ను గెలిపించవలసిందిగా తెలిపారు. ఈ సమావేశమునకు బ్రాహ్మణ, వైశ్య, చౌదరి ల సామాజిక వర్గముల నుండి షుమారు 200 మంది హాజరయ్యారు. ఈ సమావేశంలో మహిళలకు హల్ది నూన్, కిట్టి పార్టీ , మానసికల్లాసానికి హౌసీ క్విజ్, లక్కీ డీప్స్, చిన్నారులకు ఆటల పోటీలు మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.

# మహిళలకు మళ్లీ ప్రపంచస్థాయి గుర్తింపు చంద్రబాబుతోనే

## తాతపూడిలో లావు రత్తయ్య, ప్రత్తిపాటి స్వాతి ఇంటింటా ప్రచారం



**చిలకలూరిపేట మే 9 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర మహిళలకు మళ్లీ ప్రపంచస్థాయిలో మంచి గుర్తింపు రావాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు కూటమి చిలకలూరిపేట అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు కుమార్తె స్వాతి. స్వయం సహాయక బృందాలు మొదలు వారిని వ్యాపారవేత్తలుగా, రాజకీయ నాయకత్వంలో ప్రోత్సహించడంలో చేసిన కృషే చంద్రబాబును మహిళా సాధికారితకు పర్యాపదంగా నిలిపిందన్నారామె. ఈసారి రానున్న అయిదేళ్లలో ఆ పేరు ప్రఖ్యాతులు మరింత పెరిగేలా సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేశారని కొనియాడారు. గురువారం చిలకలూరిపేట మండలం తాతపూడిలో ప్రత్తిపాటి పుల్లారావు, లావు శ్రీకృష్ణదేవరాయలుకు మద్దతుగా స్వాతి, విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామస్థులను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ప్రత్తిపాటి స్వాతి మాట్లాడుతూ బాలికా విద్య నుంచి మహిళా సాధికారిత వరకు అన్ని విషయాలు ఆలోచించి, వారికి ఆర్థికంగా అండదండగా నిలిచేలా చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలు రూపొందించారన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకుంటే మహిళలందరికీ వైకాపా ప్రభుత్వం కంటే రెట్టింపు సంక్షేమం, రెట్టింపు సాధికారిత లభిస్తుందని హామీ ఇచ్చారు స్వాతి. ఎమ్మెల్యేగా ప్రత్తిపాటిని, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును భారీ మెజార్టీలతో గెలిపించాలని ఊరగా పెట్టుకున్నాడు తను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు,మహిళలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు సంక్షేమ అభివృద్ధి పథకాల టీడీపీతోనే సాధ్యం

## నరసరావుపేట కూటమి ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు

**గుంటూరు : మే 9( ఆంధ్రపత్రిక ):** ముస్లిం సోదరులకు సంక్షేమ పథకాలన్నీ అందించడమనేది టీడీపీతేనే సాధ్యమని నరసరావుపేట టీడీపీ జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని రావిపాడు రోడ్డులోని రావెల జ్ఞానేశ్వరరావు ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఇమామ్, మౌజన్‌ల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎవరైతే మంచి చేస్తారో వారికి మాత్రమే బలం చేకూరుస్తామని ముస్లిం మత పెద్దలు ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదములు తెలియజేసారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ ముస్లిం సోదరులకు ఎంతో లబ్ధి చేకూర్చిందని తెలియజేసారు. మళ్లీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం సోదరులకు



బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ.1000 నుంచి రూ.1500 కోట్ల నిధులను కేటాయిస్తామన్నారు. పేద ముస్లింలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందజేయడంతో పాటు దుల్హన్ పథకం ద్వారా ఎటువంటి షరతులు లేకుండా రూ. లక్ష అందిస్తామని పేర్కొన్నారు.

ముస్లిం యువతకు విద్య, ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ ( ఏదైతే సుప్రీం కోర్టు పరిధిలో ఉందో) పట్ల కట్టుబడి ఉంటూ దానిని ముందుకు తీసుకెళ్తామన్నారు. అర్హులైన ఇమామ్, మౌజన్‌లు అందరికీ గౌరవ వేతనం అందజేస్తామని తెలియజేసారు. విదేశీ విద్య పథకాన్ని కొనసాగిస్తామన్నారు. ఒక్కో షాదీ ఖానా నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించి మొత్తం 50 షాదీ ఖానాలను నిర్మిస్తామని వెల్లడించారు. మసీదుల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు. ప్రతి రంజాన్‌కు ముస్లిం సోదరులకు తోఫా అందిస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఇమామ్, మౌజన్‌లు పాల్గొన్నారు.

# ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క

## జగన్ ప్రభుత్వానికి పెమ్మసాని హెచ్చరిక- తెనాలి ఎన్నికల పర్యటనలో పెమ్మసాని, మనోహర్



**గుంటూరు : మే 9 ( ఆంధ్రపత్రిక ):** 'రౌడీయిజాలు, గల్లీ గల్లీలో గంజాయి విక్రయాలు ఇకనైనా ఆపేయాలి. వచ్చేది టిడిపి ప్రభుత్వం అన్యాయం అరాచకాలపై ఉక్కు పాదం మోపుతుంది. ఇప్పటిదాకా ఒక లెక్క ఇకనుంచి మరో లెక్క.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెనాలిలోని ఐతానగర్ నుంచి గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన పర్యటనను గురువారం ప్రారంభించారు. తెనాలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తో కలిసి చేపట్టిన పర్యటనలో స్థానికులతో మాట్లాడుతూ ముందుకు సాగారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రతి ఏటా జాబ్ విషయం మర్చిపోయి సాక్షి కేలండర్ విడుదల చేస్తున్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానం అని వ్యాఖ్యానించిన జగన్, ఆ పార్టీ నాయకులు ఆ స్మశానంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఎందుకు ఇచ్చారు? అంటే పేదలను కాటికాపరులుగా భావించటం మీ ప్రభుత్వం ఉద్దేశమా? అబద్ధాలు చెప్పి, చెప్పి.. నిజం అంటే ఏంటో కూడా జగన్ మర్చిపోయారు. పొద్దున లెగిస్తే నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ జగన్ ప్రచారం చేసుకుంటారు. మరి ఒక దళిత డ్రైవర్ ను వైసిపి నాయకులు చంపితే ఎందుకు ఊరుకున్నారు? ఒక దళిత వైద్యుడు మాస్క్ అడిగాడు అన్న కోపంతో అతని ప్రాణాలు పోయేవరకు హింసించారు. ఇదేనా ఎస్సీ, ఎస్టీలకు వైసీపీ ప్రభుత్వంలో దక్కే విలువ? పేరుకు మాత్రం బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన జగన్ ప్రభుత్వం కనీసం ఆ కార్పొరేషన్ కార్యాలయాల్లో కూర్చోడానికి కుర్చీ కూడా ఇవ్వలేకపోతున్నారు. జగన్ ప్రభుత్వంలో మంచినీళ్లు దొరుకుతున్నాయో లేదో గాని, ప్రతి గల్లీలో గంజాయి మాత్రం దొరుకుతుంది. ఈ జగన్ ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నాను. ఇప్పటిదాకా ఒక లెక్క, ఇకనుంచి ఇంకో లెక్క ఉంటుంది. రౌడీయిజం చేసే వాళ్లకు, గంజాయి విక్రేతలపై మా ప్రభుత్వం ఉక్కు పాదం మోపబోతుంది. ప్రభుత్వ శాఖల్లో చాలామంది అధికారులు ఈ ప్రభుత్వానికి వంత పాడుతున్నారు. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకోవడంపై ఆ ప్రభుత్వం ఆంతర్యం ఏంటో అర్థం కావడం లేదు. మహా అయితే గడిచిన ఐదేళ్లు మాత్రమే ఉండే జగన్, ప్రజలు జీవితాంతం వాడుకోవాల్సిన పాస్ పుస్తకాలపై ఫోటోలు ఎందుకు వేసుకోవలసి వచ్చింది? నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వారంలోనే గంజాయి విక్రయాలను అరికడతాం. తెనాలిలో ఇదివరకు ఎప్పుడూ లేనివిధంగా రౌడీయిజం, గంజాయి విక్రయాలు మితిమీరి పోయాయి. ఈ పర్యటనలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, టిడిపి తెలంగాణ నాయకులు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేస్తా !

### డాక్టర్ టీ .సేవకుమార్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి



**గుంటూరు : మే 9( ఆంధ్రపత్రిక ):** తనను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే స్థానిక ప్రజలు భాగస్వామ్యంతో డివిజన్ అభివృద్ధి కమిటీలు ఏర్పాటుచేసి నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టీ. సేవ కుమార్ అన్నారు .ఎన్నికల ప్రచారం లో భాగంగా నియోజకవర్గంలోని శ్యామల నగర్ ,స్తంభాలగరువు ,మారుతి నగర్ ప్రాంతాలలో గురువారం ముమ్మరంగా పర్యటించారు. తనని గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. తాను నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో వివిధ రంగాల ప్రతినిధులతో డివిజన్ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నిధుల వినియోగంపై పర్యవేక్షణ పారదర్శకత ప్రజాధనం ప్రతి పైసాకు జవాబితారితనం తీసుకువస్తానన్నారు .ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిజన్ అభివృద్ధి పనులను నిధుల వినియోగము నివేదికలను బహిరగాపరచడం జరుగుతుందన్నారు. గత 40 సంవత్సరాలుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో నివసిస్తున్న నాకు ఈ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ,పరిష్కార మార్గాలు స్పష్టంగా తెలుసునన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానన్నారు. స్థానికేతర్లు అయినవారు మన నియోజకవర్గంలో పాగా వేయాలని ప్రయత్నిస్తున్నారని, ఓటర్లు వాస్తవాలను గుర్తించి నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన గల ,అందరికీ అందుబాటులో ఉండే తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ టి. సేవ కుమార్ కోరారు. సమాజంలో మార్పు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి మొదలవ్వాలని, ప్రస్తుత ఎన్నికలు ధన బలం, ప్రజాసేవకు మధ్య జరుగుతున్నాయన్నారు. మేధావులు, విజ్ఞులైన ఓటర్లు తననుఆదరించాలని కోరారు. ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తూ కోట్లాది రూపాయల ధనాన్ని ఖర్చు చేసే పార్టీలను తరిమికొట్టాలన్నారు. మీ విలువైన ఓటును విజిల్ గుర్తుకు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ప్రచారంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ వ్యవస్థాపకులు పెళ్ళకూరు సురేందర్ రెడ్డి, రమణబాబు ,అశోక్, కనకరాజు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇల్లు కట్టించే బాధ్యత మాది

### స్థానిక ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలపై అవగాహన శూన్యం

### తెనాలిలో జరిగిన పద్మశాలి ఆత్మీయ సమావేశంలో పెమ్మసాని



**గుంటూరు: మే 9 ( ఆంధ్రపత్రిక ):** తెనాలి నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన పద్మశాలీ ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోటమీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను బుర్రిపాలెం బుల్లోడు కాను, అవినీతిపరుల గుండెల్లో దిగబోయే బుల్లెట్ ను. పద్మశాలీలు అంటే ఒక సంస్కృతి, సాంప్రదాయం. ప్రతి ఒక్కరికి దుస్తులు ధరించడంలో వినూత్నతను పరిచయం చేసిన పద్మశాలీలకు నా వందనాలు. కళను నమ్మకొని ఎక్కడెక్కడకో వెళ్లి జీవిస్తున్న వారు కొందరైతే ఇక్కడే ఉంటూ చేనేత కళపై ఆధారపడి జీవిస్తున్న వారు మరెందరో ఉన్నారు. నా సతీమణి కూడా ఈ చేనేత కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం చేనేత కార్మికుల సమస్యలను ఆమె ద్వారా విన్నప్పుడు చాలా బాధనిపించింది. ఆ సమస్యలు విన్నాక ఏదో ఒక మంచి చేయాలి అని మేమిద్దరం దృఢమైన నిర్ణయం తీసుకున్నాం. ఎన్నికల తర్వాత మీతో కూర్చొని, మీ సమస్యలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటే మెరుగైన జీవన విధానాలను అందించగలుగుతామనేది సంఘ నాయకులతో కూర్చుని చర్చిద్దాం. నేను, లోకేష్, మనోహర్ అందరం కలిసి చేనేత సంఘాలకు వీలైనంత సహాయ సహకారాలు అందిస్తాం. కనీసం ఇల్లు లేని వ్యక్తులు కూడా మీలో చాలామంది ఉన్నారు. అయితే అలాంటి పేదలకు జగన్ రెడ్డి లాగా ఒక సెంటు భూమి ఇచ్చి చేతులు దులుపుకునే అవసరం టిడిపికి లేదు. టిడిపి నేతృత్వంలో రెండు సెంట్లు స్థలాల్లో ఇల్లు లేదా టిట్కో నివాసాలు అందించే బాధ్యత టిడిపి, మేము తీసుకుంటాము. ముందు ముందు అవకాశాలు ఉన్న ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలన్న అంశంపై జగన్ తో పాటు స్థానిక ఎమ్మెల్యేకు కూడా అవగాహన శూన్యం అనుకుంటా! అన్నార. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జనసేనలో మొట్ట మొదటిసారిగా పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంఘం చేనేత సంక్షేమ సంఘం. ప్రభుత్వంలోని యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఉపాధి, సంక్షేమ అవకాశాలు మెరుగుపలుచుకోవాల్సిన అవసరం ఉంది. చేనేతల నుంచి యూనిఫామ్ లు తీసుకున్నామని జగన్ అబద్ధం చెప్పారు. ఐదు కంపెనీలకు రూ. 670 కోట్లు కేవలం యూనిఫామ్ లకు కట్టబెట్టిన ఘనత ఈ జగన్ ప్రభుత్వానిది. పచ్చి అబద్ధాలు చెప్పి, ప్రజలను మోసం చేసి, ఇప్పుడు ఓట్ల కోసం ఈ వైసీపీ నాయకులు మన ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 40 రోజుల పాదయాత్రను పూర్తి చేసుకున్నాను. ఈ పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు వైసిపి వల్ల పడ్డ బాధలను ప్రాంతాల్లో, రాష్ట్రాల్లో నివసిస్తున్న మన ప్రాంతానికి చెందిన యువత, ఇతర వర్గాల ఓటర్లు ఓటు వేయాలని బాధ్యతగా సొంత ఖర్చు పెట్టుకుని ఎన్నికల కోసం వస్తున్నారు. ప్రజల సమస్యలను తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు గారు ఉచిత బస్సు, మహిళల కోసం మరిన్ని పథకాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈరోజు టెక్నాలజీని ఎంతగా ఉపయోగిస్తే అన్ని మెరుగైన ఉద్యోగాలు లభిస్తున్నాయి. మహిళలు కూడా అదే స్థాయిలో సాంకేతికతను ఉపయోగించుకొని అవకాశాలు అందిపుచ్చుకోవాలి. జొన్నాదుల మహేష్ సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి చిల్లపల్లి శ్రీనివాసరావు, అవ్వారు శ్రీనివాసరావు, దివి అనిత, దివి హేమంత్, పడవల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవ్వరి ఒత్తిడికి లోనవ్వద్దండి

### మీయొక్క ఓటును స్వేచ్ఛగా వేయండి

### ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి: ఎస్ ఐ పి వెంకటేశ్వర్లు



**చెన్నేకొత్తపల్లి మే 9 (ఆంధ్రపత్రిక ):** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఎవ్వరి ప్రమేయలకు లోను కావద్దండని చెన్నేకొత్తపల్లి మండల ఎస్ ఐ పి వేంకటేశ్వర్లు. అన్నారు. గురువారం మండలంలోని ముష్టికోవెల, హరియాన్ చెరువు గ్రామాలలో ఎస్ ఐ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు. ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ కు చెందిన 15 మందితో కలిసి జెండా కవాతును నిర్వహించారు. ఆయా గ్రామ గ్రామాలలో ని ప్రజలతో గ్రామ సభను నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎవ్వరైనా చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం



**లేపాక్షి మే 9 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కంచి సముద్రం స్టేట్ బోర్డర్ దగ్గర తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక నుంచి మండలంలోని కల్లూరు గ్రామానికి అక్రమ మద్యం సరఫరా చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశారు అందులో భాగంగా అతని వద్ద 576 ప్యాకెట్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది. అదేవిధంగా ఎఫ్ ఎస్ టి టీం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా కుర్లపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద 256 టెట్రా ప్యాకెట్లు మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని అతని పైన కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు .

# సడ్లపల్లిలో ఇంటింటికి టీడీపీ ప్రచారం



**హిందూపురం, మే 9 ( ఆంధ్రపత్రిక ):** మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు సడ్లపల్లిలో ఎన్టీఆర్ కాలనీ, బీసీ కాలనీ, టీచర్స్ కాలనీ, ఎస్సీ కాలనీలోటీడీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణకు, ఎంపీ అభ్యర్థి పార్థసారథికి ఇద్దరికీ సైకిల్ గుర్తుకే ఓటు వేసి వేయించి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణని మూడవ సారి ముచ్చటగా మంచి మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్క ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లింగారెడ్డి, రామప్ప, వెంకట నారాయణ, నారాయణప్ప, పుష్ప, అంజి, బసప్ప, క్రిష్టప్ప, వీటి రామన్న, భారీ ఎత్తున తెలుగుదేశం నాయకులు, పాల్గొన్నారు.

# న్యాయవాదుల అభివృద్ధి అభ్యున్నతికి వైసీపీ పార్టీ కృషి

### న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో గుంటూరు ఎంపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి




**గుంటూరు : మే 9( ఆంధ్రపత్రిక.):** జగనన్న వచ్చిన తరువాతే న్యాయవాదులకు న్యాయం జరిగిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమా తెలిపారు. గురువారం వైయస్సార్సీపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలూరి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో " గుంటూరు జిల్లా కోర్టులోని బార్ కౌన్సిల్ హాల్లో.. లాయర్లతో ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు పలుకుతున్నట్లు చెప్పారు. జగనన్న బస్సు యాత్రకు లభిస్తున్న అనూహ్య స్పందనే అందుకు నిదర్శనమని ఆయన వివరించారు. దేశంలోనే తాను మంచి చేశానని భావిస్తేనే తనకు ఓటు వేయమని అడుగుతున్న మొట్టమొదటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని ఆయన కొనియాడారు. కులం, మతం, ప్రాంతం, ఆఖరికి పార్టీలు కూడా చూడకుండా అర్హతే ప్రామాణికంగా వైయస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలే వైసీపీ అభ్యర్థుల గెలుపుకు పునాది రాళ్ళు అని ఆయన వ్యాఖ్యానించారు. న్యాయవాదులు ఇచ్చిన తీర్పును స్ఫూర్తిగా తీసుకుని వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యే వరకు విరామమెరుగక మొక్కవోని దీక్షతో ముందుకు పిలుపునిచ్చారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. గుంటూరు బార్ అసోసియేషన్ కు తమవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం "లా నేస్తంతో పాటు న్యాయవాదుల సంక్షేమ నిధికి 100 కోట్లు ఫండ్ ఇచ్చిందని గుర్తు చేశారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ చట్టం వలన ప్రజలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టం విషయంలో న్యాయవాదుల సలహాలు సూచ నలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా సేవ చేయాలనే గొప్ప ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చామన్నారు. న్యాయవాదులందరూ జగన్ కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విడుదల రజినీ కాసు వెంకట రెడ్డి "బ్రహ్మ రెడ్డి "బార్ అసోసియేషన్ సభ్యులు మరియు సీనియర్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఇండియా'దే గెలుపు

**ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం ఏర్పాటవుతుంది -సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి -ఎన్నికల తరువాత దేశంలో పెనుమార్పులు మోడీకి ఓటమి కనిపిస్తోంది-అవినీతి, అక్రమాన్ని చట్టబద్ధం చేసిన తొలి ప్రధాని -దేశంలో నల్లడబ్బు ఉందని ఒప్పుకున్న మోడీ**

**విజయవాడ , మే 9 ,(ఆంధ్రపత్రిక):** దేశంలో ఇండియా వేదిక పార్టీలదే గెలుపని, ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం కేంద్రంలో ఏర్పాటవుతుందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. గురువారం ఉద యం విజయవాడలోని బాలోత్సవ భవన్లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల తరువాత దేశంలో పెనుమార్పులు జరుగుతాయని అన్నారు. వికసిత భారత్ అంటు న్నారని, ప్రజలు మాత్రం పేదరికంలో ఉన్నారని వివరించారు. ద్రవ్యోల్బణం, పేదరికం పెరుగుతున్నాయని, అదే సమయంలో ఒకశాతం వ్యాపారవేత్తల చేతుల్లో పోగుపడిన సొమ్ము 70 శాతం మంది ప్రజల ఆదాయాలతో సమానమని పేర్కొన్నారు. బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే దేశంలో రాజ్యాంగాన్ని ప్రస్తుతం ఉన్న చట్టాలను సమూలంగా మార్చేస్తా రని తెలిపారు. ఇప్పటికే మతోన్మాద ఎజెండాతో ముందుకు వెళుతున్నారని విమర్శిం చారు. పార్లమెంటు, జ్యుడీషియరీ, ఎన్నికల కమిషన్ స్వతంత్రను దెబ్బతీస్తున్నారని అన్నారు. విద్వేషపూరిత ప్రసంగాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తే కనీసం ఎక్నాలడ్జ్‌మెంట్ ఇచ్చే పరిస్థితి కూడా లేదని అన్నారు. ఈడి, సిబిఐ రాజకీయ ఏజెన్సీలుగా మారిపోయాయని అన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో పేదల బతుకు తెరువు కష్టంగా మారిందని, దీనిపై ఎన్నికల ప్రచారంలో మోడీ మాట్లాడటం లేదని మండిపడ్డారు. నల్లధనం లేకుండా చేస్తానని చెప్పిన ప్రధాని ఇప్పుడు అదానీ, అంబానీలు కాంగ్రెస్‌కు నల్లడబ్బు ఇస్తున్నారని చెబుతున్నారని, దేశంలో ఇంకా నల్లడబ్బు ఉందని మోడీనే ఒప్పుకున్నాడని పేర్కొన్నారు. మరి అంత డబ్బు చేతులు మారుతుంటే ఈడి ఏమిచేస్తుందో మోడీ చెప్పాలన్నారు. దేశంలో ఉన్న పోర్టులు, మౌలిక సదుపాయాలు, ప్రాజెక్టులన్నీ అదానీ, అంబానీకి ఇచ్చారని 17 వేల కోట్ల ఆస్తి ఉన్న అదానీ మోడీ అండతో ఇప్పుడు ప్రపంచ కుబేరుడుగా మారాడని, అదే అదానీపై మోడీ విమర్శలు చేస్తున్నారని, ఇది దేనికి నిదర్శనమో అందరికీ అర్థమవుతోందని పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంలో ఇండియా వేదిక పార్టీలకు సీట్లు పెరుగుతున్నాయని, బిజెపికి తగ్గుతున్నాయని తెలిపారు. ఎపిలో టిడిపి లాంటి ప్రాంతీయ పార్టీల అండతోనే బిజెపికి ఒకటీ, అరా సీట్లు వస్తాయని, నేరుగా బిజెపి గెలిచే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటికే కర్నాటక, మహా రాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు తగ్గుతాయని తేలిపోయి ందన్నారు. మోడీ అవినీతిని కూడా చట్టబద్ధం చేశాడనటానికి ఎన్నికలబాండ్లే నిదర్శమని తెలిపారు. నష్టాల్లో ఉన్నాయని చెప్పిన కంపెనీలు ఎక్కువ ఎన్నికల బాండ్లు కొన్నాయని అన్నివేల కోట్లు వాటికి ఎక్కడ నుండి వచ్చాయో చెప్పాలన్నారు. విదేశీ నల్లధనమా, డ్రగ్స్‌మాఫియా, ఆయుధ స్మగ్లరు ఇచ్చారో మోడీ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.

అదే సమయంలో కంపెనీలపై ఈడి దాడులు చేయడం, ఆ కంపెనీలు ఎన్నికల బాండ్ల రూపంలో బిజెపికి వందల కోట్లు ఇవ్వడం జరిగిపోయాయని, ఈ పద్ధతుల్లో మోడీ అవినీతిని చట్టబద్ధం చేశారని పేర్కొన్నారు. కుంభకోణాలు, మైనార్టీలపై దాడులూ పెరిగాయని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటున్నారని, మణిపూర్లోనూ, ఉత్తరప్రదేశ్‌లోనూ డబుల్ ఇంజన్ సర్కార్లు మైనార్టీలు, దళితులు, గిరిజనులపై దాడులు, బుల్డోజర్‌తో కూల్చివేతలకు పాల్పడిరదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన రాజ్యాంగం వెనుకబడినవారికి, మైనార్టీల సంక్షేమం కోసం రిజర్వేషన్లు కల్పించిందని, వాటిని రద్దు చేస్తామంటే వెనుకబడిన వారి హక్కులను నాశనంచేయడం, వారి మనుగడను ప్రశ్నార్థకం చేయడమేనని తెలిపారు. ప్రస్తుతం దేశ ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని, దీన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలోనూ ప్రజల్లో వచ్చిన తిరుగుబాటు వల్లే నాయకులు కూడా ఆందోళనలోకి రావాల్సి వచ్చిందని వివరించారు. ఎపిలో బిజెపితో కలవడం వల్ల చంద్రబాబుకు జరిగే లాభం కంటే నష్టమే ఎక్కువని అన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఫ్యాన్

### -సంక్షేమ సారథిని మళ్ళీ గెలిపిద్దాం.....

**హిందూపురం, మే 9 ( ఆంధ్రపత్రిక ):** సంక్షేమ సారధి జగనన్న మళ్ళీ పట్టం కడదామని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ లు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 1,3,4,6,21వ వార్డులలో అశేష జనవాహిని మధ్య ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరాంరెడ్డిలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం దీపిక మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా మీకు అందుబాటులో ఉంటానని, మీకు ఏ కష్టం వచ్చినా నేరుగా నాకు వచ్చి మీరు చెప్పుకోవచ్చని ఇక్కడ పిఏలు ఎవరూ లేరన్నారు. హిందూపురంలో 40 ఏళ్ళ నుంచి టిడిపి పార్టీ అధికారంలో ఉందని అభివృద్ధి ఏమి జరగలేదన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా బాలకృష్ణ గెలిచి హైదరాబాదులో ఉంటున్నారన్నారు. మనకు మేలు చేసే జగనన్న ప్రభుత్వం మళ్ళీ వస్తేనే అభివృద్ధి సంక్షేమాలు



కొనసాగుతాయన్నారు. మీకు 1వ తేదీన సూర్యుడు ఉదయించక ముందే పెన్షన్ ఇంటి వద్దకే రావాలంటే జగనన్న రావాలని, వైఎస్ఆర్ చేయూత, ఆసరా అందాలంటే జగనన్న రావాలన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోను భగవద్గీతగా, ఖురాన్ గా, బైబిల్ గా భావించి 99 శాతం హామీలను జగనన్న నెరవేర్చారన్నారు. ఇప్పుడు మే 13వ తేదీన జరుగు ఎన్నికల్లో మరలా జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తే నవరత్నాలు ప్లస్ హామీలతో బడుగు బలహీనవర్గాలకు, అవ్వ తాతలకు, మహిళలకు అండగా నెరవేర్చకలిగిన హామీలను మాత్రమే మేనిఫెస్టోలో పెట్టారన్నారు. కావున ప్రజలు ఈవీఎం బ్యాలెట్ నమూనాలో ఎమ్మెల్యే అభ్యర్థి వరుస నెం.2 మీద దీపిక ఫ్యాను గుర్తుకు, ఈవీఎం బ్యాలెట్ నమూనాలో ఎంపీ అభ్యర్థి వరుస నెం.3 మీద శాంతమ్మ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లికార్జున గౌడ్, లక్ష్మీ మహేష్ గౌడ్,దాదు,మారుతీ రెడ్డి, వార్డు ఇంచార్జ్ మల్లికా భాను,నాయకులు కొల్లకుంట ఆనంద్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### ప్రతి పోలింగ్ కేంద్రాలలో
# వెబ్ కెమెరాలు ఏర్పాటు



**సోమల, మే 9 (ఆంధ్రప్రత్రిక):** చిత్తూరు జిల్లా , పుంగనూరు నియోజకవర్గంలోని సోమల మండలంలో ఈనెల 13 సోమవారం జరగనున్న శాసనసభ మరియు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల లోపల, వెలుపల వెబ్ కెమెరాలను అమర్చారు. కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ఇద్దరు నిపుణులు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని బయట ఓటర్ల గుర్తింపు కోసం ఒక కెమెరా లోపల పోలింగ్ సరళి రికార్డు అయ్యేందుకు ఒక కెమెరాలు అమర్చారు. మండల కేంద్రంలోని 146, 147 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలను అమరుస్తుండగా బిఎల్వోలు పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

# నియంత పాలనకు స్వస్తి పలకండి

**– బీవీ జయనాగేశ్వరరెడ్డి !**



**నంధవరం, మే 9 (ఆంధ్రప్రత్రిక):** నియోజకవర్గం ఉమ్మడి పార్టీ బీవీ జయనాగేశ్వరరెడ్డి నందవరం మండలంలో విస్తృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నందవరం హెడ్ కోటార్ నందు బీవీ జయనాగేశ్వరరెడ్డి సాయంత్రం రోడ్ షోను నిర్వహించారు. నందవరం టిడిపి నాయకులు గురురాజ్ దేశయ్, నాగరాజు గౌడ్, మాధవ రావ్ దేశాయ్, చిన్న రాముడు బీవీ జగనేశ్వరరెడ్డకి పూలమాలలు, శాలువాలతో, కర్ణాటక రాష్టం నుండి వచ్చిన ప్రతేక డ్రమ్స్ కళాకారులతో ఘనస్వాగతం పలికారు. రోడ్ షోలో బీవీ జయనాగేశ్వరరెడ్డికి అడుగడుగునా గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతు జగన్ నియంత పాలనకు నియోజకవర్గ ప్రజలు స్వప్తి పలకాలన్నారు. జగన్ పరిపాలనాలో రైతులు ఆత్మహత్యలు, రాష్ట్రానికి అప్పులు మిగిలాయాన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా అమరావతి ప్రజలకు కన్నీళ్ళని మిగిల్చారన్నారు. రైతులు పంటలకు గిట్టుబాటు ధర రాక ఆత్మహత్యలు, వలసలు వెళ్లాల్సి వచ్చిందన్నారు. గోనెగండ్ల మండలంలో మైనార్టీ బాలిక పైన అత్యాచారం జరిగితే ఆ కుటుంబానికి ఇప్పటికీ న్యాయం జరగలేదన్నారు. చదువుకున్న యువత ఉద్యోగాలు లేక యువత అయోమయంలో పడిపోయిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నియంత పాలనకు స్వప్తి పలికి ఉమ్మడి ప్రభుత్వానికి పట్టం కట్టాలని నంధవరం ప్రజానీకాని బీవీ జయనాగేశ్వరరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ముగితి ఈరన్న గౌడ్, మాచపురం కాశీం వలి, కనకవీడు మూర్తి స్వామి, మండల జనసేన నాయకుడు సి. యల్లప్ప, తిమ్మరాజు, నారాయణరెడ్డి, ధర్మపురం గోపాల్, సత్య రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### గర్భవతులు విధిగా
# వైద్యుల సలహాలు పాటించాలి



**సోమల, మే 9 (ఆంధ్రప్రత్రిక):** గర్భవతులు వైద్యుల సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించి తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జయసింహ అన్నారు. గురువారం పీఎం ఎస్ ఎం ఏ కార్యక్రమంలో భాగంగా పలువురు గర్భవతులను ఆసుపత్రిలోని వైద్యులు పరీక్షించి సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవించే వరకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఎప్పటికప్పుడు వైద్యుల కలహాల మేరకు బిపి షుగర్ రక్త పరీక్షలు చేయించుకొని రక్తం పెరిగేందుకు ఆకుకూరలు పండ్లు గుడ్లు ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. 55 మంది గర్భవతులను పరీక్షించి వారిలో హైరిస్ ఉన్న 17 మందిని ఇతర పెద్ద ఆసుపత్రులకు రెఫర్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నరు.

### ప్రచారంలో దూసుకుపోతున్న
# బేస్తవారిపేట తెలుగుదేశం పార్టీ శ్రేణులు



**బేస్తవారిపేట, మే 9(ఆంధ్ర పత్రిక):** బేస్తవారిపేట మండలంలోని స్థానిక సోమవారి పేట గ్రామం నందు బేస్తవారిపేట తెలుగుదేశం పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేశారు ఈ ప్రచారంలో ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ భారతీయ జనతా పార్టీ కూటమి అభ్యర్థులైనటువంటి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డికి గిద్దలూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు క్లస్టర్ ఇంచార్జి ముప్పూరి రాము పాల్గొని మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి 5 సంవత్సరాల పాలనకు విముక్తి లభించే సమయం ఆసన్నమైనదని తెలిపారు బేస్తవారిపేట మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీసు అరుణ్ కుమార్ మాట్లాడుతూ జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టినటువంటి ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్క గృహం నందు మహిళలకు ఇంటి వద్దనున్న వృద్ధులకు యువకులకు లభించే సంక్షేమ పథకాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దూదేకుల శివ బూత్ కన్వీనర్ బైరవగానే శంకర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగూర్ ఖాదర్ వలి మైనారిటీ నాయకులు తదితర నాయకులు సోమవారి పేట ప్రజలు పాల్గొన్నారు.

### 4వ జాతీయస్థాయి యోగ సాధన జడ్జిల ఎంపిక ట్రైనింగ్‌లో
# శ్రీకాళహస్తి యోగా మాస్టర్‌కు అవకాశం



**శ్రీకాళహస్తి ,మే 9 (ఆంధ్రప్రత్రిక):** నాలుగవ జాతీయ యోగ ఆసన జడ్జెస్ ట్రైనింగ్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో యోగసాన భారత్ వారి ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలోని పట్టీయాలలో యోగసాన భారత్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో జాతీయ నలుమూలల నుంచి అనేకమంది యోగ మాస్టర్లు పాల్గొని వారి ప్రదర్శనను అందించారు. దీనిలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యరాలు అంతర్జాతీయస్థాయి సర్టిఫికెట్ పొందిన యోగా ఛాంపియన్, మాస్టర్ అయినటువంటి సుజాత జాతీయస్థాయి యోగసాన జడ్జిల ట్రైనింగ్ కార్యక్రమంలో ఎంపికయ్యారు. పై కార్యక్రమంలో జాతీయ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చీఫ్ కోచ్ చంద్రకాంత్ మిత్ర, సెక్రటరీ జనరల్ జైదీప్ ఆర్య చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మరో మాస్టర్ అయినటువంటి భారతి నాట్టార్, యోగా శిష్యులు మాస్టర్ సుజాతకు గురువారం సన్మానం చేసి అభినందించారు. మాస్టర్ సుజాత మాట్లాడుతూ జాతీయ స్థాయి మాస్టర్స్ ట్రైనింగ్ కార్యక్రమం పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

### బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో
# వైసిపి నుంచి టిడిపిలో చేరిన సంగవరం ప్రసాద్



**తొట్టంబేడు, మే 9 (ఆంధ్రప్రత్రిక):** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం చోడవరం గ్రామం నుంచి వైసిపి నాయకులు సంగవరం ప్రసాద్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆధ్వర్యంలో టిడిపిలోకి బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో గురువారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఉమ్మడి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి పార్టీ కండవా కప్పి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ఎర్రయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, మునిరాజా, తాతయ్య, అశోక్, జనార్దన్ రెడ్డి, కాసరం మాధవయ్య, తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్ర్రాల వద్ద
# ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలి

**సోమల, మే 9 (ఆంధ్రప్రత్రిక) :** పుంగనూరు నియోజకవర్గంలోని ఈనెల 13వ తేదీ సోమవారం మండలంలో 38 పోలింగ్ కేంద్రాలలో జరగనున్న శాసనసభ మరియు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్వోలు సచివాలయ కార్యదర్శులు సెక్టోరియల్ ఆఫీసర్లదేనని తహసిల్దార్ నాగరాజు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు మందిరంలో లో 38 మంది బిఎల్వోలు 15 మంది సచివాలయ ఉద్యోగులు నలుగురు సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రత్యేక ప్రతిభావంతులు వికలాంగుల కోసం 23 వీల్ చైర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని పోలింగ్ కేంద్రంలో ఫ్యాన్లు లైట్లు సక్రమంగా ఉన్నాయని పరిశీలించాలని, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, నాడు నేడు పనులు జరుగుతున్న పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద గులకరాళ్లు ఇటుక రాళ్లు కర్రలు లాంటి వస్తువులు లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండే విధంగా చూడాలని, ఎన్నికల విధుల కోసం వచ్చే సిబ్బందికి భోజన వసతి కల్పించాలని షామియానాలు, బ్యారికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా ఓటర్ స్లిప్పులు పూర్తిస్థాయిలో అందరికీ అందే విధంగా చూడాలని ఓటర్ లిస్టులో డబల్ ఎంట్రీలు మృతి చెందిన వారు మరో ప్రాంతానికి తరలి వెళ్ళిన వారి వివరాలను సిద్ధంగా ఉంచుకొని పోలింగ్ అధికారులకు సహకరించాలని తెలియజేశారు. ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 తర్వాత కూడా జరిగే పరిస్థితి ఉంటే పోలింగ్ కేంద్రాల వద్ద లైటింగ్ సౌకర్యాన్ని ఏర్పరిచేందుకు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణ, వ్యవసాయ అధికారి సుధాకర్, ఎంఈఓ శివరత్నమ్మ, బిఎల్వోలు సచివాలయ సిబ్బంది సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ ఓటు హక్కును
# సద్వినియోగం చేసుకోవాలి



**సోమల,మే 9 ఆంధ్రప్రత్రిక:** సోమవారం జరగనున్న అసెంబ్లీ మరియు పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలలో మహిళా సంఘాలలో ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఇరికిపెంట వివో 2 సంఘమిత్ర వి మౌనిక అన్నారు. ఇరికిపెంట పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓటు హక్కు పై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లను చైతన్య పరచడం మరియు భాగస్వామ్యం చేయడం కార్యక్రమంలో భాగంగా ఓటు విలువ గురించి తెలియజేశారు. అనంతరం మహిళా సంఘ సభ్యుల చేత ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పలువురు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పాలిసెట్‌లో శ్రీ శివాని విద్యార్థులు ప్రతిభ



**గూడూరు,మే 9 ఆంధ్ర పత్రిక:** పాలి సెట్ – 2024 ఫలితాల్లో గూడూరు పట్టణానికి చెందిన శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని కోచింగ్ సెంటర్ లో విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడి వేటి చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలి సెట్ ఫలితాల్లో శ్రీ శివాని కోచింగ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహీన్ ( 111) మార్కులు, శివ సుజిత్ (91), హర్షిత్ (78), కుషాల్ వర్ధన్ (77), శ్రావ్య ప్రియ (75) మార్కులు సాధించారు. ప్రతి ఒక్కరు జీవితంలో తమ లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శివ కుమార్ రెడ్డి, కమలాకర్, ముని రాజా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### సద్గురు శ్రీ యోగి నారాయణ
# సేవా సమితి సేవలు అద్భుతం



**హిందూపురం, మే 9 (ఆంధ్రప్రత్రిక):** సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి సేవలు చాలా అద్భుతంగా ఉన్నట్లు పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఓ ప్రక్క ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు మరో ప్రక్క సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రతి ఏడాదితో పాటు ఈ ఏడాది వేసవి కాలం మూడు నెలలు పాటు పట్టణంలో రద్దీగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు దాహం తీరుస్తున్నారు. ప్రైవేట్ బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, నానెప్ప నగర్, బ్యాంకుల వద్ద తదితర ప్రాంతాలలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేశారు, స్థానిక పట్టణ వాసులతో పాటు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చేవారు తాగునీటి దాహం తీర్చుకొని సంతృప్తి చెందుతున్నారు. ఇదేవిధంగా సద్గురు యోగి నారాయణ భక్తుడు రవితో పాటు స్వామి భక్తులు పలువురు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నానెప్ప నగర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రంలో గత 28 రోజులుగా రోజుకు ఒక్క జ్యూస్ పంపిణీ చేస్తున్నారు. పైనాపిల్, మ్యాంగో, ఆరంజి తదితర పళ్ళ రసంతో తయారు చేసిన జ్యూస్ ప్రజలకు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.

# టీడీపీలోకి పెరుగుతున్న వలసలు

**పరిటాల సునీతమ్మ సమక్షంలో న్యామద్దెల వాసులు చేరిక**



**చెన్నేకొత్తపల్లి మే 09 (ఆంధ్రప్రత్రిక) :** ప్రస్తుత ఎన్నికల సమయంలో కాంగ్రెస్, వైసీపీ కి చెందినవారు టీడీపీ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతున్నది. రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలం, న్యామద్దల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆటో ముత్యాలప్ప, పూజారి నరసింహులు, నడిపి నరసింహులు, మనోహర్, చరణ్ తేజ్, సుబ్బారాయుడు, కేశవయ్య, ఎన్.నరసింహులు, నరసమ్మ, ముత్యాలమ్మ, నారాయణమ్మ, పెద్ద ముత్యాలమ్మ తదితరులు, స్థానిక గ్రామ నాయకుల ఆధ్వర్యంలో, అనంతపురం క్యాంప్ కార్యాలయంలో, పరిటాల సునీతమ్మ గారి సమక్షంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరడం జరిగింది. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి సమక్షంలో పులేటిపల్లి, అమిడాలకుంటా గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ ని వీడి టీడీపీలో చేరారు.

### చనిపోయిన సీఆర్పీ కుమార్తె
# చదువుకు ఆర్థిక సాయం



**బంగారుపాళ్యం–మే9(ఆంధ్రప్రత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం తిమ్మోజీపల్లికి చెందిన సుధాకర్ సీఆర్పీగా పనిచేస్తూ చనిపోయిన విషయం తెలిసిందే. వారి అమ్మాయి MCA చదువుతోంది ఆ అమ్మాయి ఫీజు మొత్తము రెండు సంవత్సరాలుకు గాను రుసుములు రూ”75000/–రూపాయలు కట్టి అమ్మాయి చదువుకు ఆటంక లేకుండా చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకారం అందిచ్చిన DEO,SSA PO, బంగారుపాళ్యం మండల విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, సిబ్బందికి,సహకారం అందిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృత్జతలు తెలిపారు.

# టీడీపీ హయాంలోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం



**హిందూపురం, మే 9 (ఆంధ్ర పత్రిక):** టీడీపీ హయాంలోనే కురుబలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి బికె పార్థసారధిలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని జెవిఎస్ ఫంక్షన్ హాలులో కురుబల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో కురుబలకు ఎంపీ, ఎమ్మెల్యే సీటు చంద్రబాబు కేటాయించారన్నారు. బీసీలకు రాజ్యాధికారం టీడీపీతోనే ప్రారంభమైందన్నారు. రాజకీయ ప్రాధాన్యత ఇస్తున్నా కురుబలు రాజ్యాధికారం వైపు అడుగులు వేయడం లేదన్నారు. రాజకీయంగా ముందుండి ప్రోత్సహిస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే కురుబలకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. కురుబలకు రాజకీయ భవిష్యత్ ఇచ్చింది టీడీపీనేనని గుర్తు చేశారు. అనంతరం ఎంపీ అభ్యర్థి బికె పార్థసారధి మాట్లాడుతూ అదేవిదంగా ఎంపీ అభ్యర్థి పార్థసారథి మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు ఇన్ని పదవులు అనుభవించానంటే కేవలం కురుబ కులస్తుడు కావడమే అన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ మన కులాన్ని గుర్తించి ఆదరించింద న్నారు. సింగిల్ విండో అధ్యక్షుడి నుంచి జిల్లాపరిషత్ చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపీ అయినానంటే కేవలం కురుబల అండ ఉండడమే అన్నారు. ఇది పార్టీ మనపై పెనట్టిన నమ్మకమన్నారు. పార్టీ మనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కురుబలందరూ టీడీపీని ఆదరించాలన్నారు. జరిగే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఉన్న కురుబలు టీడీపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, తెలు గుదేశం పార్టీ నాయకులు తిమ్మయ్య, పరిమళ, అంజినప్ప, వెంకటేష్, బసప్ప, నాగరాజు, మల్లికార్జున, మాలక్క, భారీ ఎత్తున కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ



ఒంగోలు పట్టణం లో 24వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదలుసురేఖ రెడ్డి, చెల్లెలు సంధ్య, హితా రెడ్డి, మేనకోడళ్ళు ప్రణతి, కీర్తి, మనవరాలు జాహ్నవి దామచర్ల జనార్ధన్ అక్క మాధవి, కుమార్తె అనిషా లక్ష్మి, మరదలు డా. హిమబిందు, కోడలు హారిక మరియు వారి కుటుంబ సభ్యులు, ఆత్మకూరి బ్రహ్మయ్య తదితర నాయకులు తెలుగుదేశం, జనసేన, బీజేపీ డివిజన్ నాయకులు, అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కనిగిరి నియోజకవర్గంలోని సి యస్ పురం లోని భైరవకోన లో కాలభైరవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి



దర్శి నియోజకవర్గం తాళ్లూరు మండలం తూర్పు గంగవరంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, దర్శి శాసనసభ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు నిఖిల్ రెడ్డి, గోరంట్ల రవికుమార్, తాతా ప్రసాద్, వి.సి. రెడ్డి, కొర్రపాటి శ్రీనివాసరావు, గురు బ్రహ్మం, కాశి రెడ్డి మరియు పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## -టిడిపిలో చేరిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
## -వైసిపి వీడిన ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు
## -200 మంది టిడిపి కండువా కప్పుకున్న ముదిరాజ్‌లు



**విజయవాడ 09 మే (ఆంధ్రపత్రిక) :** చంద్రబాబు నాయుడు ప్రశ్నిస్తే సమాధనం చెబుతాడు, సమస్యకి పరిష్కారం చూపిస్తాడు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ.. ముదిరాజ్ లకు ఏ సమస్యవచ్చినా అండదండగా వుంటానని విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో టిడిపి నాయకుడు, ఎన్టీఆర్ జిల్లా ముదిరాజ్ బిసి సాధికారక సమితి అధ్యక్షుడు దొంతాల బుచ్చిరామయ్య ఆధ్వర్యంలో వైసిపి నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ ముదిరాజ్ గురువారం కేశినేని శివనాథ్ సమక్షంలో టిడిపిలో చేరారు. చప్పిడి కృష్ణమోహన్‌కి మద్దతుగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దుతగా నిలిచారు. . వీరిలో తిరువూరు నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామినేని రామారావు, ముదిరాజ్ సంఘం కృష్ణ జిల్లా జనరల్ సెక్రటరి పిట్టు వెంకటరామయ్య, గుంజాల సుబ్బారావు, పిట్టు రమేష్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు మచ్చు జోగరావు, చప్పిడి సుదీర్, శ్రీకాంత్ చిట్టేటి, పద్మశాలి రాష్ట్ర సంఘం రాష్ట్ర నాయకులు పుట్ట విజయకుమార్ వున్నారు. వీరితో పాటు గా ముదిరాజ్ సంఘం సభ్యులు 200 మంది టిడిపి కండువా కప్పుకున్నారు. వీరందరికీ కేశినేని శివనాథ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముదిరాజ్ రాష్ట్ర కార్యవర్గం అంతా టిడిపిలోకి చేరినందుకు అభినందనలు తెలుపుతూ ఆహ్వానం పలికారు. ఒక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మీకు జగన్ మాట్లాడేందుక అపాయింట్మెంట్ ఇవ్వకపోవటం దారుణమన్నారు. చంద్రబాబు అందరితో మాట్లాడతారు..వారి ఇబ్బందులు తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి బిసిలే వెన్నుముక అన్నారు. ముదిరాజ్ లకు ఏ సమస్య వచ్చినా అండగా వుంటానని,ఎన్నికల తర్వాత రాష్ట్ర కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేస్తే వస్తానని మాట ఇచ్చారు. అక్కడ మీ సమస్యలు చేబితే చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. తాను చేయగలిగే పనులు తప్పక చేసి పెడతానన్నారు. ఎన్నికల రోజు మీ సంఘంలో అందరూ ఓటువేసే విధంగా చూడాలని కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ వైసిపి వీడి టిడిపిలో చేరటంతో తనకి స్వేచ్చ వచ్చినట్లు గా వుందని తెలిపారు. వైసిపి పార్టీ లో ఒక అభిప్రాయం చెప్పటానికి లేదు. సోషల్ మీడియా నచ్చిన పోస్ట్ పెట్టడానికి వీల్లేదు నిర్భంధం పెరిగిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసిపి వాడుకొని వదిలేసే రకమని విమర్శించారు. పని చేసే వాళ్లకి అక్కడ గుర్తింపు లేదు. అక్కడ పదవులు సూట్ కేసులు తెచ్చిన వారికే ఇస్తారని ఆరోపించారు. వైసిపి నాయకుల వైఖరికి విసిగిపోయి...రాష్ట్రాభివృద్ధితో పాటు ముదిరాజ్ సామాజికవర్గం అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలో జరుగుతుందనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలియజేశారు. ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తామన్నారు.



## పవన్ కళ్యాణ్ రోడ్‌షోతో పోటెత్తిన ప్రభంజనం..

రోడ్‌షోలో పాల్గొన్న కేశినేని చిన్ని, గద్దె రామ్మోహన్



## నేడు ఇండియా కూటమి ఎన్నికల సభ

**జింఖానా గ్రౌండ్స్‌లో నేడు సభ**
**ముఖ్య అతిథులుగా మల్లిఖార్జున్ ఖర్గే, సీతారం ఏచూరి, డి.రాజా**
**మే నెల 11న కడప సభకు రాహుల్ గాంధీ**
**ఏఐసిసి ఏపి వ్యవహారాల బాధ్యులు మాణిక్కం ఠాగూర్**



**అమరావతి09 మే (ఆంధ్రపత్రిక) :** నేడు శుక్రవారం సాయంత్రం 5 గం..లకు విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఇండియా కూటమి సభ జరుగుతుందని ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, సి.పి.ఐ,సి.పి.యం. జాతీయ ప్రధాన కార్యదర్శులు సీతారాం ఏచూరి, డి.రాజాలు హాజరవుతున్నార ని తెలిపారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో మాణిక్కం ఠాగూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే అవినీతి, అక్రమాలు, ల్యాండ్, శ్యాండ్, భూకబ్జాలు గత అయిదేళ్ల కాలంలో నరేంద్ర మోదీకి కనిపించలే దని బిజెపితో అంటకాగుతున్న వైకాపాకు మోడీ కొమ్ముకాసారని, ఇప్పుడు అవినీతని గగ్గోలు పెడుతున్నార ని, ఇది హాస్యా స్పదంగా ఉందని మాణిక్కం ఠాగూర్ అన్నారు. ఏపిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిలా రెడ్డి వివేకానంద రెడ్డి హత్య విషయంలో వారి కుటుంబానికి న్యాయం జరగాలని పోరాడుతున్నారని అన్నారు. 10వ తేదీన ఇండియా కూటమి ఎన్నికల సభ కరపత్రాన్ని మాణిక్కం ఠాగూర్ విడుదల చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో ఆయనతో పాటు ఏపిసిసి ఎన్నికల పరిశీలకులు మనోజ్ చౌహాన్, ఏపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.గురునాథం, కొలనుకొండ శివాజి, ఏపిసిసి అడ్మినిస్ట్రేషన్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్.రాజా, ప్రధాన కార్యదర్శి ఖుర్షిదా, విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

# బత్తులకు బ్రహ్మారథం..... అడుగడుగునా నీరాజనం...



## కూటమి అభ్యర్థుల రోడ్‌షోకి అనూహ్య స్పందన... ఇప్పటికీ కొనసాగుతున్న వైకాపా నుండి జనసేనలోకి భారీ చేరికలు



**(రాజానగరం, ఆంధ్రపత్రిక) :** రాజానగరం నియోజకవర్గంలోని జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలిచిన బత్తుల బలరామకృష్ణ నిర్వహిస్తున్న రోడ్ షో కి అనూహ్య స్పందన లభిస్తుంది. గురువారం రాజానగరం మండలంలోని లాలాచెరువు హౌసింగ్ బోర్డు స్పిన్నింగ్ మిల్లు గేట్ వద్ద నుండి ప్రారంభమైన రోడ్ షోలో గ్రామస్థులు బ్రహ్మరథం పట్టారు. ఈ రోడ్డు షోలో బత్తులతో పాటు రాజమండ్రి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కూడా పాల్గొన్నారు. కూటమి అభ్యర్థులకు అడుగడుగునా పూలవర్షాలతో అఖండ స్వాగతం పలికారు. రాజానగరం నియోజకవర్గంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలిచిన బత్తుల బలరామకృష్ణ విజయానికి అత్యంత సమీపంలో ఉన్నారని ఉమ్మడి శ్రేణులు ధీమావ్యక్తంచేస్తున్నాయి. బత్తుల గెలుపు లాంఛనమేనని, అయితే అత్యధిక మెజార్టీకోసమే దృష్టి అంతా నంటూ జనసేన, తెదేపా, బిజెపి నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్న మాట...మండు టెండలోసైతం బత్తుల బలరామకృష్ణకు బ్రహ్మరథం పడుతు న్నారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాజా నగరం నియోజకవర్గ పరిధిలోని రాజానగరం మండలం లోని పలు గ్రామాల్లో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థులుగా బరిలో నిలిచిన బత్తుల బలరామ కృష్ణ, ఎంపీ అభ్యర్థిగా దగ్గుపాటి పురందేశ్వరి రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరి వెంట రాజానగరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి, బిజెపి ఇన్‌చార్జి నీరుకొండ వీరన్న చౌదరి, మాజీ శాసన సభ్యులు చిట్టూరి రవీంద్ర, నందమూరి రామకృష్ణులు కూడా ఉన్నారు. వీరంతా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ రాజానగరం నియోజవర్గం అభివృద్ధి చెందడానికి రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణకి బేలట్‌లో 5వ నంబరులో ఉన్న గాజు గ్లాసు గుర్తుకు, అలాగే రాజమండ్రి పార్లమెంట్ కూటమి అభ్యర్థిగా నిలిచిన పురందేశ్వరికి బాలట్ 4వ నంబరులో ఉన్న కమలం గుర్తికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండుటెండలో సైతం ఇంటింటి ప్రచారం, ర్యాలీలు నిర్వహిస్తున్న బత్తుల బలరామకృష్ణకు, ఎంపీ అభ్యర్థి పురందేశ్వరికి నియోజకవర్గ ప్రజలు పడుతున్న నీరాజనాలే విజయవానికి అద్దంపడుతున్నాయని జనసైనికులు, తెలుగుదేశం తమ్ముళ్లు సంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ప్రజానీకంతో మాట్లాడుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ అందరినీ పలకరించారు. అలాగే బత్తుల బలరామకృష్ణ సతీమణి, నాసేన కోసం నావంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి కూడా మండుటెండను లెక్కచేయకుండా ప్రచారం నిర్వహిస్తూ బత్తుల బలరామకృష్ణకు అఖండ విజయాన్ని చేకూర్చాలంటూ అభ్యరిస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలన్నా, అందరికీ మంచి జరగాలన్నా బ్యాలెట్‌లోని 5వ నంబరులో ఉన్న గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని యువజన నాయకులు తోట పవన్ కుమార్ , వారి కుమార్తె బత్తుల వందనాంబిక కూడా ప్రచారం నిర్వహిస్తున్నారు. బత్తుల బలరామకష్ణ చేపట్టిన భారీ రోడ్డుషోతో వైఎస్ఆర్‌సిపి వెన్నులో వణుకు మొదలయ్యింది.

జనసేనలోకి భారీ చేరికలు.....వైఎస్ఆర్‌సిపికి కోలుకోలేని దెబ్బ...

రాజానగరం నియోజకవర్గంలో జనసేనకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతుంది. ఈ మేరకు వైకాపా నుండి భారీగా జనసేన పార్టీలోకి చేరికలు ఎక్కువయ్యాయి. దీనిలో భాగంగానే గురువారం కూడా రాజానగరం నియోజకవర్గంలోని రాజానగరం మండలంతోపాటు కోరుకొండ, సీతానగరం మండలాల్లోని పలుగ్రామాల్లో అధికార వైకాపా కు చెందిన పలువురు యువత, కొందరు నాయకులు కూడా తమ అనుచరులతో జనసేనలోకి చేరారు. తెదేపా, జనసేన, బిజెపి ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలు మెచ్చి జనసేన పార్టీలోకి చేరి కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కోరుకొండలో సుమారు 700 మంది మహిళలు మరియు పురుషులు వైఎస్ఆర్ పార్టీకి వీడ్కోలు పలికి జనసేన పార్టీలోకి చేరారు. అలాగే చక్రద్వారబంధం గ్రామానికి చెందిన వైసిపి యువనాయకుడు దాకరవపు సూరిబాబు 150మంది అనుచరులతో జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి బలరామకృష్ణ వారందరికీ జనసేన కండువాలుకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో బలరామకృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజా క్షేమమే లక్ష్యంగా పాటు పడుతున్న విధానం నచ్చి చేరుతున్నట్లు ప్రకటించారు....





నియోజకవర్గంలో సమస్యలు తీరాలంటే ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి.....బత్తుల, పురందేశ్వరి...

రాజానగరం నియోజకవర్గ పరిధిలోని రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, ఎంపీ అభ్యర్థి పురందరేశ్వరి, పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రోడ్ షోలో వాహనం నుండే వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వీరి ఇరువురూ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న దుష్టపాలన పోయి ప్రజా పరిపాలన రావాలంటే ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాటలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యేఅ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణకు గాజు గ్లాసు గుర్తికి, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమల గుర్తుకు ఓటువేసి అఖండ మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఉమ్మడి అభ్యర్థుల గెలుపుతోనే రాజానగరం నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అయోధ్యలో రాముడి ఆలయాన్ని నిర్మించిన ఘనత మోడీ ప్రభుత్వానిదే అన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసిన కేంద్ర ప్రభుత్వమేనని వివరించారు. వైయస్ జగన్ పరిపాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, ఎస్సీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన తీరుపై తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థి బలరామకృష్ణను గెలిపించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమానికి ఎన్టీ రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే చిట్టూరి రవీంద్ర, బిజెపి నాయకులు ఏపీ ఆర్ చౌదరి, నీరుకొండ వీరన్న చౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే కేశవరావు, తనకాల నాగేశ్వరరావు, గంగిశెట్టి చంటిబాబు, మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా, మల్ల అప్పలనరసారావు, బుద్ధా బాపూజీ, మింగి లక్ష్మీనారాయణ, మన్యం శ్రీనివాస్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, జనసైనికులు వీర మహిళలు భారీగా పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com